# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 27-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:195 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## భారత ఫార్మాకు ట్రంప్ షాక్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఫార్మా రంగానికి భారీ షాక్ ఇచ్చేలా సంచలన నిర్ణయం తీసుకున్నారు. బ్రాండెడ్, పేటెంట్ పొందిన ఔషధాల దిగుమతిపై 100 శాతం వరకు సుంకాలు విధిస్తున్నట్లు గురువారం ప్రకటించారు. ఈ కొత్త నిబంధనలు అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు.








## తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా
# శివధర్ రెడ్డి

- డీజీపీగా నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు
- రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అపాయింట్‌మెంట్ ఆర్డర్ అందుకున్న శివధర్ రెడ్డి
- అక్టోబర్ 1న బాధ్యతలు స్వీకరించనున్న శివధర్ రెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబర్26,(నిజం చెపుతాం)**

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుతం ఇంటెలిజెన్స్ చీఫ్‌గా విధులు నిర్వహిస్తున్న శివధర్ రెడ్డిని డీజీపీగా నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఆయన అక్టోబర్ 1వ తేదీన బాధ్యతలు స్వీకరించనున్నారు. హైదరాబాద్‌లో జన్మించిన శివధర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ గ్రామానికి చెందినవారు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు హైదరాబాద్‌లోనే అభ్యసించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పూర్తి చేసి కొంతకాలం న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం
# కోల్పోయింది

- ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉందని వ్యాఖ్య
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

## జూబ్లీహిల్స్‌లో మనం భారీ మెజార్టీతో గెలుపొందే అవకాశం

**కార్యకర్తలను అప్రమత్తం చేసి ఓటర్లలో అవగాహన కల్పించాలి**

త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించే అవకాశాలున్నాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు.



**హైదరాబాద్,సెప్టెంబర్26, (నిజం చెపుతాం)**

అన్ని నివేదికలు పార్టీకి అనుకూలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్‌తో పాటు పలువురు నాయకులతో ఆయన సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉందని నివేదికలు సూచిస్తున్నాయని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో కిందిస్థాయి కార్యకర్తలను అప్రమత్తం చేసి, ఓటర్లలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమై ప్రజల విశ్వాసం కోల్పోయిందని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు జూబ్లీహిల్స్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలని ఆయన సూచించారు. చిత్తశుద్ధి కలిగిన నిస్వార్థ నేతగా వారి నిబద్ధతను పరిశీలించిన మీదట మాగంటి గోపీనాథ్ పార్టీకి, ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపును గౌరవాన్నిస్తూ జూబ్లీహిల్స్ ప్రజల ఆకాంక్షల మేరకు దివంగత గోపీనాథ్ కుటుంబానికే అవకాశం ఇవ్వాలని కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు.






## ముత్తూట్ ఫిన్‌కార్ప్‌కు ఆర్‌బీఐ
# జరిమానా

- ముత్తూట్ ఫిన్‌కార్ప్‌పై రూ. 2.70 లక్షల జరిమానా
- జరిమానా విధించిన భారతీయ రిజర్వ్ బ్యాంక్
- ఇంటర్నల్ అంబుడ్స్‌మన్ నిబంధనలు పాటించనందుకే ఈ చర్య

**న్యూఢిల్లీ,సెప్టెంబర్26,(నిజం చెపుతాం)**

ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ) అయిన ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్‌పై భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) చర్యలు తీసుకుంది. నియంత్రణ ఆదేశాలను పాటించడంలో విఫలమైనందుకు గాను, ఆ సంస్థపై రూ. 2.70 లక్షల ద్రవ్య జరిమానా విధించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ముఖ్యంగా, 'ఇంటర్నల్ అంబుడ్స్‌మన్' విధానానికి సంబంధించిన నిబంధనలను ఉల్లంఘించడం వల్లే ఈ పెనాల్టీ విధించినట్లు ఆర్‌బీఐ స్పష్టం చేసింది.



## విద్యార్థి మృతితో ఏయూలో
# తీవ్ర ఉద్రిక్తత

- రంగంలోకి దిగిన జిల్లా యంత్రాంగం, విద్యార్థులతో చర్చలు
- డిమాండ్ల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ
- ప్రభుత్వ హామీతో ఆందోళన విరమించిన విద్యార్థులు

**అమరావతి,సెప్టెంబర్26,(నిజం చెపుతాం)**

ఆంధ్రా యూనివర్సిటీలో రెండు రోజులుగా కొనసాగుతున్న విద్యార్థుల ఆందోళన శుక్రవారం సద్దుమణిగింది. సహ విద్యార్థి మృతికి నిరసనగా చేపట్టిన ఈ ఆందోళన, వారి డిమాండ్ల పరిశీలనకు ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేస్తుందని హామీ ఇవ్వడంతో విద్యార్థులు నిరసనను విరమించారు. జిల్లా కలెక్టర్ ప్రతినిధిగా యూనివర్సిటీకి వచ్చిన సహకార సంఘం అధికారి త్రివేణి, విద్యార్థులతో చర్చలు జరిపారు.



# మదర్సాలో అమానుషం

- టాయిలెట్‌లో 40 మంది బాలికల బందీ
- ఉత్తరప్రదేశ్‌లోని బహ్రైచ్ జిల్లాలో వెలుగుచూసిన ఘటన

**సెప్టెంబర్26,(నిజం చెపుతాం)**

ఉత్తరప్రదేశ్‌లో దారుణమైన ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. అక్రమంగా నడుపుతున్న ఓ మదర్సాలో తనిఖీలకు వెళ్లిన అధికారులకు దిగ్భ్రాంతికర దృశ్యం ఎదురైంది. టెర్రస్‌పై ఉన్న ఓ మరుగుదొడ్డిలో ఏకంగా 40 మంది బాలికలను బంధించి ఉంచిన అమానుషం బయటపడింది. అధికారుల రాకను గమనించిన నిర్వాహకులు, బాలికలను దాచిపెట్టేందుకు ఈ దారుణానికి పాల్పడినట్లు తెలుస్తోంది.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ
# జీవో జారీ..

- బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిటీ సిఫార్సు
- 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నెంబర్ 9 విడుదల
- సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు గడువు




**హైదరాబాద్,సెప్టెంబర్26, (నిజం చెపుతాం)**

తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ శుక్రవారం సాయంత్రం జీవోను విడుదల చేసింది. డెడికేటెడ్ కమిటీ సిఫార్సుల మేరకు బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నెంబర్ 9ని విడుదల చేసింది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని ఇటీవల మంత్రి మండలి నిర్ణయించింది.



## ఆర్జేడీతో
# పొత్తుకు సిద్ధం

- బీహార్ ఎన్నికల్లో ఆర్జేడీతో పొత్తుకు ఎంఐఎం సుముఖత
- లాలూ ప్రసాద్ యాదవ్‌కు లేఖ రాసినట్టు ఒవైసీ వెల్లడి

**హైదరాబాద్,సెప్టెంబర్26,(నిజం చెపుతాం)**

రాబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ)తో కలిసి పనిచేసేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పష్టం చేశారు. పొత్తు ప్రతిపాదనపై తమ పార్టీ బీహార్ నాయకత్వం ఇప్పటికే ఆర్జేడీని సంప్రదించిందని, ఇప్పుడు నిర్ణయం వారి చేతుల్లోనే ఉందని ఆయన తెలిపారు. బీజేపీ, జేడీయూ కూటమిని ఎదుర్కోవాలంటే కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.



## భారత పర్యాటకం
# పరుగులు

- ఈ ఏడాది ఆగస్టు వరకు 56 లక్షల మంది విదేశీ టూరిస్టుల రాక
- 303 కోట్లు దాటిన దేశీయ పర్యాటకుల పర్యటనలు
- జూన్ నాటికి రూ. 51,532 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఆర్జన

**న్యూఢిల్లీ,సెప్టెంబర్26,(నిజం చెపుతాం)**

భారతదేశ పర్యాటక రంగం సరికొత్త శిఖరాలను అధిరోహిస్తోంది. దేశీయంగా, అంతర్జాతీయంగా పర్యాటకులు భారత్‌కు పోటెత్తుతున్నారు. ఈ ఏడాది ఆగస్టు నాటికి దేశంలో సుమారు 303.59 కోట్ల దేశీయ పర్యాటక సందర్శనలు నమోదయ్యాయని, అదే సమయంలో 56 లక్షల మంది విదేశీ పర్యాటకులు దేశాన్ని సందర్శించారని శుక్రవారం విడుదలైన అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

## కాళేశ్వరం కేసులో సీబీఐ
# ముందడుగు..

- కీలక నివేదికలు ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ
- జస్టిస్ పీసీ ఘోష్, ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్ నివేదికల సేకరణ

**నివేదికల పరిశీలన తర్వాత ప్రాథమిక విచారణపై నిర్ణయం**




**హైదరాబాద్,సెప్టెంబర్26, (నిజం చెపుతాం)**

కాళేశ్వరం ప్రాజెక్టులో చోటుచేసుకున్న అవకతవకల ఆరోపణలపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) ఎట్టకేలకు రంగంలోకి దిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు, ఈ కేసులో ప్రాథమిక ఆధారాల సేకరణకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలోనే దర్యాప్తునకు సంబంధించిన కీలక సమాచారాన్ని, నివేదికలను తమకు అందించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి గురువారం సీబీఐ అధికారులు లేఖ రాసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ), రాష్ట్ర విజిలెన్స్ కమిషన్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలన్నింటినీ తమకు పంపించాలని సీబీఐ తన లేఖలో కోరినట్లు సమాచారం.

## హైదరాబాద్‌ను
# ముంచెత్తిన వాన

- హైదరాబాద్‌ను ముంచెత్తిన భారీ వర్షం
- నిన్న రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వాన
- బంగాళాఖాతంలో అల్పపీడనం.. వాయుగుండంగా మారే అవకాశం



**హైదరాబాద్,సెప్టెంబర్26,(నిజం చెపుతాం)**

హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తింది. గురువారం రాత్రి మొదలైన వాన ఈ రోజు ఉదయం కూడా ఎడతెరిపి లేకుండా కురుస్తూనే ఉంది. దీంతో నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి, జనజీవనం స్తంభించిపోయింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, అమీర్‌పేట, సికింద్రాబాద్, ఎల్బీనగర్ వంటి ప్రధాన ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## పేద విద్యార్థుల కోసం ప్రభుత్వ సౌకర్యాలను వినియోగించుకోండి





ఆలేరు సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్ విద్యా నోడల్ అధికారి రమణి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక సౌకర్యాలను,ఉచిత విద్యను అందిస్తోంది. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి. ప్రభుత్వ కళాశాలలోనూ నాణ్యమైన విద్య లభిస్తోంది అని అన్నారు. అలాగే తల్లిదండ్రులు విద్యార్థులపై శ్రద్ధ వహించి ప్రతిరోజూ కళాశాలకు హాజరు అయ్యేలా చూడాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పూజారి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా,అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



ఆలేరు, సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలో శ్రీ బాపూజీ రజక సహకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు, బహుజన దిశాలి చాకలి (చిట్యాల) ఐలమ్మ 130వ జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ “భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల ధైర్యాన్ని ప్రపంచానికి చాటిన నిప్పుకనుక చాకలి ఐలమ్మ, దొరల అణచివేతను ధిక్కరించిన సాహసవనిత” అని గుర్తుచేశారు. కార్యక్రమంలో బాపూజీ రజక సహకార సంఘం అధ్యక్షుడు మామిడాల బాలమల్లేశ్, మాజీ అధ్యక్షులు మామిడాల నర్సింహులు, సోమయ్య, ఉపాధ్యక్షుడు మామిడాల బాబు, కోశాధికారి మామిడాల భానుచందర్, ప్రధాన కార్యదర్శి మామిడాల అంజయ్య (ఆర్.జీ.పీ), కుల పెద్దలు మామిడాల మైసయ్య, బండి బాలరాజు, డైరెక్టర్లు నిమ్మల రాజయ్య, ఎదునూరి భాస్కర్, బండి శంకర్, మాజీ సర్పంచ్‌లు గంగుల శ్రీనివాస్, మోత్కూరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ కుల సంఘాల అధ్యక్షులు, అన్ని పార్టీల అఖిలపక్ష నాయకులు గడ్డం నాగరాజు, తెరల శంకర్, భోగ శ్రీనివాస్, గాదె సోమిరెడ్డి, మామిడాల అశోక్, దూదల రమేశ్, మసాపేట రాజు, చదా నాగరాజు, నర్రా రమేశ్, సిద్దిరాములు, అంకిరెడ్డి శ్రీను, పరిదే సంతోష్, పుప్పాల మహేష్, మామిడాల కిష్టయ్య, మామిడాల ప్రవీణ్, భాను విఠల్, క్రాంతి తదితరులు హాజరయ్యారు.

## అధైర్య పడవద్దు అండగా ఉంటా

**- ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్**



సంస్థాన్ నారాయణపురం,జనగాం,సెప్టెంబర్26,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని జనగాం గ్రామానికి చెందిన ఓర్సు దశరథ,ఇటీవల దురదృష్టవశాత్తు మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఈ ఎల్ వి ఫౌండేషన్ భాస్కర్ వారి కుటుంబ సభ్యులు తండ్రి మీనయ్య,మృతుని భార్య శైలజ,లను శుక్రవారం నాడు పరామర్శించి మనోధైర్యాన్ని నింపి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదే విధంగా మృతుని కుమార్తె గంగోత్రి భవిష్యత్తులో ఆమె యొక్క ఉన్నత చదువులకు సహాయం చేస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,ఈ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్తులు,తదితరులు, పాల్గొన్నారు.

## ఆలేరు బీజేపీ ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం




ఆలేరు సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం) ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న జీఎస్టీ తగ్గింపు సవరణ నిర్ణయం దేశ ప్రజలకు దసరా,దీపావళి కానుకగా నిలిచిందని ఆలేరు భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలేరు పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మోడీ జై అంటూ నినదించడంతో వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. జీఎస్టీ ప్రచార అభియాన్ జిల్లా కో-కన్వీనర్ ఐడియా శ్రీనివాస్ మాట్లాడుతూ సుమారు 370 వస్తువులపై జీఎస్టీ తగ్గింపుతో దేశ ప్రజలందరికీ మేలు కలిగింది. ముఖ్యంగా నిత్యావసర సరుకుల ధరలు తగ్గుముఖం పట్టడం ద్వారా సాధారణ ప్రజలు,మధ్యతరగతి ప్రజలకు లాభం చేకూరనుంది. ఈ నిర్ణయం భారత దేశ ఆర్థిక ప్రగతికి మరింత వేగాన్ని ఇస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కమిటీకారి కృష్ణ,జిల్లా కౌన్సిల్ మెంబర్ వద్దేమాన్ నరేందర్,జిల్లా కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బందేల సుభాష్,పట్టణ ప్రధాన కార్యదర్శి ఎలగాల వెంకటేష్,ఆలేరు పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు సంపత్, కళ్లెం రాజు,సందీప్ తదితర కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## గజ్జె పూజా మహోత్సవంలో భవిష్య కీర్తి ప్రదర్శన



ఆలేరు సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని స్థానిక సంతోషి మాత ఆలయం వద్ద శుక్రవారం శ్రీ చంద్ర కళా నిలయం ఆధ్వర్యంలో గజ్జె పూజా మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పేరిణి అభినయ నృత్యంలో కోటగిరి భవిష్య చేసిన ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. భవిష్య అభినయాన్ని పలువురు ప్రశంసించి,ఘన సన్మానం చేసి షీల్డులు,మెమెంటోలు అందజేశారు. కొల్లూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కోటగిరి ఆంజనేయులు %-% అన్నపూర్ణ దంపతుల కుమార్తె భవిష్య ప్రస్తుతం ఏకశిలా పాఠశాలలో 3వ తరగతి చదువుతోంది. భవిష్య భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ల సంతోష్ మాస్టర్, ప్రకాశ్ మాస్టర్, వేదాటి రామన్న పంతులు, నాగయ్య మంగ, కోటగిరి భాగ్యమ్మ, సరోజనమ్మ, నవనీత, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల రిజర్వేషన రోస్టర్,రిజర్వేషన్ క్రమం ప్రకారం ఇదివరకు ఉన్న జనరల్ స్థానాల్లో ఖచ్చితంగా ఎస్ సి ఎస్ టీ లకే కేటాయించాలి.

**- బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు అమర్**



ఇల్లంతకుంట సెప్టెంబర్ 26(నిజం చెపుతాం)ఇల్లంతకుంట మండల కేంద్రంలో పత్రికా విలేకర్ల సమావేశములో బీఎస్పీ మండల అధ్యక్షుడు అమర్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సూచించబడిన ఎన్నికల నియమాల ద్వారానే ఎన్నికల సంఘాలు నడుచుకోవాలని సూచించారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ కేటాయింపులో రోస్టర్ పాయింట్ క్రమం ప్రకారం మాత్రమే కేటాయించాలని కోరారు. ఇష్టా రీత్యా రిజర్వేషన్లు కేటాయిస్తే ఎస్ సి ఎస్ టి ల తరపున బీఎస్పీ న్యాయ పోరాటం చేస్తుందని ముందుస్తు హెచ్చరిక జారీ చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల కార్యకర్తలు పాల్గొన్నారు

## ఊరు ఊరుకో జమ్మి చెట్టు... గుడి గుడికో జమ్మి చెట్టు!

**- లక్ష్మీ నరసింహ స్వామి వారి వ్రత మండపం వద్ద ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి**



యాదగిరిగుట్ట,సెప్టెంబర్26(నిజంచెపుతాం)జమ్మి మొక్కను ప్రతీ ఊరిలో, ప్రతీ గుడి ముందు నాటాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. హరితసేన ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ ముఖ్యర్ల సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కొండ క్రింద వ్రత మండపం వద్ద గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జమ్మి మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వృక్షం జమ్మిని ప్రతీ ఊరిలో ప్రతీ గుడిలో నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో మాజీ ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్ స్ఫూర్తితో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ చేయాడం అభినందనీయమన్నారు. వేదకాలం నుంచి అత్యంత ప్రతిష్ట కలిగిన చెట్టుగా,భక్తి పూర్వకంగా అందరూ పూజించుకునే జమ్మి చెట్లును తెలంగాణ రాష్ట్ర వృక్షంగా ప్రభుత్వం గుర్తించింది అయితే అనేక కారణాలతో అంతరించిపోతున్న జమ్మి చెట్లను దాని విశిష్టత రీత్యా ప్రతీ ఊరిలో, ప్రతీ గుడిలో ఉండేల గ్రీన్ ఇండియా ఛాలెంజ్ తరపున ఊరు ఊరుకో జమ్మి చెట్టు గుడిగుడికో జమ్మి చెట్టు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, హరితసేన మహిళా విభాగం అధ్యక్షులు మాధురి వెంకటేష్,హరితసేన రాష్ట్ర కోర్డినేటర్ గుర్రెపల్లి సతీష్,చేప్యాల రాజేశ్వర్ రావు,ఆకుల గణేష్,శరశి రాజేష్, హరిబాబు,నవీన్, వెంకటేష్,మచ్చ భరత్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల-అధ్యాపకుల సమావేశం





వేములవాడ,సెప్టెంబర్ 26,(నిజం చెపుతాం)వేములవాడ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల అధ్యాపకుల మెగా పేరెంట్స్ సమావేశం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ప్రజల సమస్యల జిల్లా ఇంటర్ విద్య అధికారి వై.శ్రీనివాస్ మరియు కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్.శరత్ కుమార్ శర్మ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వానికి సంబంధించిన విద్యకు సంబంధించిన విధానాల పైన పరిపూర్ణ విశ్లేషణ విధానాలను వివరించారు. విజయ విధానంలో వస్తున్న పరిపూర్ణమైన మార్పులు ప్రభుత్వం తీసుకుంటూ మంచిర్యాలు ప్రభుత్వ అధ్యాపకులకు సంబంధించిన ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రభుత్వ అధ్యాపకు సంబంధించిన సానుకూల ప్రయోగాత్మక విధానాలను తల్లిదండ్రులకు వివరించి వాళ్ళలో ప్రేరణ కల్పించారు ఈ సమావేశంలో దాదాపు 90 మంది విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై ఈ సమావేశాన్ని విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది.

## నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా గుడిసె సదానందం

**- నేడు బాధ్యతల స్వీకరణ**
**- అక్టోబర్ 1 నుండి పదవిలో కొనసాగుట**



వేములవాడ,సెప్టెంబర్ 26,(నిజం చెపుతాం)వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా శాత్రాజ్ పల్లి గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది గుడిసె సదానందం శుక్రవారం బార్ అసోసియేషన్ హాల్లో ప్రస్తుత అధ్యక్షులు గుండ రవి చేతుల మీదుగా బాధ్యతలు స్వీకరించారు. అక్టోబర్ 1 నుండి ఆయన పదవిలో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ, అడ్వకేట్ల సమస్యలపై పోరాడుతానని తెలిపారు. 2025 మార్చిలో జరిగిన ఎన్నికల్లో గుండ రవి, గుడిసె సదానందం అధ్యక్ష స్థానానికి పోటీ పడగా ఇద్దరికీ చెరి సమానంగా ఓట్లు రావడంతో డ్రా పద్ధతిన చెరి ఆరు నెలలు అధ్యక్ష స్థానంలో కొనసాగాలని నిర్ణయం జరిగింది. ఆ నిర్ణయం మేరకు మొదటి ఆరు నెలలు గుండ రవి పదవిలో కొనసాగగా, 2025 అక్టోబర్ 1 నుండి 2026 మార్చి 31 వరకు గుడిసె సదానందం పదవిలో కొనసాగనున్నారు.

## ఘనముగా చాకలి ఐలమ్మ జయంతి .



డిండి సెప్టెంబర్26, నిజంచెపుతాం: డిండి మండలకేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. సీనియర్ అసిస్టెంట్ శివానందం మాట్లాడుతూ ఐలమ్మ ఆశయ సాధనకు పాటుపడాలని భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శివానందం, జూనియర్ అసిస్టెంట్ నవీన్, గ్రామపంచాయతీ కార్యదర్శి జంగయ్య, రవి సురేష్ నవీన్, శివాజీ అజయ్ వెంకటయ్య రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బింగి శ్రీనివాస్ దంపతులు



రాజపేట,సెప్టెంబర్26(నిజంచెపుతాం) శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఐదవ రోజు అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో పూజలు అందుకున్నారు. మండలంలోని చల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గ దేవి మండపం వద్ద బీజేపీ సీనియర్ నాయకులు, తాజా మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్, అలివేణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి దీవెనలు చల్లూరు గ్రామ ప్రజలపై అమ్మవారి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అమ్మవారిని కోరునట్లు తెలిపారు కోరునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోగణపురం శ్రీకాంత్,గుజ్జుక సందీప్,మాటూరి వివేకానంద,చాడ బంగారం,చిదారపు భరత్,గుంటిమణి తదితరులు పాల్గొన్నారు.

## కుప్పగండ్ల గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



ఊరుకొండ మండలం సెప్టెంబర్ 26 నిజం చెపుతాం కుప్పగండ్ల గ్రామంలో తెలంగాణ ధీర వనిత మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని డాక్టర్ విజయ్ కుమార్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ల సమక్షం లో విగ్రహావిష్కరణ కోసం స్థల పరిశిలన చేసి భూమి పూజ చేయటం జరిగింది. ఈ కార్యక్రమ్ లో మాజి సర్పంచ్ శేకర్, మాజి సర్పంచ్ శారదమ్మ, మాజీ వైస్ సర్పంచ్ రమేష్, రవితేజ, శివ కుమార్, కృష్ణయ్య, మహేష్, శ్రీను, సాయిలు,నరేష్, శివ మరియు గ్రామ పెద్దలు గ్రామ యువకులు పలు పార్టీల కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం రాష్ట్ర బిజెపి నాయకులు జనార్ధన్ రెడ్డి

ఊర్కొండ న్యూస్ 26 నిజం చెపుతాం ఊరుకొండ మండల కేంద్రంలో రాచాలపల్లి కాల్య తండ కి చెందిన పాత్లవత్ శ్రీను నాయక్ నిన్న రాత్రి ఊరుకొండ మండల కేంద్రంలో ప్రధాన రహదారి పై యాక్సిడెంట్ లో అక్కడికక్కడే మరణించడం జరిగింది. బిజెపి ఊరుకోండ మండల నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కరాటి అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి వారి ఆత్మకు శాంతి కలగాలని తెలిపి తక్షణ ఆర్థిక సహాయం 5000/-రూపాయలు రాచాలపల్లి కాల్య తండ బిజెపి నాయకులు రవి నాయక్ మరియు కార్యకర్తల ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో బిజెపి నాయకులు పాత్లవాత్ రవి నాయక్, నితీష్ నాయక్ రమేష్ నాయక్ కుటుంబ సభ్యులు సునీత సాయిచరణ్ తదితరులు ఉన్నారు.

# రోడ్లు నాణ్యతతో వేగవంతంగా నిర్మించాలి

**- గానుగబండ, కల్మలచెరువు గ్రామాలలో పలు రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన**


**- శంకుస్థాపన లో పాల్గొన్న మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**



గరిడేపల్లి సెప్టెంబర్ 26(నిజం చెపుతాం)రోడ్లు నిర్మాణ పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు. శుక్రవారం రోజు గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామంలో గానుగ బండ నుండి పరెడ్డిగూడెం వరకు 2 కి. మీ దురాన్ని 1.40 కోట్లతో,గానుగ బండ నుండి హనుమంతుల గూడెం వరకు 3.5 కోట్లతో 5 కి. మీ దూరాన్ని నిర్మించే రోడ్డు నిర్మాణ పనులకు అలాగే కల్మలచెరువు గ్రామంలో కల్మలచెరువు నుండి దిర్శించర్ల - చివ్వారిగుడెం వరకు 4.6 కిలోమీటర్ల దూరాన్ని 3.5 కోట్లతో నిర్మించే రోడ్డుకు, కల్మలచెరువు నుండి గానుగబండ వరకు 4 కిలోమీటర్ల దూరాన్ని 2.8 కోట్ల నిర్మించే రోడ్డుకు, కల్మల చెరువు నుండి పాలకీడు సబ్ స్టేషన్ వరకు 6 కిలోమీటర్ల దూరాన్ని 4.2 కోట్లతో నిర్మించే రోడ్డుకు,కల్మల చెరువు నుండి బోత్తలపాలెం వరకు 5 కిలోమీటర్ల దూరం 3.5 కోట్లతో నిర్మించే రోడ్డుకు, సోమ్లాతండా వద్ద కల్మల చెరువు నుండి సోమ్లా తండా వరకు 1.2 కి మీ దూరాన్ని 84 లక్షల రూపాయలతో నిర్మించే రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం వారు దుర్గామాతను దర్శించుకొని మీరందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించానని అందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు పంచాయతీరాజ్ ఈఈ వెంకటయ్య, తహసిల్దార్ కవిత, అధికారులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# జాన పహాడ్ రోడ్ లో ఎస్డిఎఫ్ నిధుల41.25 లక్షలతో సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి





నేరేడుచర్ల, సెప్టెంబర్ 26/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల పట్టణంలోని జాన పహాడ్ రోడ్ లోతేది: 26.09.2025 శుక్రవారం నాడు నీటి పారుదల %డ% పౌర సరఫరాల శాఖా మాత్యులుశ్రీ కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జాన్ పహాడ్ రోడ్ లో ఎస్. డి. ఎఫ్ నిధులు రూ.41.25 లక్షలతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నల్లగొండ, ఎస్.ఇ. కె.వెంకటేశ్వర్లు. మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి నూకల సందీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత, మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి డి. ఇ. జి. రమాదేవి ఎ. ఇ. స్వాతి మున్సిపల్ సిబ్బంది మాజీ మున్సిపల్ కౌన్సిలర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పిఎసిఎస్ డైరెక్టర్లు మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ పుర ప్రముఖులు తదితరులుపాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్ర లో ఆరోగ్య మహిళ శక్తి కార్యక్రమం.

నేరేడుచర్ల, సెప్టెంబర్ 26/నిజం చెపుతాం న్యూస్: ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చెవి ముక్కు గొంతు ప్రత్యేక వైద్య నిపుణులు డా. పూజితనేరేడుచర్ల వైద్యాధికారి డాక్టర్ నాగినికలిసి మొత్తం 45 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులను ఉచితంగా అందజేశారు కార్యక్రమంలో సిహెచ్ఓ సల్వాది శ్రీనివాస్ సూపర్ వైజర్ ధనమ్మ వెంకటేశ్వర్లు డి. ఇ. ఓ. జ్యోతి ఎ.ఎన్. ఎం. రేణుక, హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



# తాసిల్దారు కార్యాలయానికి ఇన్వర్టర్ బహుకరణ

పాలక వీడు సెప్టెంబర్ 26 నిజం చెపుతాం న్యూస్ పాలకీడు మండల తహసీల్దార్ కార్యాలయానికి , 30 వేల రూపాయల విలువ చేసే విద్యుత్ ఇన్వెటర్ ను , అదే మండలం బొత్తల పాలెం గ్రామానికి చెందిన గజ్వేల్లి వెంకటేశ్వరరావు డొనేట్ చేశారు. స్వర్గీయ తన తల్లిదండ్రులు గజ్వేల్లి సైదయ్య, మట్టమ్మ ల జ్ఞాపకార్థం ఈ పరికరాన్ని అందించినట్లు తెలిపారు. తమ కార్యాలయ అవసరాన్ని గుర్తించి ఇన్వర్టర్ ను అందజేసిన దాతను తహసిల్దార్ కమలాకర్ తమ కార్యాలయాల సిబ్బంది సమక్షంలో స్వీకరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ, కార్యాలయ సిబ్బంది, సిపిఎం మండల కార్యదర్శి అనంత ప్రకాష్, సుజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# దుర్గా దేవిని నోట్ల తో అలంకరించిన ఉత్సవ కమిటీ

లోకేశ్వరం,సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలోని పంచగుడి గ్రామంలో దేవీ నవరాత్రుల సందర్భంగా శుక్రవారం 5వ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అవతారం లో ఉన్న అమ్మవారిని రూపాయలు 547100 నోట్లతో అమ్మవారిని దుర్గామాత ఉత్సవ కమిటీ ఘనంగా అలంకరించారు.అనంతరం విశేష పంచామృత అభిషేకం, కుంకుమ అర్చనా,మహా హారతి తో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# శ్రీ విజయ దుర్గ ఆలయంలో 5వ రోజు శుక్రవారం మహాలక్ష్మి దేవి అలంకరణతో దర్శనం.







నేరేడుచర్ల, సెప్టెంబర్ 26/నిజం చెపుతాం న్యూస్: శ్రీ విజయ దుర్గ దేవాలయం శ్రీ దేవీ నవరాత్రుల భాగంగా 5వ రోజు శుక్రవారం అమ్మవారు మహాలక్ష్మిదేవి అలంకరణతో దర్శనమిచ్చారు. శ్రీవారాయ అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమం భక్తులుఅమ్మవారికి జలాభిషేకం చేశారు. పూజారి శ్రీనివాసా చార్యులు ఆధ్వర్యంలో మహాలక్ష్మిదేవి అమ్మవారికి మహిళా భక్తులచే కుంకుమార్చన పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం అదిరెడ్డి, అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి ప్రధాన కార్యదర్శి నా గండ్ల శ్రీధర్, కమిటీ సభ్యులు కొణతం కృష్ణారెడ్డి, రామ్ రెడ్డి, మాధవరెడ్డి కర్రీ సూరిబాబు, అరెకృష్ణ రెడ్డి, గణేష్ రెడ్డి, పిచ్చిరెడ్డి, సురేష్ రెడ్డి, వెంకటేశ్వర్లు, బైరెడ్డి జితేందర్ రెడ్డి, భూక్య గోపాల్ బెల్లంకొండ నరసింహారావు, యారవ సురేష్, చిత్తలూరు సైదులు, మచ్చ శ్రీనివాస్ జనార్దన్ రెడ్డి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించ మహిళా భక్తులు పాల్గొన్నారు.

శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న:శుక్రవారం రోజు శ్రీ విజయ దుర్గ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న హుజూర్నగర్ ని . ఐ . చ ర వం ం ద రా జు , నే రే డ ు చ ర్ల % డ % పా ల కీ డ ు ఎస్సై,రవీంద్రనాయక్,కోటేష్,అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్, దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం కుంకుమ పూజలో కూర్చున్న మహిళ లకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు పురోహితులు, తదితరులు పాల్గొన్నారు

# పాసీజం ముసుగులో భారత ప్రభుత్వం ముందుకు దూసుకు పోతుంది

**- తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య-**

**- దేశ భౌవిషత్తు మార్చేది యువకులే న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య -**

**- విజయవంతంగా ముగిసిన పివైఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు -**




కోదాడ,సెప్టెంబర్ 26 ( నిజం చెపుతాం )కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో రెండోవ రోజు జరిగిన రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులో మతం ఫాసిజం అనే అంశంపై తెలంగాణ విద్యావంతులు వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అమెరికన్ సామ్రాజ్యవాదం పేద దేశాలపై ఆధిపత్యం చాలాయిస్తుంది అని ఇటువంటి అమెరికాకి భారత ప్రభుత్వం నరేంద్ర మోడీ స్వాగతం పలుకుతున్నారు. భారత ప్రభుత్వం సిగ్గుపడాల్సిన పరిస్థితి వచ్చిందని, ఒక పక్క రష్యా దేశం ఉక్రెయిన్ పై దాడులను కొనసాగిస్తుందన్నా, పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణహోమాన్ని సృష్టిస్తుందన్నా, గాజా నగరాన్ని స్మశానం చేసినా నోరు విప్పని మోడీ సామ్రాజ్యవాదుల మధ్య ఆధిపత్యం ప్రపంచ యుద్ధాలకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. దీనిని ఖండించాల్సిన భారత ప్రభుత్వం కనీసం మాట్లాడలేని స్థితిలో ఉందన్నారు. భారతదేశంలో అనేక రకాల సమస్యలు రోజురోజుకు పెరిగిపోతూ ప్రజల జీవనవిధానంకి భారమైపోతుందన్నారు. ప్రజల మధ్య అసమానతలు పెరిగి సమాజం దోపిడీకి గురవుతుందన్నారని, పాలిస్తున్న పాలకులు మతోన్మాదం ముసుగులో ఆర్ఎస్ఎస్ భావజాలంతో ప్రజలను భ్రమలో ఉంచారన్నారు. ముస్లిం మైనారిటీలపైన, కమ్యూనిస్టులపైన, హేతువాదులపైన మతోన్మాద బిజెపి ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందన్నారు. ప్రజలను చంపేస్తామంటూ నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారన్నారని దేశంలో ఆవు పెడికి ఇచ్చిన విలువ చిన్న పిల్లలకు పౌష్టికహారానికి నిధులు కల్పించటం లేదని రోజుకి 131 మంది ఆకలి పోరాటంలో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆకలితో అలమటిస్తున్న వారిని పట్టించుకోకుండా ట్రంపుకి స్వాగతం పలకడం సిగ్గుచేటుగా ఉన్నదని ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున మరో పోరాటానికి యువకులు సిద్ధం కావాలని యువకులకు పిలుపునిచ్చారు.న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని యువకులను మోసం చేశారని దాదాపు 11 సంవత్సరాలు అధికారం చేపట్టి 22 కోట్ల ఉద్యోగాలు ఇచ్చి ఉండాలి కానీ ఇవ్వకుండా యువకులను మతం పేరుతోనే వివిధ పథకాల పేరుతోనే తప్పు దోవా పట్టించారని వారు అన్నారు. రాష్ట్రంలో కూడా అదే పరిస్థితి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మాట మార్చారుఅని, ఉద్యోగ భృతి, ఉద్యోగ కేలండర్ ప్రకటించకుండా కల్లబొల్లి మాటలతో పబ్బం గడుపుతున్నాయని పాలకుల విధానాలు మాత్రం మార్చుకోలేదని వారు అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి మాదకదుర్గాలు విపరీతంగా రాజ్యమేలుతున్నాయని రోజు రోజుకు బెల్ట్ షాపులు ఎక్కువై వాటిని నియంత్రించాల్సిన పాలకులు వైన్స్ టెండర్ల పేరుతో రాష్ట్రం లో వైన్స్ షాపులకు టెండర్లు 2 సంవత్సరాలకు ఒకసారి తూచా తప్పకుండా పిలుస్తుందని విపరీతంగా వైన్స్ షాపులు పెంచి యువకులు, ప్రజలను చెడు వ్యసనాలకు బానిసలుగా చేస్తుంది అని ఇటువంటి తరుణం లో యువజన సంగం గా పోరాటాలు చెయ్యాలని యువకులను ఉత్తేజపరిచే విదంగా మాట్లాడుతూ ప్రగతిశీల యువజన సంఘం యువతను చైతన్యవంతులను చేసి యువజన పోరాటాలను నిర్మించాలని భారతదేశంలో యువజన పోరాటాలు అవసరం అన్నారు. యువకులు రాజకీయంగా చైతన్యవంతులై సమాజంలో జరుగుతున్న అసమానతలపై, దోపిడీలపై ఉద్యమించాలని దోపిడి, అవినీతి లేని సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం అవ్వాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్ యువకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మోకాళ్ళ రమేష్, కోలా లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమాల గౌర్రెపాటి రమేష్, వనమాల సత్యం, రాష్ట్ర సహాయ కార్యదర్శులు బేజాడి కుమార్, పర్శిక రవి, ఎం సిద్దేశ్వర్, రాష్ట్ర కోశాధికారి ధరావత్ రవి, జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రవి, మోతిలాల్, బి వి చారి, సిద్ధులు, సిద్దేశ్వర్, ఉమాశంకర్, మనోహర్, చింతా నరసింహారావు, ఆరుమూళ్ళ తిరుపతి, బట్టు చైతన్య, వెంకటస్వామి, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ అమ్మవారి సన్నిధానంలో చండీయాగం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 26 నిజం చెపుతాం న్యూస్ శరన్నవరాత్రుల్లో భాగంగా సీతారాం నగర్ 25 వార్డులో కొలువై ఉన్న కనకదుర్గమ్మ సన్నిధానంలో ఈరోజు కనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా చండీయాగం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మహా చండీయాగం లో 25 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సులువ నాగ లక్ష్మి చంద్రశేఖర్ దంపతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



అమ్మవారి దగ్గర రోజు ఉదయం సాయంత్రం రెండు పూటలా పూజా కార్యక్రమాలతో పాటు, మహిళలకు, చిన్నపిల్లలకు ఆటల పోటీలు, విస్ కాంపిటీషన్ వంటి కార్యక్రమాలను నిర్వహించుచున్నామని,ఈ సంవత్సరం వర్షాలు పడటం వలన ప్రజలంతా సుఖశాంతులతో ఉన్నారు అని, రాబోయే రోజుల్లో కుడా మనందరికీ మీద ఇదే విధంగా అమ్మ దయ ఉండాలని అని, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఉండాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో పెందుర్తి లక్ష్మి సతీష్, గడ్డం పవన్ లావణ్య, ఎల్లావుల యమునా శ్రీ సోమరాజు, సంపంగి కొండల్ సుమలత, కోడి పుష్ప వీరయ్య దంపతులు యజ్ఞంలో పాలుపంచుకున్నారు ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహ దాత లు ఐన సులు వ నాగ లక్ష్మి చంద్ర శేఖర్ దంపతులను శాలువా తో కమిటి సభ్యులు ఘనంగా సన్మానం చెయ్యడం జరిగింది. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సంపంగి రాము, కీత వసంతరావు, సంపంగి సత్యమ్మ, సంపంగి రేణుక, సంపంగి శిరీష, తోటకూర సుజాత, సంపంగి లక్ష్మి, మహేశ్వరి సంపంగి సుమలత, మహేశ్వరి, బుడిగ గౌతమి, పద్మ, నాయని లాలమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యవంతమైన మహిళ - శక్తివంతమైన కుటుంబం క్యాంపు ను ఆకస్మిక తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ డాక్టర్ చంద్రశేఖర్



గరిడేపల్లి సెప్టెంబర్ 26(నిజం చెపుతాం) శుక్రవారం రోజు గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్త్రీలకు సంబంధించిన గైనకాలజీ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని డి ఎం హెచ్ ఓ డాక్టర్ చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ ఎస్ ఎన్ ఎస్ పి ఏ క్యాంపులను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారికి సంబంధించిన ఏమైనా రుగ్మతలు ఉంటే ఈ క్యాంపులో ముందస్తుగా పరీక్షలు చేయించు కోవాలన్నారు. మహిళలు శక్తివంతంగా ఉన్నప్పుడు వారి కుటుంబాలు కూడా ఆరోగ్యవంతంగా ఉంటాయన్నారు. గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా చెకప్స్ చేయించుకోవాలన్నారు. గర్భిణి స్త్రీలు మంచి పోషకాహారం తీసుకోవాలన్నారు. గవర్నమెంట్ హాస్పిటల్ లో కాన్పులు చేయించుకోవాలన్నారు. తదుపరి హాస్పటల్ సంబంధించి అన్ని జాతీయ కార్యక్రమాల రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. అన్ని రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. వ్యాక్సిన్ డ్యూలిస్ట్ ఇచ్చిన తదుపరి మాత్రమే వ్యాక్సిన్ ఇవ్వాలన్నారు. వ్యాక్సిన్ కోల్డ్ చైన్ సిస్టం పరిశీలించారు. వ్యాక్సిన్ రిజిస్టర్ను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రావణి, డాక్టర్ నరేష్, సూపర్వైజర్స్ ఎన్ అంజయ్య, వెంకటరమణ, స్టాఫ్ నర్స్ యశోద, ఏఎన్ఎంలు కవిత, అంజలి, ఆశ కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు




హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 26 నిజం చెపుతాం హుజూర్నగర్ మండలం ప్రజా పరిషత్ కార్యాలయం నందు చాకలి ఐలమ్మ 128వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో లావణ్య మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వ్యక్తి చాకిరి విముక్తి కోసం రోకలిబండతో రజాకారులపై దాడి చేసిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు నడుం బిగించి నడవాలని కోరినారు ఇట్టి కార్యక్రమంలో సూపరిడెంట్ శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ రాజ్ జై ఈ ఉపాధి హామీ ఏపిఎం పంచాయతీ కార్యదర్శులు మంత్రి ప్రగడ గిరిజ కుమారి ప్రవీణ్ కుమార్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బూరుగడ్డ దేవాలయంలోగోమాత పూజ కార్యక్రమం

హుజూర్ నగర్ సెప్టెంబర్ 26 నిజం చెపుతాం న్యూస్ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము బూరుగడ్డ లో ప్రతి శుక్రవారం ఉదయం 9 గంటలకు కుంకుమ పూజ కార్యక్రమం జరిగినది. అనంతరం దేవాలయంలో గోపూజ కార్యక్రమం జరుగును,శుక్రవారం సందర్భంగాఉదయం 10 గంటలకు గోపూజ కార్యక్రమం జరిగినది. గోపూజ కు సహకరించిన భక్తుల ములుగు భాస్కర్ వీణ దంపతులు,జూలకంటి ఉపేందర్ మమతా దంపతులు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్యధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్, మేరీగా కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబెల్లి హనుమంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, మరియు కామిశెట్టి స్వామి. యరగానీ గోపాలం. సురభి సైదులు. యరగాని వెంకటేశ్వర్లు. లక్ష్మీనారాయణ. ఆవుల శేఖర్. గూడేపు బ్రహ్మం. మరియు అనసూర్యమ్మ. పద్మ. నాగమణి. రమ. సునీత. కావ్య. లక్ష్మమ్మ. సరస్వతి. ఆలయ సిబ్బందిఅధిక సంఖ్యలోలి భక్తులు పాల్గొన్నారు



# స్వచ్ఛంతహీ సేవ కార్యక్రమం




హుజూర్ నగర్ సెప్టెంబర్ 26 నిజం చెపుతాం న్యూస్ స్వచ్ఛత హీ సేవా 2025 కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు మరియు ఇతర విభాగాల్లో పనిచేయుచున్న మున్సిపల్ సిబ్బందికి అందరికీ ప్రమాద భీమా మరియు ఆరోగ్య భీమాలు చేయుటకు గాను మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాస రెడ్డి మన హుజూర్నగర్ నందు గల ఎస్బిఐ బ్యాంకు నుండి ఫీల్డ్ ఆఫీసర్ ని పిలిపించి వారి బ్యాంకులో అందుబాటులో ఉన్న వివిధ రకాల ప్రమాద భీమాలు ఆరోగ్య భీమాల గురించి బ్యాంకు వారితో మరియు సిబ్బందితో చర్చించి అందరికీ తప్పనిసరిగా అట్టి ఇన్సూరెన్స్ లు చేయవలసిందిగా కార్యాలయ అధికారులను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా కమిషనర్ గారు మాట్లాడుతూ హుజుర్నగర్ పట్టణ ప్రజల ఆరోగ్యాలను కాపాడడానికి నిత్యం పారిశుధ్యం నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యాన్ని కూడా కాపాడవలసిన బాధ్యత మాపై ఉన్నది అదేవిధంగా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా ఉండాలి అనే ఉద్దేశంతో ప్రభుత్వం వారి ఆదేశానుసారం నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలోనీ గైడ్ లైన్స్ లో ఉన్న సఫాయిమిత్ర సురక్ష షివీర్ లో భాగంగా పరిశుద్ధ కార్మికులకు ఆరోగ్యము మరియు వెల్ఫేర్ అందించుటకుగాను ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఎం.అశోక్ మున్సిపల్ అన్ని విభాగాల అధిపతులు, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు వార్డ్ ఆఫీసర్లు, సి ఎల్ ఆర్ పిలు వాటర్ సప్లై స్టాఫ్ ఎలక్ట్రీషియన్లు, సానిటరీ జవాన్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



లోకేశ్వరం,సెప్టెంబర్ 26( నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలోని గడ్ చందా గ్రామంలో శుక్రవారం చాకలి ఐలమ్మ ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ భూమి కోసం, భూక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి పరిచయం చేసిన వీర నారి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ రత్నాకర్ రావ్, మాజీ ఎంపీటీసీ లోలం జీవన్, సాగర్, సాయన్న, మాజీ సర్పంచ్ మర్రికాడి గంగన్న మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ సమావేశం




హుజూర్ నగర్ సెప్టెంబర్ 26 నిజం చెపుతాం న్యూస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల హుజూర్నగర్ లో కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గుంటుపల్లి శ్రీను అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశానికి హాజరైన తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఇంటిదగ్గర సమయాన్ని కేటాయించాలని పేరెంట్స్ టీచర్స్ మరియు విద్యార్థులది ట్రయాంగిల్ పాత్ర అని పేర్కొన్నారు. ఈ ముగ్గురి సమిష్టి కృషి వలన మాత్రమే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. కళాశాలలో టీచర్స్ పాత్ర ఎంతో అదే విధంగా ఇంటిదగ్గర తల్లిదండ్రుల పాత్ర కూడా అలాగే ఉండాలన్నారు. ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తగు సూచనలు, సలహాలు అందజేసినారు. హాస్టల్ దూరంగా ఉండటం వలన అమ్మాయిలు ఇబ్బందులు పడుతున్నారని మరియు ఇంటర్ స్టేజి నుండే విద్యార్థి జీవితం మొదలవుతుందని తెలియజేసినారు. సమావేశానంతరం ప్రతి క్లాస్ టీచర్ తల్లిదండ్రులతో వ్యక్తిగతంగా సమావేశమై విద్యార్థుల బలాలు, బలహీనతలను, మార్కులు, అటెండెన్స్ గురించి చర్చించడం జరిగింది. ఇట్టి సమావేశానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరమ్మ మరియు కళాశాల అధ్యాపకులు బ్రహ్మచారి శ్రీనివాస్ రెడ్డి నరసింహారావు నరసింహ రాజు నాగుల్ మీరా రమేష్ రమణారెడ్డి రవిబాబు శోభారాణి ఉపేంద్ర మహేష్ తేజ సూరారెడ్డి అరుణ్ జ్యోతి రామ్మూర్తి మరియు స్టూడెంట్ కౌన్సిలర్ గ్రంథ పాలకులు శ్రీకాంత్ ఆఫీస్ సిబ్బంది తిరుమలరావు నాగమణి పాల్గొన్నారు. అదే విధంగా సాయంత్రము కళాశాల ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించటం జరిగింది

# చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



సెప్టెంబర్ 26 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) చాకలి ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించాలి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరించిన బీజేఎల్పీ నేత

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తమ క్యాంప్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం, సారంగాపూర్ మండలం ఆలూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన తొలి భూ పోరాటంలో కీలకపాత్ర పోషించిన వీరనారి అని కొనియాడారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా ఆమె చేసిన తిరుగుబాటు స్ఫూర్తిదాయకమైన చరిత్రను అందించిందని అన్నారు. తెలంగాణ ఉద్యమాల్లో ఆమె పాత్ర గొప్పది అని పేర్కొన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని, ఆశయాలను ముందుకుతీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, మండల బీజేపీ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు నరేష్, ఇతర బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు, రజక సంఘం నాయకులు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో ఆర్ అండ్ బి రోడ్డు



హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 26 నిజం చెపుతాం న్యూస్ ( రూరల్) హుజూర్ నగర్ మండలం లక్కవరం గ్రామం నుండి శ్రీనివాసపురం పోయే ఆర్ అండ్ బి రోడ్డు కబ్జా కోరల్లో కురకపోయినది రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రాయానికులు గుండెల్లో గుబెల్ పుడుతుంది హుజూర్నగర్ నుండి అనుముల గూడెం లక్కవరం శ్రీనివాసపురం అమరవరం యాతవాకిళ్ళ నిత్యం వందలకొద్దీ వాహనాలపై ప్రజల ప్రయాణం చేస్తుంటారు ఈ రహదారి నుండి లక్కవరం గ్రామం దాటిన తర్వాత శ్రీనివాసపురం మధ్యలో గల రోడ్డు ఇరువైపులా రైతులు నరుక్కుంటూ రావడం వల్ల రోడ్డు చాలా తక్కువగా ఉన్నది ఎదురెదురు ప్రయాణం చేయాలంటే ప్రక్కకు జరగటానికి కూడా రోడ్డు సరిపోవడం లేదు ఈరోజు ఉదయం శ్రీనివాసపురం నుండి కారు లక్కవరం వస్తుండగా ఎదురుగా వస్తున్న కారుకు సైడ్ ఇవ్వబోయి పొలాలు కి దూసుకెళ్లిన కారు పెను ప్రమాదం తప్పినది ఎవ్వరికి ఎటువంటి హాని జరగలేదు కావున నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డును ఇరువైపులా కబ్జా గురవుతున్న పట్టించుకోని అధికారులు అనే ప్రజల వాపోతున్నారు కావున ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు ఈ రోడ్డు ఇరువైపులా వెడల్పు పెంచి ప్రయాణికుల సౌకర్యం కు అనుకూలంగా ఉండేవిధంగా చూడగలరని ప్రజలు కోరుకుంటున్నారు

# శ్రీ మహాలక్ష్మి నందిగుండం దుర్గామాత ఆలయాలను దర్శించుకున్న డిసిసి అధ్యక్షులు

సెప్టెంబర్ 26 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్ పేట్ శ్రీ మహాలక్ష్మి ఆలయం, శ్రీ నందిగుండం దుర్గామాత ఆలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు ని ఆలయ కమిటీ చైర్మన్ కుడుకల శ్రీకాంత్ ఆలయ పాలకమండలి సభ్యులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. శ్రీహరి రావు నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ వారు అమ్మవారి చిత్రపటాన్ని శ్రీహర్ రావు కి అందజేశారు. దుర్గామాత అమ్మవారి ఆశీస్సులతో నిర్మల్ జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా లక్కడి జగన్మోహన్ రెడ్డి శ్రీహరి రావు కు స్వాగతం పలికి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, నిర్మల్ పురపాలక సంఘ అధ్యక్షులు గంగ్రత్ ఈశ్వర్,సోన్ మండల పార్టీ అధ్యక్షులు మధుకర్ రెడ్డి మామడ మండల నాయకులు కాలగిరి గంగారెడ్డి,నల్లల లింగారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కుడుకల శ్రీకాంత్, ధర్మకర్తలు వంశీ, నాయకులు కొట్టే శేఖర్, పెన్దం శ్రీనివాస్ దేవరకోట ఆలయ కమిటీ చైర్మన్ కొండ శ్రీనివాస్ ధర్మకర్తలు నరేందర్ చిరంజీవి సంతోష్ గుల్లే రాజన్న, మేడిపల్లి తాజా మాజీ సర్పంచ్ కుంట పద్మాకర్, నిర్మల్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు కుంట వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# సీనియర్ సివిల్ జడ్జి కి పదోన్నతి పొందిన రాధాకృష్ణ చౌహన్

హుజూర్ నగర్ సెప్టెంబర్ 26 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ సీనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వర్తిస్తున్న రాధాకృష్ణ చౌహన్ కు అదనపు జిల్లా న్యాయమూర్తిగా పదోన్నతి కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయనతోపాటు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న మరో 45 మంది న్యాయమూర్తులకు కూడా పదోన్నతి కల్పించినట్లు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతి పొందిన న్యాయమూర్తులకు నూతన స్టేషన్లను కేటాయించవలసి ఉన్నది

# చండీ యాగంలో పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ దంపతులు



నేరేడిగొండ సెప్టెంబర్ 26,(నిజం చెపుతాం) నేరడిగొండ మండలం బొందిడి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువాటి రామారావు మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ దంపతులు సతిసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు జరుగుతున్న దేవి నవరాత్రి ఉత్సవాలతో పాటు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు, నిత్య అన్నదాన కార్యక్రమాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది మూడు రోజుల పాటు చండీ యాగంలో సతీసమేతంగా ఆడే గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# రంగా రంగా వైభావంగా దుర్గదేవి పల్లకి ఊరేగింపు

నేరడిగొండ సెప్టెంబర్ 26(నిజం చెపుతాం) నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామంలో రంగరంగా వైభావంగా విధి విదిన దప్పు చప్పుళ్లతో భజనలతో బజాభజేంత్రిలతో మంగళ అరతులతో చిన్నలు పెద్దలు పల్లకి ఊరేగింపులో పాల్గొన్నారు ప్రతి సంవత్సరం గ్రామంలో దుర్గా దేవి నవరాత్రుల సందర్భంగా ఊరి మహిళలు ఉపవాసాలు ఉండి రోజు హారతి కార్యక్రమాలలో పాల్గొని నియమనిష్టలతో దుర్గాదేవి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు ఇట్టి కార్యక్రమంలో దుర్గాదేవి కమిటీ చైర్మన్ జి. సంతోష్. వైస్ చైర్మన్ ఆరేపల్లి రమణయ్య. క్యాషియార్ ఎగ్గిడి నారాయణ. భక్తులు ప్రభాకర్ గౌడ్ పోతగంటి బాపు. భూతి నారాయణ. బూరె రవి గౌడ్. అలా కంటి శీను. సార్ల హరీష్. దుర్గి పరమేశ్వర్ గౌడ్. క్తైరం కొండ లచ్చన్న. అలా కంటి సందీప్ పర్ల వంశీ.తదితరులు ఉన్నారు.





# తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 130వ జయంతి

నేరడిగొండ సెప్టెంబర్ 26(నిజం చెపుతాం ) నేరడిగొండ మండలంలోని తేజపూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా రజక సంఘం అధ్యక్షులు నేరెల్లి శేఖర్. మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం. పోరాడి తెలంగాణ తెగువ ను ప్రపంచానికి చాటి చెప్పి మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన దిరవనీత చాకలి ఐలమ్మ అని గుర్తుచేశారు ఐలమ్మ జయంతి కార్యక్రమంలో రజక సంఘ సభ్యులు అధ్యక్షులు నేరెల్లి శేఖర్, సిర్ర గంగయ్య జంగంపల్లి లచ్చయ్య సిర్ర అర్జున్ జంగంపల్లి రాజు సిరా దశరథ్ గ్రామస్తులు పెద్దలు చిన్నలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించారు

సెప్టెంబర్ 26,( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిదని జిల్లా స్థానిక అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిదని గుర్తు చేశారు. నాటి కాలంలోనే దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణా పోరాటాల చరిత్రలో ఒక గొప్ప అధ్యయనాన్ని లిఖించిందని తెలిపారు. వెట్టి చాకిరి నిర్మూలనకు పాటుపడిన గొప్ప మహిళ అని వివరించారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని



అకాంక్షించారు. చాకలి ఐలమ్మ లాంటి వీర వనితల చరిత్రను నేటి తరం ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు,రజక సంఘం అధ్యక్షులు సట్ల నర్సయ్య, శంకర్, సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లిగా చాకలి ఐలమ్మ ను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి..

**- చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా 2001లోనే వర్ణిస్తూ వారి చరిత్రను బుక్ రూపంలో రాసిన.. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ..**

**- ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు.డివిఎంసి మెంబర్ అదిలాబాద్.**

ఆదిలాబా సెప్టెంబర్ 26,(నిజం చెపుతాం) అదిలాబాద్ జిల్లా కేంద్రంలో రిమ్స్ ఎదురుట వారి జయంతి సందర్భంగా నివాళు లర్పిస్తూ ఆయన శుక్రవారం మాట్లాడడం జరిగింది.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, భూమికోసం, భుక్తి కోసం విముక్తి కోసం నిజాం రజాకార్లను విష్ణునూరు దొరలకు ఎదురోడి గడగడలాడించిన పోరాడి వీరమరణం పొందిన వీరనారి చాకలి ఐలమ్మ,కు ఇంత గొప్ప మహనీయురాలు చరిత్రను బయట తెలవకుండా గత ప్రభుత్వం అణిచివేసింది అవమానించింది, ఈ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా పదే పదే వేదికల మీద చాకలి ఐలమ్మ స్ఫూర్తి త్యాగం పోరాట పట్టిమాతోనే తెలంగాణ వచ్చిందని ఎన్నో సందర్భాలలో ప్రకటించారు, అవి ప్రకటనకే ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బాండ్ పై ప్రతిష్టించాలి, అలాగే పరిమితం



కాకుండ నిజమైన వారి పట్ల చిత్తశుద్ధి ఉంటె చాకలి తెలంగాణ తల్లిగా చాకలి ఐలమ్మను వెంటనే ప్రకటించాలి. అప్పుడే తెలంగాణకు సమస్త రజాక సమాజానికి గౌరవం గుర్తింపు దక్కినట్టు అని ఎమ్మార్పీఎస్ తరపున డిమాండ్ చేస్తున్నాం.. వారి ఆశయాల కోసం సమ సమాజం నిర్మాణం కోసం ఎమ్మార్పీఎస్ బాధ్యతయుతమైన పాత్రను వహిస్తుందని కోరుతూ ఈ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సందూరి వినయ్ సాగర్ , ఇండ్ల ఎల్లన్న, తాళ్లపల్లి పోచన్న, విలాస్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి

బోథ్ సెప్టెంబర్ 26(నిజం చెపుతాం) చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా విగ్రహానికి నివాళులర్పించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్వీరనారి చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా బోథ్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి చాకలి ఐలమ్మ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ బోథ్ మండల కేంద్రంలో గతంలో తాను మాట ఇచ్చిన ప్రకారంగా ధోభీ ఘాట్ నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరు చేశామని వెంటనే పనులు కూడా మొదలు పెట్టుకోవచ్చని అన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ గారని అన్నారు. అందరం ఏకమై చాకలి ఐలమ్మ ఆశయాలను సాదిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్



నారాయణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ స్వామి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్.ఎలుక రాజు, సుభాష్, శ్రీధర్ రెడ్డి, రమణ గౌడ్, ప్రశాంత్, ప్రవీణ్, బాపురెడ్డి, రూప్చంద్, రఫీ, శేమిందర్ తదితరులు ఉన్నారు

# గ్రామపంచాయతీని అభివృద్ధి చేయండి సార్

ఇచ్చోడ సెప్టెంబర్ 26,(నిజం చెపుతాం) ఇచ్చోడ మండల కేంద్రంలోని సాత్ నంబర్ గ్రామపంచాయతీ అభివృద్ధిలో వెనుక పడ్డది అని శుక్రవారం గ్రామస్తులు ఇక్కడ పంచాయతీ సెక్రెటరీ లేకపోవడం వల్లన ఇంచార్జ్ పంచాయతీ సెక్రెటరీ ఉన్నాడు కానీ నావల్ల అయ్యే పని నేను చేస్తాను అన్నట్టు వారు చెప్పడం జరిగింది. నా దగ్గర డబ్బులు లేవు డీజిల్




కి టాక్టర్ నడపాలంటే దాంట్లో డీజిల్ వేయడానికి డబ్బులు లేవని తెలిపారు . అదేవిధంగా 20 నెలల నుంచి కూడా డబ్బులు రావడం లేదని చెప్తున్నారు. కావున బయట వేసిన చెత్తంతా గ్రామస్తులే లేపుతున్నారు మల్టీపర్పస్లు కూడా పనిచేయడం లేదు మాకు జీతాలు ఇస్తలేరని మల్టీపర్పస్ పనిచేయడం లేదు ప్రభుత్వ నిర్లక్ష్యం వలన గ్రామస్తులు వాపోతున్నారు.

# చెక్కిన శిల్పాలుగా మార్చిన త్రిబుల్ ఐటీ ఉపాధ్యాయులు

సెప్టెంబర్ 26 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం ) శ్రమ చెక్కిన శిల్పాలు... ట్రిపులైటీ రత్నాలు. కష్టించేవాడి వెనుకే విజయలక్ష్మీ నడిచొస్తుందంటారు పెద్దలు. ఏ కష్టాన్నైనా ఇష్టంగా చేయడమే ట్రిపులైటీ విద్యార్థుల నైజం. దానికి తార్కాణంగా రెండు రోజుల క్రితం విడుదలైన గ్రూప్ -1 ఫలితాలలో ట్రిపులైటీ బాసర పూర్వ విద్యార్థులు జయకేతనాన్ని ఎగురవేసారు. ఇందులో 8 మంది డి.ఎస్.పి.లుగా ఎంపికయ్యారు. వారిలో బి08 బ్యాచుకు చెందిన ఎన్.స్వామి (సిద్ధిపేట), బి. అమరేందర్ (ఆదిలాబాదు), బి09 బ్యాచుకు చెందిన సి.హెచ్. ఆదికేశవరెడ్డి(హైదరాబాదు), ఎస్. సాయి చరణ్ (నల్లగొండ), బి11 బ్యాచుకు చెందిన జి. నిఖిల (నిజామాబాదు), సి. భవాని (నల్లగొండ), బి12 బ్యాచి విద్యార్థి ఎల్. శ్రీకాంత్ (సిద్ధిపేట), బి14 బ్యాచి విద్యార్థిని ఎం. కవిత (వనపర్తి) వీరు 8 మంది డి.ఎస్.పి.లుగా ఎంపికయ్యారు. వీరితో పాటు బి08 బ్యాచి విద్యార్థి డి. శ్రీరాం కుమార్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెంటుగా, బి09 విద్యార్థి వి. రాజశేఖర్ రెడ్డి(సూర్యాపేట) కమర్షియల్ ట్యాక్సు ఆఫీసరుగా, బి11 బ్యాచికి చెందిన ఎం.




సురేశ్(కరీం నగరు) మండల పరిషత్ డెవలప్మెంటు ఆఫీసరుగా, మరో విద్యార్థి వేంకటేస్ ఆడిట్ ఆఫీసరుగా ఎంపికయ్యారు. విద్యార్థుల ఘనవిజయానికి ఆర్జీయుకేటి ఉపకులపతి ప్రొ.ఏ. గోవర్ధన్, ఓఎస్డి ప్రొ. ఇ. మురళీ దర్శన్, ఇతర అధికారులు హర్షం వ్యక్తం చేసారు. విద్యార్థుల ఆభివృద్ధే ఆర్జీయుకేటి బాసర లక్ష్యమని, భవిష్యత్తులో అన్నారు.

# హైదరాబాదులో వంటి ఆపరేషన్లు నిర్మల్ లోనే స్వప్న హాస్పిటల్

సెప్టెంబర్ 26 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) గంజాల్ కి చెందిన ముత్యం అనే వ్యక్తి సెప్టెంబర్1 రోజున తీవ్రమైన తలనొప్పి, వాంతులు, మెదడు నరాలు లాగడం, తలతిప్పడం వంటి లక్షణాలతో నిర్మల్లోని ఒక న్యూరో హాస్పిటల్లో అడ్మిట్ అయి నాలుగు రోజుల తర్వాత అపస్మారక స్థితిలో పోవడం జరిగింది. ఎం ఆర్ ఐ బ్రెయిన్ తీయగా తీవ్ర రక్తస్రావము,మెదడువాపు ఉండడంతో అత్యవసర న్యూరో సర్జన్ కన్సల్టేషన్ కొరకు మన స్వప్న హాస్పిటల్ లో న్యూరో సర్జన్ డాక్టర్ సచిన్ బీదర్ ని సంప్రదించడం జరిగింది. డాక్టర్ పరీక్షించి ఎమర్జెన్సీ ఆపరేషన్ క్రానియోటోమీ చేయాలి అని పేషంట్ భార్య పిల్లలకు చెప్పడం, వారు ఒప్పుకోవడంతో మధ్య రాత్రి 12 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు శాస్త్ర చికిత్స నిర్వహించారు. ఆపరేషన్ అనంతరం అత్యంత క్రిటికల్ కండిషన్లో వెంటిలేటర్ సహాయంతో నాలుగు రోజులు చికిత్స అందించి ఐదవరోజు వెంటిలేటర్ ను తొలగించి నార్మల్ కండిషన్ కి తీసుకురావడం జరిగింది.ఇటువంటి క్రిటికల్ మెదడు ఆపరేషన్లు కేవలం హైదరాబాద్ వంటి నగరాల్లోనే చేస్తారు



కానీ ఇప్పుడు మన స్వప్న హాస్పిటల్ యజమాన్యం డాక్టర్లు ఎల్లప్పుడూ సేవే మార్గంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యంత క్లిష్టమైన మెదడు, కిడ్నీ, వెన్నుపూస , చిన్న పిల్లల ఆపరేషన్లు నిర్వహిస్తూ మన నిర్మల్ ప్రజల ఆధార అభిమానాలు పొందుతున్నారు. ఈ చికిత్సలో డాక్టర్. శశికాంత్ జనరల్ సర్జన్, డాక్టర్. సచిన్ బీరధర్ న్యూరో సర్జన్, డాక్టర్ రాహుల్ ఫిజీషియన్ క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ పాల్గొన్నారు.

# నిజాంసాగర్ ప్రాజెక్టును దర్శించిన బిజెపి పార్టీ పైడి ఎల్లారెడ్డి

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజాం న్యూస్ సెప్టెంబర్ 26నిజం సాగర్ మండలంలో నిజాంసాగర్ ప్రాజెక్టును దర్శించిన బిజెపి పార్టీ పైడి ఎల్లారెడ్డి శుక్రవారం రోజున నిజాంసాగర్ ప్రాజెక్టుకు వచ్చి పలువురు బిజెపి కార్యకర్తలతో అచ్చంపేట గెస్ట్ హౌస్ లో సమావేశం నిర్మించాడు బిజెపి కార్యకర్తలకు పలు సూచనలు చేశాడు మరియు ఈ సమావేశం కు బిజెపి పార్టీ కార్యకర్తలు పిట్లం



మండలం నిజాంసాగర్ మండలం మహమ్మద్ నగర్ మండలం 3 మండల కార్యకర్తలు పలు కీలక సూచనలు బిజెపి పార్టీ కార్యకర్తలకు చేశారు మరియు మహమ్మద్ నగర్ మండలం సీనియర్ నాయకులు నర్వ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు నరువ రాంప్రసాద్ పిట్లం సాకలి అశోక్ నర్సింగ్ రావు పల్లి గోవిందు రామ్ రెడ్డి వీరు పాల్గొన్నారు

# దుర్గాదేవి అవతారంలో దర్శనమిచ్చిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ అమ్మవారు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ సెప్టెంబర్ 26 ( నిజం చెపుతాం)ఉప్పల్ హెచ్ యం డీఏ లేఅవుట్ బగాయత్ నందు స్వయంభుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో ఇంచార్జ్ షామీర్పేట రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవి శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నయి ఐదవ రోజు శుక్రవారం సందర్భంగా అమ్మవారు భక్తులకు కాత్యాయని



అవతారంలో దర్శనమిచ్చన అమ్మవారు అమ్మవారి పూజ అనంతరం మహిళా భక్తులు ఘనంగా లలిత పారాయ%శీ% కుంకుమార్చనలు చేశారు భక్తులకు ఆలయ పూజారి శిర్వ సుమన్ శర్మ ఆశీర్వాదాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఆధ్వర్యంలో



ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు గోనె ప్రభాకర్ రెడ్డి బి సదానంద రెడ్డి మేకల సంవిత్ రెడ్డిఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కంచమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ శామీర్పేట వినోద్ రెడ్డి పొట్లూరు ఉపేందర్ బొమ్మల సుధాకర్ మరిపెడగ రమాకాంత్ రెడ్డి ఈగ సంతోష్ పూజల ప్రభాకర్ రెడ్డి గారి సంజీవరెడ్డి చింతల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 26( నిజం చెపుతాం)రజక సేవ సంఘం రామంతపూర్ వారి ఆధ్వర్యంలో నిజాం నిరంకుశ పాలనపై రజాకార్ల రాక్షసత్వంపై వెట్టి చాకిరి విముక్తి కోసం భూమి కోసం భుక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి నీ పురస్కరించుకొని రామంతపూర్ రజక సంఘం ఎదురుగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ముఖ్యఅతిథిగా రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి



వెంకట్రావు విచ్చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రామంతపూర్ రజక సేవా సంఘం అధ్యక్షులు దానయ్య బొడ్డుపల్లి రవి, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి జిత్తు, ట్రెజరర్ బొడ్డుపల్లి సత్యనారాయణ, కృష్ణ, శంకర్, ఆనంద్, ముత్యం, చిన్న శంకర్, భీమేష్, శ్రీను, లింగం, రాజేష్, బిక్షపతి, బాలరాజ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# బాలకృష్ణ ఏమైనా పుడింగి అనుకుంటున్నాడా?

టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణపై వైసీపీ సీనియర్ నేత, మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నిన్న ఏపీ అసెంబ్లీలో బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపిన నేపథ్యంలో, బొత్స ఘాటుగా స్పందించారు. బాలకృష్ణ ఏమైనా పుడింగి అనుకుంటున్నారా? అని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఏం చూసుకుని అంత అహంభావం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక మాజీ ముఖ్యమంత్రిని, ఒక అగ్ర కథానాయకుడిని ఉద్దేశించి సభలో ఆ విధంగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని బొత్స ప్రశ్నించారు. మెగాస్టార్ చిరంజీవిని అన్ని మాటలు అంటుంటే జనసేన పార్టీ ఎందుకు మౌనంగా ఉందని ఆయన నిలదీశారు.

## లక్ష్మీ అవతారంలో దుర్గామాతను దర్శించుకున్న భక్తులు.

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రశాంతినగర్ లోని దుర్గామాత అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు పాల్గొన్న మూర్గేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకోవడం విశేషం. నవరాత్రుల్లో ఈ రోజు నాలుగో రోజు కావడంతో అమ్మవారికి లక్ష్మీ అవతారంతో అలంకరించడం జరిగింది. మురుగేష్ మాట్లాడుతూ అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో , అష్ట ఐశ్వర్యాలతో అందర్నీ చల్లగా చూడు అని లక్ష్మీమాతను కోరుకొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూర్గేష్, దినేష్, మహేష్, సాయిరాజ్, మీనా కుటుంబ సభ్యులు, దీక్ష తీసుకున్న మతాలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## నల్లగండ్ల 2 టుబిహెచ్ కె కాలనీలోని16షాపుల వేలంపాట



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి మున్సిపాలిటి, నల్లగండ్ల 2 బిహెచ్కె కాలనిలోని షాపులను వేలం వేయట గురించి నల్లగాండ్ల టు బిహెచ్ కే కాలనీ లబ్ధిదారుల రెసిడెంట్స్ డిగ్నిటి హౌసింగ్ ప్లాట్ యజమానుల పరస్పర సహాయ సహకారాలు మెయింటెనెన్స్ సొసైటీ మాకు ప్రభుత్వము ద్వారా మంజూరు అయిన ఇల్లలలోని వారు అందరము కలిసి సొసైటీని ఏర్పాటు చేసుకున్నాము.దీనికోసం బ్యాంక్ ఖాతా , పాన్ కార్డు నంబర్ తెచ్చుకున్నాము 2 బిహెచ్ కె ఇంటి లబ్ధిదారుల నుండి ప్రతి నెల మెయింటెనెన్స్ వసూలు చేసి 216 ఇండ్లను మెయింటెనెన్స్ చేస్తున్నాము. శేరిలింగంపల్లి రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంవస్థలు) పోయిన నెల మా కాలనీ సందర్శించినపుడు 2 బిహెచ్కె కాలనీలో ఉన్న 16 షాపులను మా సొసైటీ తరపున వేలం వేసుకోమని చెబుతూ ఎమ్మార్వో, జిహెచ్ఎంసి మరియు మున్సిపల్ కమిషనర్ సహకారంతో ఈ వేలం పాట అక్రియను పూర్తి చేయమని చెప్పడం జరిగింది. కావున మా 2 బిహెచ్ కె కాలనీలోని 16 షాపులను వేలం వేయుటకు నిశ్చయించడం జరిగింది. కాలనీ కావున అందరూ 7/10/25 రోజున వేలం ప్రక్రియలో పాలుగోన్ని ఈ వేలం పక్రియను విజయవంతం చేయగలరని మా 2 బీహెచ్ కె సొసైటీ కి వేలం ప్రక్రియలో కాలనీవాసులు ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

## ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**- రజక సంఘం రాష్ట్ర నాయకుడు బొడ్డు శంకర్..**



మాడ్గుల సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం):భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి బొడ్డు శంకర్ అన్నారు.ఇర్విన్ లో శుక్రవారం రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బాంచన్ నీ కాళ్ళు మొక్కుతా అని బతుకుతున్న రోజుల్లో రజాకారులకు ఎదురు నిలిచి దొరల గుండెల్లో గుబులు లేపి దొరల గడీలను గడగడలాడించి భూస్వాముల గుండెల్లో సింహ స్వప్నమై పేదల గుండెల్లో పెన్నిధి అయి ప్రపంచానికి పోరాటపటిమ చూపిన తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మని అన్నారు.అణగారిన వర్గాల హక్కుల సాధనకు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో బహుజనులు ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బొడ్డు యాదయ్య,పగడాల దేవేందర్,పగడాల వెంకటేష్ పగడాల నరేష్,పగడాల బుచ్చయ్య,చెంగోలు వెంకటేష్, చెంగోలు నరేష్ బహుజన నాయకులు పబ్బు యాదయ్య గౌడ్,గాదెమోని దళపతి గౌడ్,కొప్పుల వెంకటయ్య గౌడ్,పాలకూర్ల శ్రీనివాస్ గౌడ్,దామర్ల అశోక్,పేర్ల హరీష్ రెడ్డి,సూదిని శ్రీకాంత్ రెడ్డి, పల్లెటి వెంకటయ్య,ఈసం తుప్పలయ్య గౌడ్,ఎరుకలి శివకుమార్ గౌడ్, కంచుకట్ల రాము,సలీం,కడారి కమలేష్ యాదవ్,మాడ్గుల కిరణ్,బాతుక రమేష్ యాదవ్,కొప్పుల శ్రీను గౌడ్,పగిడిమర్రి సత్యనారాయణ, సూదిని నర్సిరెడ్డి,సురిగి శివ గౌడ్, పాలకూర్ల సుధాకర్ గౌడ్,సురిగి శంకర్ గౌడ్,కడారి మధు యాదవ్,ఆనంద్,అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజాలు
## ర్వహించి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ తుల్జభవాని అమ్మవారి ఆలయం మరియు చందానగర్ లోని పలు అమ్మవారి మండపాలను దసరా నవరాత్రుల పర్వదిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి ప్రజలందరికీ సుఖశాంతులను ఆయురారోగ్యాలను అందించాలని వేడుకున్నట్లుగా తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానికంగా ఎంతో ప్రసిద్ధి చెందిన తుల్జాభవాని అమ్మవారి ఆలయ పునరుద్ధీకరణ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని అతి త్వరలో చేపట్టబోతున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, ప్రవీణ్, శ్రీనివాస్ యాదవ్, వార్డ్ మెంబర్ కవిత గోపాల్ కృష్ణ, వార్డ్ మెంబెర్ రాము, తుల్జభవాని టెంపుల్ ఈఓ సత్య చంద్ర రెడ్డి, పవన్ గుప్త, పాండు, స్లవీడీసీ రవి యాదవ్, కృష్ణ, నటరాజ్, కిరణ్ యాదవ్, శేఖర్, సంపత్, మల్లేష్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనాథ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## జిటో కనెక్ట్ 2025 కర్టెన్ రైజర్ హైదరాబాద్‌లో ఘనంగా



సోమాజిగూడ, సెప్టెంబర్ 26(నిజం చెప్తాం): జైన ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (%జీ×ఖూ%) హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో జిటో కనెక్ట్ 2025 అక్టోబర్ 3 నుంచి 5 వరకు హైటెక్స్, హెచ్ఐసీసీ వేదికలపై జరుగనుంది. “ది పవర్ ఆఫ్ వన్” అనే థీమ్‌తో జరిగే ఈ మూడు రోజుల మహోత్సవం వ్యాపారవేత్తలు, ఆధ్యాత్మిక గురువులు, రాజకీయ ప్రముఖులు, ఆర్థిక నిపుణులు, సినీ%-%క్రీడా రంగ ప్రముఖులను ఒకే వేదికపైకి తీసుకురానుంది. హైదరాబాద్‌లో జరిగిన ఉత్సాహభరిత కర్టెన్ రైజర్‌లో చైర్మన్ రోహిత్ కొఠారి, చీఫ్ సెక్రటరీ లలిత్ చోప్రా, కన్వీనర్ బి.ఎల్. భండారి, కో-కన్వీనర్ సుశీల్ సాంచెటి, డైరెక్టర్ గౌతమ్ సెహ్లోట్, ట్రెజరర్ విశాల్ ఆచాలియా తదితరులు పాల్గొని ఈవెంట్ లక్ష్యాలు, ఏర్పాట్ల వివరాలు వెల్లడించారు.జిటో కనెక్ట్ 2025 ప్రారంభోత్సవానికి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షత వహించనున్నారని తెలిపారు. వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ, యోగా గురు బాబా రాందేవ్, ఆధ్యాత్మిక గురువు కమలేష్ పటేల్, నటుడు బోమన్ ఇరానీ, క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్, ఆర్థిక నిపుణుడు మోతీలాల్ ఓస్వాల్, టెక్ దిగ్గజం జోహో స్థాపకుడు శ్రీధర్ వెంబు తదితరులు ఈవెంట్‌కు హాజరు కానున్నట్లు. ఈ మహాసభలో 600కి పైగా స్టాల్స్, 50కు పైగా స్పీకర్లు, దాదాపు 2 లక్షల మంది సందర్శకులు పాల్గొననున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బిల్డ్ మార్ట్, బిజినెస్ బే, ప్రాపర్టీ పావిలియన్, బ్రైడల్ స్టోరీ, లైఫ్‌స్టైల్ లేన్, %ూ× ు% స్టార్టప్ అరినా విభాగాలు ప్రధాన ఆకర్షణలుగా నిలుస్తాయి. అంతేకాక, సాయంత్రం జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో సంగీత మహర్షి శంకర్ మహదేవన్, ప్రముఖ సంగీత దర్శకుడు ప్రీతమ్, గేయరచయిత మనోజ్ ముంతాషిర్, కవి కుమార్ విశ్వాస్ ప్రదర్శనలు ఇవ్వనున్నారు. వ్యాపారం, జ్ఞానం, సంస్కృతికి కలయికగా నిలిచే జిటో కనెక్ట్ 2025, హైదరాబాద్ ప్రతిష్ఠను జాతీయ స్థాయిలో మరింత ఎత్తుకు తీసుకువెళ్లనుందని అన్నారు.

## ఎబివిపి విద్యార్థులను ఘనంగా సన్మానించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి





శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన ఎబివిపి విద్యార్థులను ఘనంగా సన్మానించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్గంగాధర్ రెడ్డి. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండా కమ్యూనిటీ హాల్ లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎన్ ఎస్ యు ఐ మరియు వామపక్ష విద్యార్థి సంఘాల విద్యార్థులపై విజయం సాధించిన ఎబివిపి విద్యార్థులను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎబీవీపీ జాతీయ సంస్థా కార్యదర్శి ఆషిష్ చౌహాన్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత కృషి చేయాలని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీ లో విజయం సాధించి విద్యార్థుల సమస్యలు తీర్చడం లో కీలకపాత్ర పోషించనున్న మీకందరికీ అభినందనలు అంటూ వారి విజయ కీర్తిని ప్రశంసించారు. ప్రెసిడెంట్‌గా శివ పాలేపు, వైస్ ప్రెసిడెంట్‌గా దేవేంద్ర, జనరల్ సెక్రటరీగా శృతి, జాయింట్ సెక్రటరీగా సౌరబ్ శుక్ల, స్పోర్ట్స్ సెక్రటరీ గా జ్వాల ప్రసాద్, కల్చరల్ సెక్రెటరీ గా వీనస్ విజయం సాధించారు. స్కూల్ స్థాయిలో కౌన్సిలర్లు, బోర్డు మెంబర్లలో విజయం సాధించి ఏబీవీపీ మెజారిటీ స్థానాల్లో క్లీన్ స్వీప్ చేసింది అన్ని పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులంతా ఏకతాటిగా నిలిచి గత ఆరు సంవత్సరాలుగా ఎన్ ఎస్ యు ఐ మరియు లెఫ్ట్ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పడిన స్టూడెంట్ యూనియన్ ఫెయిల్యూర్లను ఎండగడుతూ ఎబివిపి ని గెలిపించిన విద్యార్థులు. వామపక్ష విద్యార్థి సంఘాలు కూటమిగా ఏర్పడి కాంగ్రెస్ అనుబంద విద్యార్థి సంఘమైన ఎన్ ఎస్ యు ఐ తో చేతులు కలిపి ఏబీవీపీని ఓడించాలని అనేక కుట్రలకి ఈ విజయం చెంపపెట్టు లాంటిది. ఈ దేశంలోని యువతకి ఈ ఎన్నికల ద్వారా జాతీయవాదమే దేశానికి భద్రత అని మరొక్కసారి నిరూపించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు. వామపక్ష విద్యార్థి సంఘాలకు అడ్డాగా చెప్పుకునే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో భారీ మెజారిటీ మధ్యలో ఏబీవీపీ ప్యానెల్ విజయం సాధించడం చూస్తుంటే వామపక్ష విద్యార్థి సంఘాలకు, వామపక్ష భావజాలానికి ఈ దేశంలో నూకలు చెల్లాయానే విషయం ఈ విద్యార్థి సంఘ ఎన్నికల ద్వారా తేటతెల్లమవుతుంది. కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘమైన ఎన్ ఎస్ యు ఐ కి నోట కంటే తక్కువ ఓట్లు రావడం చూస్తుంటే కాంగ్రెస్ సిద్ధాంతానికి, వారు చేస్తున్న విషప్రచారానికి విద్యార్థులు క్యాంపస్ పరిసరాలలో కాంగ్రెస్ రాజకీయాలను తిప్పికొట్టినట్లు ఉంది.క్యాంపస్‌లో ప్రశాంత వాతావరణం ఏర్పాటు చేయడంలో, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ విషయంలో ఏబీవీపీ ముందుండి పోరాడిన తీరును మరియు నిరంతరం విద్యార్థుల సమస్యలపై స్పందిస్తూ ఉద్యమాల ద్వారా సమస్యల పరిష్కారానికి చేసిన కృషిని గుర్తించి విద్యార్థులు ఏబీవీపీకి పట్టం కట్టారు అని పేర్కొన్నారు మీకు ఏ అవసరం ఉన్నా మేము అండగా ఉంటామని భరోసానిచ్చాడు.ఎప్పుడైనా తనవద్దకు రావొచ్చని, అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు.అనంతరం ఏబీవీపీ నాయకులకు భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్,రంగారెడ్డి జిల్లా అర్బన్ వైస్ ప్రెసిడెంట్ మాదాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్, సేవ పక్షం కన్వీనర్ గంగల రాధాకృష్ణ యాదవ్,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకురాలు శ్రీమతి వరలక్ష్మి ధీరజ్ సీనియర్ నాయకులు శ్రీరాములు, తిరుపతి,ప్రసాద్, రంగస్వామి, రమేష్, నిఖిల్ యాదవ్,డివిజన్ నాయకులు, స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తి దాయకం

**-మారబోయిన అనిల్ కుమార్ యాదవ్.**





శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - తెలంగాణ రాష్ట్ర సాయుధ పోరాటంలో భూమి కోసం చేసిన పోరాట ఉద్యమకారిణి, నేటి తరం యువతకు పోరాట పటిమకు దిక్సూచి చూపించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా హాఫీజీపేట్ లోఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు . ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లంగర్ హౌస్ లో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ప్రతిష్ట..

గండిపేట, సెప్టెంబర్26 (నిజం చేపుతాం): వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా లంగర్ హౌస్ దోబీ ఘాట్‌లో రజక కులస్తులు ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా అఖిల భారత రజక సంఘం అధ్యక్షుడు మొగ్గాని కుమార్ మాట్లాడుతూ, ట్యాంక్‌బండ్‌పై ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేస్తామన్న హామీ సీఎం ఇంతవరకు నెరవేర్చలేదని గుర్తు చేశారు. అలాగే నగరంలోని అనేక దోబీ ఘాట్ స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయని, వాటిని రక్షించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లంగర్ హౌస్ మరియు గోల్కొండ రజకులు గీత, పవన్, రాకేష్, రాజేష్, పాండు, వెంకటేష్, చిట్టిబాబు, శ్రవణ్, సాయి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## అంబర్‌పేట డివిజన్ ఎ శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రత్యేక పూజలు



అంబర్పేట్: సెప్టెంబర్26( నిజం చెపుతాం )దేవి శరన్నవరాత్రుల సందర్భంగా అంబర్‌పేట డివిజన్‌లోని వివిధ బస్తీల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలలో గౌరవ ముఖ్య అతిథులుగా అంబర్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మరియు కార్పొరేటర్ శ్రీ ఇ. విజయ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.అమ్మవారి దర్శనం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆజాద్‌నగర్, ప్రేమ్‌నగర్, న్యూ ప్రేమ్‌నగర్, నరేంద్రనగర్, న్యూ పటేల్‌నగర్ ప్రాంతాల్లోని పలు మండపాల్లో రాజా రాజేశ్వరి దేవి అలంకరణలో ఉన్న అమ్మవార్లను దర్శించి, నిర్వాహకుల ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో:

- బిఆర్ఎస్ అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్ డివిజన్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్ నాయకులు లింగారావు, రాజేష్, నరేందర్ ముదిరాజ్, వరుణ్ నిర్వాహకులు మల్లేష్ యాదవ్, పాక నర్సింగ్, శ్రీకాంత్, సాయి, చిన్న, శ్రీను, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో మనం భారీ మెజార్టీతో గెలుపొందే అవకాశం

త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించే అవకాశాలున్నాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. అన్ని నివేదికలు పార్టీకి అనుకూలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్‌తో పాటు పలువురు నాయకులతో ఆయన సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉందని నివేదికలు సూచిస్తున్నాయని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో కిందిస్థాయి కార్యకర్తలను అప్రమత్తం చేసి, ఓటర్లలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమై ప్రజల విశ్వాసం కోల్పోయిందని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు జూబ్లీహిల్స్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలని ఆయన సూచించారు.

# స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు




**- పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారిణి ఆర్. రోహిణి, టీఎన్జీఓ నాయకులు...**

గండిపేట్, సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం): తెలంగాణ పాఠశాల విద్యాశాఖ కార్యాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల లో భాగంగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఎన్జీఓల సంఘం హైదరాబాద్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్, టీఎన్జీఓస్ స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, కార్యదర్శి ఎమ్. భాస్కర్, కోశాధికారి ఎస్.డి.ప్రేమ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ సభ్యుల ఆధ్వర్యంలో కాత్యాయని దేవి అలంకరణలో అమ్మవారి ఆరాధనోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీఓ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎస్.ఎమ్.హుస్సేనీ(ముజీబ్), జిల్లా విద్యాశాఖ అధికారిణి(డిఇఓ) ఆర్.రోహిణి తో పాటు పలువురు దేవి అమ్మవారికి ప్రత్యేక పూజల తో పాటు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతితో పాటు మానవ సంబంధాలను మరింత పెంపొందించి బలోపేతం చేయడంలో బతుకమ్మ పండుగ ఎంతగానో దోహద పడిందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాన్ని, మహిళల ఔన్నత్యాన్ని చాటే బతుకమ్మ సంబరాలను నేడు హైదరాబాద్ జిల్లా స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయప్రాంగణంలో ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ యూనియన్ కేంద్ర సంఘం కోశాధికారి సత్యనారాయణ గౌడ్, టీఎన్జీఓ యూనియన్ నగర అధ్యక్షుడు కె.శ్రీకాంత్, స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు, ఉద్యోగులు, మహిళామణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మండలంలో అభివృద్ధి పనుల శంకుస్థాపన

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి**



పాలేరు, నెలకొండపల్లి. సెప్టెంబర్ 26 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం అమ్మగూడెం గ్రామంలో నాలుగు కోట్ల రూపాయల తో చేపట్టిన బీటీ రహదారి నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి ని పరుగులు పెట్టిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో అమలు జరగడం లేదని ఆయన తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలిసి కట్టుగా పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవింద రావు, నంబూరి రామారావు, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, అడపాల రామారావు, రాయపూడి నవీన్, గుండా బ్రహ్మం, చిట్టెంచెట్టి వెంకటేష్, తేజావాత్ భాస్కర్ మరియు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటం మరువలేనిది

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..**



మాడ్గుల సెప్టెంబర్ 26(నిజం చెపుతాం):భావితరాలకు చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.శుక్రవారం మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామంలో ఆమె 130వ జయంతిని పురస్కరించుకొని రజక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దొరలకు వ్యతిరేకంగా చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. ఆమె చేసిన పోరాటం భావితరాలకు ఆదర్శమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి పగడాల రవి,రజక సంఘం అధ్యక్షులు కానుగుల పర్వతాలు,ఉపాధ్యక్షులు లక్ష్మయ్య,నాయకులు గౌని లాలయ్య గౌడ్, నారాయణ గౌడ్,%శ్రీ%హరి మోహన్ గౌడ్, వెంకటయ్య గౌడ్,గౌని నర్సింహా గౌడ్,శ్రీను,శివ,రవి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమెకు నివాళి అర్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడాలి గోవిందరావు,

**- నెలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నే పూసల సీతారాములు**



పాలేరు, నేలకొండపల్లి. సెప్టెంబర్ 26 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంనేలకొండపల్లి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ, ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడాలి గోవిందరావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు కలిసి మాట్లాడుతూ, నిజాం నవాబు పాలనలో బహుజనులు ఎదుర్కొన్న వివక్షను, మహిళలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రతిఘటించిన చైతన్యజ్యోతి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆమె పోరాటం కేవలం భూమి కోసం జరిపింది కాదని, ఆత్మగౌరవం కోసం, సమానత్వం కోసం అని వారు తెలిపారు. బానిసత్వానికి తలొగ్గకుండా సాగుచేసిన భూమిపై హక్కు సాధించాలనే సంకల్పంతో నాడు పేదలు, రైతులు, కూలీలను సంఘటితం చేసి ఐలమ్మ ముందుండి నడిపించి విజయం సాధించిందని వారు చెప్పారు. అటువంటి ఐలమ్మ జయంతిని జరుపుకోవడం తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తిని తిరిగి ప్రజల్లో నాటడమే అని వారు అన్నారు. ఐలమ్మ స్ఫూర్తి సామాజిక న్యాయం కోసం,భూహక్కుల కోసం, పోరాడే వారికి ప్రేరణనిస్తుందన్నారు. రైతాంగ పోరాటంలో ఐలమ్మ పాత్రను గుర్తించడం ద్వారా మహిళా నాయకత్వాన్ని, అణగారిన వర్గాల పోరాట గాథలను గౌరవించడం అవుతుందని వారు తెలిపారు.

# పీర్ల కొట్టం పునర్నిర్మాణ పనులు అడ్డుకోవడం సబబేనా?



మాడ్గుల సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం): మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో శాంతియుతమైన రాజకీయ కక్షలు లేని గ్రామంగా అందరి నోట్లో ఉన్న ఆ పల్లెను కొందరు స్వార్థ రాజకీయాల కోసం అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి గ్రామంలో శిథిలమైన పీర్ల కొట్టం నిర్మాణానికి గ్రామస్తుల తోడ్పాటుతో పునర్నిర్మాణం పనులు చేస్తుంటే పనులను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.అప్పారెడ్డిపల్లి గ్రామంలోని నడి బొడ్డులో పీర్ల కొట్టం ఉండగా అది శిథిలావస్థలో ఉన్న నేపథ్యంలో గత ఐదు సంవత్సరాల నుంచి ఆ స్థలంలో దివంగత హుస్సేన్,అతని కుమారుడు పాష తో పాటు గ్రామస్తులు అందరూ పీర్ల పండుగను ఘనంగా తాత్కాలికంగా ఏర్పాటు చేసిన తడకల షెడ్డులో పీర్లను నిలబెట్టి పీర్ల పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఇటీవల గ్రామస్తుల తోడ్పాటుతో చందాలు సేకరించిన పాషా పురాతన పీర్ల కొట్టం స్థలంలో దర్గా నిర్మాణానికి శుక్రవారం నిర్మాణం పనులు చేపడుతుండగా ఎవరో ఇచ్చిన ఫిర్యాదుకు పోలీసులు వచ్చి నిర్మాణం పనులు ఆపివేయడం పట్ల ప్రశాంత పల్లెలో చిచ్చుపెట్టే వారికి సహకారం ఇస్తారా అని గ్రామస్తులు విమర్శలు గుప్పిస్తున్నారు. దర్గా నిర్మాణాన్ని అడ్డుకోవడంపై పాషా, యాదయ్య, చంద్రయ్య, సైదులు తదితరహో గ్రామస్తులు మాట్లాడుతూ అధికారులు నిజా నిజాలను తెలుసుకొని దర్గా నిర్మాణానికి పూర్తి సహకారం అందించాలని కోరారు.

# ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలు.

**- ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే తెల్లం..**



భద్రాచలంసెప్టెంబర్ 26,(నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:శ్రీ దేవి శరన్నవత్రుల సందర్భంగా భద్రాచలం భగవాన్ దాస్ కాలనీ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిధిగా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మ, భద్రాచలం తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఆర్ ఐ బుద్ధ నరసింహారావు పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం 11:30 నుండి ప్రారంభం అయిన ముగ్గుల పోటీలకు భద్రాచలంలో వివిధ ప్రాంతాల నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొదటి బహుమతి బి రాజేశ్వరి, రెండవ బహుమతి బి వాణి, మూడో బహుమతి ప్రియ, నాలుగో బహుమతి వశం హరిప్రియ, ఐదవ బహుమతి హానిష గెలుపొందారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ మహిళలు ఎంతో ఉత్సాహంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్నారని , అమ్మ వారి ఆశీస్సులతో సంతోషంగా ఉండాలని అన్నారు.ఈ పోటీలలో గెలుపొందిన వారికీ బహుమతులు అందించిన దాత సమ్మక్క సారక్క దేవుడమ్మ తూరుబాక కి కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూక్యా రంగా, ముగడ హరినాథ్, ఎస్కే సిరాజ్, ప్రియ, సాయి కౌశిక్, గణేష్, వినీత్, నాగేశ్వర రావు, సుదర్శన్, రామాచారి, సున్నం భూలక్ష్మి, తెల్లం సునీత, స్వరూప, సుశీల, లీలావతి, ప్రియాంక, రమణమ్మ, క్రిష్ణ ప్రియ,కైక, కుమారి,అనిత, ఉష, వాణి, రమణ, కమల, యశోద, మీనా, మహేష్, సంతోష్, హరికృష్ణ, గోపాల కృష్ణ, లత, రమ్య, జయ, మని, భక్తులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ముదిగొండ పిహెచ్సీలో ప్రత్యేక దంత వైద్య శిబిరం



పాలేరు, ముదిగొండ. సెప్టెంబర్ 26 ( నిజం చెపుతాం న్యూస్ )ముదిగొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రత్యేక దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దంత వైద్య నిపుణులు డాక్టర్ అశోక్ కుమార్ సి యచ్ సి నెలకొండపల్లి రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులు తగు చూచనలు అందజేశారు. అలాగే దంత సమస్యలపై అవగాహన కల్పిస్తూ తగిన సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ అంకం అరుణదేవి, ఆయుష్ హోమియో వైద్యాధికారి నస్రీన్ జహాన్, సిఎచ్ఓ మధుసుధణరావు, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు, సూపర్వైజర్లు లత, పద్మావతి, స్టాఫ్ నర్సులు కుమారి, శారద తదితరులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు దంత వైద్య ఆరోగ్యంపై సేవలు అందించడంలో ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని వైద్యులు పేర్కొన్నారు.

# జగదీష్ కాలనీలో దసరా కుంకుమ పూజ ఘనంగా నిర్వహించబడింది

భద్రాచలం సెప్టెంబర్ 26(నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:శ్రీదేవి శరన్నవరాత్రులు సందర్భంగా భద్రాచలంజగదీష్ కాలనీ చిన్న బాలల యూత్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మహిళల చేత కుంకుమ పూజ ఘనంగా నిర్వహించబడింది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని, భక్తి మరియు శ్రద్ధతో పూజ నిర్వర్తించారు.కుంకుమ పూజ కార్యక్రమం నగరంలోని ఇతర దసరా కార్యక్రమాలకు కూడా ప్రేరణగా నిలిచింది.కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యులు, సాంబశివరావు, ప్రసాద్, రమేష్ బాబు, వెంకన్న శివరామకృష్ణ, సాయి, రాజేష్, శేషు, నిర్మల, మనీ, సాయికుమారి, శిరీష, దుర్గా నాగరత్నం, మంగతాయారు, సుమలత పద్మ, లక్ష్మి, గౌతమి, మహిళలు అధిక సంఖ్యలో భక్తులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# ఎన్ ఎన్ ఎస్ వాలంటీర్ల సేవలు అమోఘం

**- ఎన్ ఎస్ ఎస్ ముగింపు సమావేశంలో పాల్గొన్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ స్టేట్ కోఆర్డినేటర్ చైతన్య కిషోర్**



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 26 నిజం చెబుతాం న్యూస్, తిరుమలాయపాలెం మండల పరిధిలోని వెదుళ్ళ చెరువు గ్రామంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధ్యాపక బృందం ఏడు రోజుల శీతాకాల ఎన్ ఎన్ ఎస్ ప్రత్యేక శిబిరం నిర్వహించడం వారి సేవలు గ్రామానికి ఎంతో ఉపయోగపడ్డాయని ఆర్ట్ ఆఫ్ లివింగ్ స్టేట్ కోఆర్డినేటర్ చైతన్య కిషోర్ ఆశాభావం వ్యక్తం చేశారు చివర రోజు శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల పిండిప్రోలు బృందం ముగింపు కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించబడినది. ఈ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ట్ ఆఫ్ లివింగ్ స్టేట్ కోఆర్డినేటర్ చైతన్య కిషోర్ తనతో వాలంటీర్లను కూడా ఆటపాటలతో ఉత్సాహపరిచారు అతిథులు వాలంటీర్లు ఈ వారం గ్రామంలో చేసిన సేవలను అభినందించారు. గ్రామస్తులు కూడా ఈ విషయంలో వాలంటీర్లకు తమ సహకారాన్ని వాలంటీర్ల కృషిని వివరించారు .ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా అతిథులు డిపిఓ ఎన్. శ్రీనివాసరావు గ్రామ పెద్దలు కమతం బాబు, నేరేడు సత్యం, కాంపాటి శ్రీను తదితరులు కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రగతి కాలేజీ విద్యార్థినికి ఎంబిబిఎస్ సీటు.

**- అభినందించిన ప్రగతి కాలేజీ జిల్లా ఇన్చార్జి రాగా వెంకట్,**

**- మణుగూరు, అశ్వాపురం ఏరియా ఏవో దొడ్డ రమేష్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు: సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సాయి నగర్ కి చెందినమంచర్ల రంజిత్ బాబు కుమార్తె హనిస్క రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ నోవా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కాలేజీలో మణుగూరు సాయి నగర్ కి చెందిన మంచర్ల రంజిత్ బాబు కుమార్తె హనిస్క మొదటి ప్రయత్నంలోనే ఎంబిబిఎస్ సీటు సాధించినందున గురువారం ప్రగతి కళాశాల ఏవో దొడ్డ రమేష్, జిల్లా ఇన్చార్జి రాగ వెంకట్ శాలువా తో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంత విద్యార్థిని ఎంబిబిఎస్ సీటు సాధించడం గర్వకారణం అని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు అనంతరం విద్యార్థిని తల్లిదండ్రులు ప్రగతి కాలేజీ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి కి, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**- రజక కుటుంబాల ఐక్యవేదిక సభ్యులు**
**- చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సత్యనారాయణబీ మణుగూరు: సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక ఐక్యవేదిక సభ్యులు, రజక సంఘ సోదరులు భారీగా తరలివచ్చి ఐలమ్మ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు బైకు ర్యాలీ నిర్వహించారు.హనుమాన్ టెంపుల్ నుండి ప్రారంభమైన ఈ బైకు ర్యాలీ అంబేద్కర్ సెంటర్ మీదుగా, బస్టాండ్ మీదుగా, బొంబాయి సెంటర్ చేరుకుని మళ్లీ హనుమాన్ టెంపుల్ వద్ద ఐలమ్మ తల్లి విగ్రహం వరకు కొనసాగింది. ర్యాలీ సమయంలో "ఐలమ్మ తల్లి జయహో", "రజకుల గర్వకారణం చాకలి ఐలమ్మ" అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పున్నం బిక్షపతి మాట్లాడుతూ %-% "చాకలి ఐలమ్మ తెలుగు రాష్ట్రాల చరిత్రలోనే కాక, దేశ చరిత్రలో కూడా ప్రత్యేక స్థానం సంపాదించుకున్న స్ఫూర్తిదాయక మహిళ. భూస్వాముల అన్యాయానికి భయపడకుండా ఎదురొడ్డి, రైతాంగ పోరాటంలో త్యాగం చేసిన ఆమె ధైర్యసాహసం ప్రతి ఒక్కరికీ ఆదర్శం. ఐలమ్మ తల్లి చూపిన మార్గంలోనే నేటి తరం ముందుకు సాగాలి. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం ఎప్పటికీ చిరస్మరణీయమే" అని పేర్కొన్నారు.రజక సంఘ నాయకులు మాట్లాడుతూ %-% "ఐలమ్మ తల్లి పోరాట చరిత్రను తరతరాలకు చేరవేయడం మనందరి బాధ్యత. రజకుల సమాజానికి, కూలీల వర్గానికి ఐలమ్మ తల్లి గర్వకారణం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ పెద్దలు, యువత, స్థానిక నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐకమత్యాన్ని చాటారు ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు అక్కినపల్లి సత్యనారాయణ ముజాకర్ వీరయ్య దుగ్గీ బ్రహ్మ తేజ పొడుపుగంటి సాంబ పొన్నం కనకయ్య రాపర్తి శ్రీహరి పొనుగంటి కృష్ణ పున్నం బిక్షపతి సట్టు యాకయ్య అప్పయ్య వెంకట స్వాములు సాయి శ్రీను అక్కినపల్లి వెంకటేశ్వర్లు గంగాధర్ ముత్తయ్య సునీల్ శంకర్ సత్యనారాయణ డ్రై క్లీనింగ్ శీను చామంతుల కృష్ణ పగిండ్ల బ్రదర్స్ వెంకన్న. వెంకటేశ్వర్లు ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ రామ్మూర్తి సూర్య రిపోర్టర్ కృష్ణ చాపల మార్కెట్ యూత్ మరియు అశోక్ నగర్ యూత్ రాజీవ్ గాంధీ యూత్ పివి కాలనీ మరియు యూత్ సభ్యులు పెద్దలు రజక కుటుంబ సభ్యులు ఐక్యవేదిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య నగర్‌లో ఘనంగా కుంకుమ పూజ

**- సుందరయ్య నగర్ కనకదుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు: సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలోని సుందరయ్య నగర్‌లో కనకదుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమం ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్థానికంగా ఏర్పాటైన ఆలయంలో శుక్రవారం ఉదయం నుంచి ప్రారంభమైన ఈ పూజా కార్యక్రమం మహిళలతో నిండిపోగా, వాతావరణం అంతా శోభాయమానంగా మారింది.ఈ సందర్భంగా ప్రధాన పూజారి ప్రదీప్ శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కనకదుర్గమ్మ అనుగ్రహం పొందిన ప్రతి మహిళా కుటుంబం సుఖసంతోషాలతో నిండిపోవాలని, ఆ అమ్మవారి దయ కరుణలు ఎల్లప్పుడూ భక్తులపై కురవాలని ఆకాంక్షించారు. కుంకుమ పూజలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళలు అమ్మవారికి దీపారాధనలు చేస్తూ, పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారి మూర్తిని దర్శించుకుని తిలకించి ప్రసాదం స్వీకరించారు. ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేసిన ఈ పూజలో చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. కనకదుర్గ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి ఏటా దసరా నవరాత్రుల సందర్భంగా ఈ కుంకుమ పూజను ఘనంగా నిర్వహిస్తున్నామని, భక్తుల ఆదరణతో మరింత వైభవంగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. అలాగే సమాజంలోని సాంప్రదాయ విలువలు కొనసాగించడానికి ఇలాంటి పూజలు కీలక పాత్ర పోషిస్తాయని, భక్తుల భాగస్వామ్యం మరింత ఉత్సాహాన్ని అందిస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు తమ ఇంటికి, కుటుంబానికి, పిల్లల భవిష్యత్తుకు కోసం మంచి జరగాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల నినాదాలతో మార్మోగిపోయింది. సుందరయ్య నగర్‌లో నిర్వహించిన కనకదుర్గ కుంకుమ పూజ మహిళల భక్తిశ్రద్ధలతో, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య నగర్ మహిళలు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో ఏసీబీ దాడులు కలకలం

**- ఏసీబీ వలలో మణుగూరు ఎస్సై రంజిత్**









భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు : సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో ఏసీబీ అధికారులు లంచం తీసుకుంటూ ఓ పోలీస్ అధికారి ఎస్సైని పట్టుకోవడంతో కలకలం రేగింది. వివరాల్లోకి వెళ్తే ం మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై బత్తిన రంజిత్, ఒక కేసులో స్టేషన్ బెయిల్ మంజూరు చేయడానికి రూ.40 వేల లంచం బాధితుడి వద్ద నుండి డిమాండ్ చేసినట్లు సమాచారం. బాధితుడు ఈ విషయాన్ని ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో, అధికారులు ముందస్తు ఉచ్చుపన్నారు.ఫిర్యాదు ఆధారంగా బాధితుడు మరియు ఎస్సై రంజిత్ మధ్య జరిగిన ఫోన్ సంభాషణను రికార్డు చేసిన ఏసీబీ, ఆధారాలు సేకరించి, మణుగూరులో లంచం తీసుకుంటున్న సమయంలో రంజిత్‌ను పట్టుకున్నారు. ఈ ఆపరేషన్‌లో ఖమ్మం ఇన్‌ఛార్జ్ ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్ పర్యవేక్షణలో, ఏసీబీ సీఐలు శేఖర్, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎస్సై రంజిత్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు.ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీస్ అధికారులు లంచాలకు పాల్పడటం దారుణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకపై ఇటువంటి అవినీతి చర్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# "యూనిటీ"డాక్యుమెంట్రీ ఫిల్మ్ ను ఆవిష్కరించిన గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ

**- కొండ లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రపై డాక్యుమెంట్రీ చిత్రం**
**- చిత్ర దర్శకులు బడుగు విజయకుమార్,నిర్మాత చిరందాసు ధనుంజయ**




చౌటుప్పల్,సెప్టెంబర్26 ( నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపాలిటీ పద్మశాలి వంశానికి చెందిన తిరందాస్ ధనుంజయ తెలంగాణ ఉద్యమానికి ఊతమిచ్చి,గల్లీ నుంచి డిల్లీ వరకు పోరాటం చేసి తెలంగాణ బాపూజీగా గుర్తింపు తెచ్చుకున్న కొండా లక్ష్మణ్ బాపూజీపై బడుగు విజయ్ కుమార్ దర్శకత్వంలో చిరందాసు ధనుంజయ నిర్మించిన "యూనిటీ"డాక్యుమెంట్రీ ఫిల్మ్ ను ప్రఖ్యాత గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆవిష్కరించారు.సెప్టెంబర్ 27 కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ప్రముఖ రచయిత మసన చెన్నప్ప తో కలిసి అశోక్ తేజ "యూనిటీ" డాక్యుమెంట్రీ ఫిల్మ్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న అశోక్ తేజ, బాపూజీ జీవన ప్రవాహాన్ని ఎంతో భావోద్వేగంగా చిత్రీకరించిన దర్శక నిర్మాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. "యూనిటీ" డాక్యుమెంట్రీ ఫిల్మ్ ను విడుదల చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్న సుద్దాల అశోక్ తేజ.... తెలంగాణ ధ్వజస్తంభాలను భావితరాలు గుర్తుంచుకునేలా యూనిటీ ఉందన్నారు. ప్రేక్షకులంతా ఉచితంగా యూట్యూబ్ లో తప్పకుండా చూడాలని అశోక్ తేజ విజ్ఞప్తి చేశారు.ఈ చిత్రంలో మాస్టర్ భాను,మైమ్ మధు కీలక పాత్రల్లో నటించారు.26 వ తేది శనివారం రోజు నుండి యూ టూబ్ ద్వారా ఉచితంగా ప్రజలు వీక్షించుటకు అందుబాటులో ఉండగలదని తెలిపారు.

# చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలు, నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి





**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం హనుమాన్ టెంపుల్ క్రాస్ రోడ్ నందు గల తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో శుక్రవారం పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ జయంతి నేడు. ఆమె జయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నాము. ఆనాడు చాకలి ఐలమ్మ చూపిన తెగువ, ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తిని నెమరువేసుకుంటున్నారు.తెలంగాణ సాయుధ పోరాటంతో తనదైన శైలిలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రాష్ట్రమంతా వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర సర్కారు అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఆమె పోరాటపటిమను తెలంగాణ సమాజం నెమరువేసుకుంటోంది. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆమె త్యాగాలను, పోరాటస్ఫూర్తిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్,టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మహిళా అధ్యక్షురాలు సౌజన్య, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు,కాటేబోయిన నాగేశ్వరరావు,14 టైర్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మండల ముఖ్య నాయకులురజక కుటుంబ ఐక్యవేదిక సభ్యులు ఉమామహేశ్వరరావు అక్కినపల్లి సత్యనారాయణ ముజాకర్ వీరయ్య దుగ్గీ బ్రహ్మ తేజ పొడుపుగంటి సాంబ పొన్నం కనకయ్య రాపర్తి శ్రీహరి పొనుగంటి కృష్ణ పున్నం బిక్షపతి సట్టు యాకయ్య అప్పయ్య వెంకట స్వాములు సాయి శ్రీను అక్కినపల్లి వెంకటేశ్వర్లు గంగాధర్ ముత్తయ్య సునీల్ శంకర్ సత్యనారాయణ డ్రై క్లీనింగ్ శీను చామంతుల కృష్ణ పగిండ్ల బ్రదర్స్ వెంకన్న. వెంకటేశ్వర్లు ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ రామ్మూర్తి సూర్య రిపోర్టర్ కృష్ణ చాపల మార్కెట్ యూత్ మరియు అశోక్ నగర్ యూత్ రాజీవ్ గాంధీ యూత్ పివి కాలనీ మరియు యూత్ సభ్యులు పెద్దలు రజక కుటుంబ సభ్యులు ఐక్యవేదిక సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ తెలంగాణ,సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక..





**- చౌటుప్పల్ తహసిల్దార్ వీరాభాయ్**

చౌటుప్పల్,సెప్టెంబర్26 (నిజంచెపుతాం):బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అని చౌటుప్పల్ తహసిల్దార్ వీరాభాయ్ అన్నారు.శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఉన్న గాంధీ పార్క్ వద్ద ఉన్న ప్రతిభ ఒకేషనల్,శ్రీ మేధ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తహసిల్దార్ ముఖ్య అతిథిగా పాల్గొని,మాట్లాడుతూ.... బతుకమ్మ పండుగను తెలంగాణ ఆడపడుచులు ఘనంగా జరుపుకుంటారని అన్నారు. తెలంగాణ ఆడపడుచులు తొమ్మిది రోజులపాటు పూలతో గౌరీదేవిని పూజిస్తారని,మహాలయ అమావాస్యనాడు ఎంగిలిపూల బతుకమ్మ ప్రారంభమై,చివరి రోజు సద్దుల బతుకమ్మగా ముగుస్తుందని తెలిపారు.విద్యార్థినిలు,మహిళా ఉపాధ్యాయులు సాంప్రదాయ వస్త్రాదరణతో,పూలతో అలంకరించుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.రంగురంగుల బతుకమ్మలతో పాటలు పాడుతూ,నృత్యాలు చేశారు.బతుకమ్మ పండుగ పర్యావరణాన్ని ఆదరించే ఆచారానికి ప్రతీక అని పేర్కొన్నారు.చెడు పై విజయం సాధించిన పండుగ విజయదశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపాల్ లు సిలివేరు శ్రీనివాస్, లింగారెడ్డి, అధ్యాపకులు బాలకృష్ణ,రాజేష్,లింగస్వామి,నవ్య,రజిత,వి.జ్యోతి, భాగ్యలక్ష్మి,ఎల్.జ్యోతి,ప్రత్యూష,రాజశేఖర్ రెడ్డి,జంగారెడ్డి, బొడ్డుపల్లి రాజు,రాణి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు దసరా కానుక




ఇల్లంతకుంట సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ గొడిశెల జితెందర్ గౌడ్ గ్రామ పంచాయితి కార్మికులకు ఒక్కొకరికి 1000/- చొప్పున 7000/- రూపాయలు పంపిణీ చేశారు అనంతరం జితెందర్ గౌడ్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు చిత్తశుద్ధితో తమ బాధ్యతలను నిర్వహిస్తున్నారని ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించడం ఎంతో గొప్ప విషయమని వారి సేవలకు గాను నా వంతు సహాయంగా కొంత నగదు ను అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు.వారికి ఎల్లప్పుడు అందుబాటలో ఉంటూ అన్ని రకాలుగా సహయ సహకారాలు అందిస్తానని అన్నారు.

# ఘనముగా చాకలి ఐలమ్మ జయంతి




**- చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్**

చింతపల్లి సెప్టెంబర్ 26, నిజంచెపుతాం:దేవరకొండ డివిజన్ చింతపల్లి మండల కేంద్రములో నేడు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా చింతపల్లి మండలంలోని గడియ గౌరారం గ్రామంలో చాకలి ఐలమ్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి సేవలను కొనియాడిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి ఆదికారి సుజాత, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, అధికారులు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





## - భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేసిన ఎమ్మెల్యే

చౌటుప్పల్,సెప్టెంబర్26(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి స్థానిక హనుమాన్ నగర్ లో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారు వద్ద శుక్రవారం ముఖ్య అతిథిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మరియు స్థానిక 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ కాంశెట్టి శైలజ-భాస్కర్ గుప్తాలు అమ్మవారి వద్ద ఘనంగా పూజలు జరిపారు.అనంతరము భక్తులకు అన్న ప్రసాదము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. హనుమాన్ నగర్ లో ఇంత పెద్దగా అమ్మవారు ఉత్సవాలు చేయడం ఎంతో అభినందించాల్సిన విషయం అన్నారు.అలాగే అన్ని దానాల కెల్లా అన్నదానం మిన్న అన్నారు. అన్నదాతలను కామిశెట్టి భాస్కర్ శైలజ దంపతులను సన్మానించి, అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,మోగుదాల రమేష్ గౌడ్,బత్తుల విప్లవ కుమార్ గౌడ్,బొంగు జంగయ్య గౌడ్,కాసోజు గోవర్ధన చారి,భీమిలి మోహన్ రెడ్డి,గుర్రం వెంకటేశం,హనుమాన్ యూత్ అధ్యక్షులు కడప అమర్,కాసోజు మధు,శ్యామల సత్యనారాయణ,ఉడుత శ్రీశైలం, శ్రీకాంత్,సోను నాయక్,వరుసు రాజు లింగాచారి,ఎల్లయ్య,సప్పిడి శ్రీనివాస్ రెడ్డి,పాపిరెడ్డి మరియు విగ్రహ దాతలు కాసోజు హరిత శివ కుమార్ చారి మహిళా భక్తులు మేఘన,ఇందిర,మంగ,వాణి,నవ్య, హరిత,పబ్బు ధనమ్మ,లిల్లీ తదితరులు పాల్గొన్నారు.

# రెండు రైతూ సేవ కేంద్రాల కు 12 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా

నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి,సెప్టెంబర్ 26 : మండలంలో రెండు రైతు సేవ కేంద్రాలైన సంకాడ, పెదవలసలోని 12 మెట్రిక్ టన్నుల యూరియా తరలించడం జరిగిందని గూడెం కొత్తవీధి మండల వ్యవసాయ అధికారి డి.గిరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో శనివారం నుండి రైతులకు యూరియా పంపిణీ జరుగుతుందని ఆయన అన్నారు. ఇతర రైతు సేవ కేంద్రాలకు మరో 20 మెట్రిక్ టన్నుల యూరియా రాబోతుందని రైతులందరూ యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరంలేదని మండల వ్యవసాయ అధికారి మండల రైతులకు తెలియజేశారు.



# దేవరాపల్లి అసరాడ బీటీ రోడ్డు సీలేరీలో పోస్ట్ మార్టమ్ రూమ్ ఏర్పాటు చేయండి:ఆదివాసీ పార్టీ,ఆదివాసీ జేఏసి

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా సెప్టెంబర్ 26 దేవరాపల్లి అసరాడ బిటీ రోడ్డు మరమత్తులు చేయించాలని,సీలేరులో పోస్ట్ మార్టమ్ రూమ్ ఏర్పాటు చేయాలని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఆంధ్ర ప్రదేశ్ జిల్లా చైర్మన్ రామారావుదొర పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తిరమణి శ్రీ పూజాని,అసిస్టెంట్ కలెక్టర్ కనలా చిరంజీవి నాగ వెంకట సాహిత్ ని కలిసి వినతి పత్రాన్ని ఇచ్చారు.జికె వీధి మండలం దేవరాపల్లి పంచాయతీ దేవరాపల్లి గ్రామం నుండి అసరాడ గ్రామం వరకు గత 15 సంవత్సరాల క్రితం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేసిన బిటి రోడ్డు (తారు రోడ్డు)పూర్తిగా చిదిలమై పోయిందని,ఆ రోడ్డు మీదుగా దేవరాపల్లి,లక్కవరపుపేట పంచాయతీ ప్రజలు నిత్యం ప్రయాణం చేస్తున్నారధి.చిదిలమైన రోడ్డు కారణంగా ఆ రెండు పంచాయతీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, రోడ్డు మరమత్తులు(పేచ్ వర్క్)చేయించగలరని కోరారు.అసిస్టెంట్ కలెక్టర్ ని కలిసి మండలం లో గల సీలేరు, దారకొండ ప్రాంతానికి
70 కిలోమీటర్లు దూరంలో ఉన్న చింతపల్లిలో పోస్టుమార్టం రూమ్ ఉండడంవల్ల సీలేరు సమీపంలో ఉన్న 6 పంచాయతీలు ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.సీలేరు, దారకొండ ప్రాంతంలో యాక్సిడెంట్ల వల్ల గాని ప్రమాదవశాత్తు గాని, ఎవరైనా



ఆత్మహత్యలు చేసుకొని మరణించినా కాని పోస్టుమార్టం చేయించుకోవాలంటే సుమారుగా రెండు, మూడు రోజులు టైం పడుతుంది. దీనివల్ల సంబంధించిన కుటుంబాలు మానశికంగా, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు.అలాగే బోగస్ కుల ధృవీకరణ పత్రాలు పొందిన వారిపైన కూడా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జేఏసి ఇంటలెక్సవల్ మెంబర్ నర్సి పాపారావు,గిరిజన విద్యార్థి సంఘం నాయకులు బాబి,మాదవరావు,అనిల్,శంకర్,రవి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం)శుక్రవారం పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించారు. శ్రీరంగపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వహీద్ తల్లి గారు మెహ్రూన్ భీ మృత్తి చెందిందన్న విషయం తెలుసుకున్న గౌరవ ఎమ్మెల్యే శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారుమెహ్రూన్ బీ మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.రాజపేట....లోవనపర్తి మండలం రాజపేట పెద్దతండకు చెందిన హన్యా నాయక్ మృతి చెందారని తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వయసు పైబడిన పెద్దాయన అనారోగ్యంతో మృతి చెందారని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కు వివరించారు.మృతుడు హన్య నాయక్ మృతదేహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జగత్పల్లి పెద్దమందడి మండలం జగత్పల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ దేవమ్మ గారు మృతి చెందారని తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామంలోని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష్మీదేవి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆమె మృత మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.వనపర్తి పట్టణంలో వనపర్తి పట్టణంలోని కేడిఆర్ కు చెందిన నందిమల్ల శ్రీనివాసులు మృతి చెందాడంతో శుక్రవారం శాసనసభ్యులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాల విషయం నివాళులు అర్పించారు.వనపర్తి పట్టణం 6వ వార్డు లో వనపర్తి పట్టణం 6వ వార్డుకు పుట్ట ఆంజనేయులు సతీమణి పుట్ట వరలక్ష్మి మృతి చెందడంతో విషయం తెలుసుకున్న శాసనసభ్యులు వారి నివాసం వద్దకు చేరుకొని వరలక్ష్మి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, శ్రీరంగపురం మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. సెప్టెంబర్ 26..నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం పట్టణం స్థానిక కృత్తివెంటి పేర్రాజు పంతులు జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి సీనియర్ నేత వాసంశెట్టి సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్, మునిసిపల్ కమిషనర్ కె.ఆర్.ఆర్ రాజు, జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారపరెడ్డి బలరాం కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసంసెట్టి సత్యం మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. క్రీడా



ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచవలసిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. మోడరన్ కళాశాల విద్యార్థులు కూడా ఈ శ్రమదానం పాల్గొన్నారు.

# ఇల్లపల్లిగ్రామంలో ఆరోగ్య శిబిరం-ప్రజలకు వైద్యసేవలు

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి సెప్టెంబర్ 26 :తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం ఇల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రైతు సేవా కేంద్రంవద్ద స్వస్తినారి స్వశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు వైద్యశిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి వారికి అవసరమైన వైద్యసేవలు అందించడమే కాకుండా అవగాహన కల్పించడం లక్ష్యంగా చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ తణుకు శ్రీధర్, బిక్కవోలు ప్రజా వైద్యశాల వైద్యాధికారిని డాక్టర్ డాక్టర్ దుర్గ దేవి మరియు డాక్టర్ రుమాన్,డీపీఎంఓ నాగమల్లేశ్వరరావు హాజరై స్త్రీ ఆరోగ్యం తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోవలసిన జాగ్రత్తలు వారి కుటుంబంలో బాలికల సంరక్షణ ఆరోగ్య సూచనలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు శిబిరానికి హాజరైన ప్రజలకు రక్తపోటు, మధుమేహం,పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు.అలాగే గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకు పోషకాహారంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. అనారోగ్య సమస్యలు ఉన్నవారికి వెంటనే చికిత్సలు అందించారు. గ్రామంలో డెంగీ, వైరల్ ఫీవర్, టీ బీ వంటి వ్యాధుల



నివారణకు ప్రత్యేక సూచనలు చేశారు.ప్రత్యేకంగా గ్రామంలో పరిశుభ్రత పాటించడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం, తాగునీటి వనరులు శుభ్రంగా ఉంచడం వంటి అంశాలపై అధికారుల బృందం ప్రజలకు అవగాహన కల్పించింది. అంగన్వాడీ కార్యకర్తలు ప్రదర్శించిన పోషక ఆహారం పదార్థాలు కాయగూరలు గురించి అవగాహన కల్పించారు.ఈ శిబిరంలో ఏ ఎం ఎమ్స్ , ఎ ఎల్ హెచ్ పి , ఆశ వర్కర్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు చురుకుగా పాల్గొని ప్రజలకు సేవలు అందించారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై వైద్య సేవలు పొందారు.

# వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమం, కమిటీ సమావేశం

కాకినాడ, సెప్టెంబర్ 26 (నిజం ప్రతినిధి): శుక్రవారం కాకినాడ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి సబ్ డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియెట్ అథారిటీ, డివిజన్ స్థాయి పీసీ, పీఎన్డీటీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా డిఐఒ డా.కెవి.సుబ్బ రాజు మాట్లాడుతూ గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టామన్నారు. కాకినాడ జిల్లా లో వెంకటేశ్వర స్కాన్ సెంటర్ పై జిల్లా వైద్య అధికారికి ఫిర్యాదు రావడంతో ఆకస్మిక తనిఖీ చేసి రికార్డ్స్ సరిగా లేనందున షోకాజ్ నోటీసు జారీ చేశారు. వారి వివరణ అసంతృప్తికరంగా ఉన్నందున ఆ స్కాన్ సెంటర్ ను కలెక్టర్ వారి అనుమతితో ఆర్.డి.వో గారు వి.ఆర్.ఒగారు మరియు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమక్షంలో సిజ్ చేసి వారియొక్క స్కాన్ సెంటర్ రిజిస్ట్రేషన్ ను 8 వారాలు సస్పెన్షన్ చేయడం జరిగిందని ఆయన వివరించారు. కాకినాడలో యు.ఎస్.ఉమెన్ ఫెర్టిలిటీ కేర్ సెంటర్ వారు అనుమతి లేకుండా ఎ ఆర్ టి సెంటర్ కు సంబందించి ప్రోసిజర్లు చేస్తామని డిస్ప్లే బోర్డు పెట్టినందున యాజమాన్యం వారికీ షోకాజ్ ఇచ్చి కలెక్టర్ వారి అనుమతితో 8 వారాలు పి.సి.పి.ఎన్.డి.టి రిజిస్ట్రేషన్ ను సస్పెన్షన్ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. అక్టోబరు 11న అంతర్జాతీయ బాలికలదినోత్సవం సందర్భంగా హైస్కూల్లో విద్యార్థిని, విద్యార్థులకు సేవ్ గాల్ చైల్డ్ మీద వక్తృత్వ, వ్యాసరచన, పెయిటింగ్ పోస్టర్ ప్రదర్శన జిల్లా ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారి అధ్వర్యంలో జరిగిందన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికీ జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా అంతర్జాతీయ బాలికలదినోత్సవం సందర్భంగా అక్టోబరు 11న విద్యార్థిని విద్యార్థులకు నగదు, మేమేంటో మరియు ప్రశంస పత్రాలు మొదటి బహుమతి రూ.5, రెండవ బహుమతి రూ.3 వేలు, మూడోవ బహుమతి 2 వేలు చొప్పున మొత్తం 30 వేలు నగదు ఇవ్వడం జరుగుతుందన్నారుజిల్లా లో చట్ట వ్యతిరేకం గా గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ కేంద్రాల సమచారము లేక నమోదు చేసి కానీ స్కానింగ్ కేంద్రాలు మరియు అర్హత లేని వైద్యులు వివరములు ఈ దిగువ టోల్ ఫ్రీ నెంబర్ (1800 425 3365 ) మరియు వాట్సాప్ నెంబర్ 9494113365 కు తెలియ చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమములో జీజీహెచ్ రేడియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ప్రసన, వన్ టౌన్.సి.ఐ , యం.ఎన్.దుర్గ రావు, ఎన్జీఓలు కె.సింహాద్రి, వర లక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్లు విజయ లక్ష్మి, రాంబాబు, కృష్ణ శేఖర్, గోవింద్ హెల్త్ అసిస్టెంట్ ఎల్.శృతి మోనిటరింగ్ కాన్సల్ టెంట్ మరియు ఇతర సిబ్బంది ఇతర పాల్గొన్నారు.



# రామచంద్రపురంలో లోక్ కళ్యాణ్ మేళా -2025

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(రామచంద్రపురం,) చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. సెప్టెంబర్ 26..,నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం పట్టణం ముచ్చుమల్లి స్థానిక అర్బన్ సెంటర్ నందు మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్ ఆధ్వర్యంలో లోక కళ్యాణ మేళా 2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని సుమారు 200 మంది వీధి వ్యాపారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటమి సీనియర్ నేత వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ.... ప్రస్తుతం పీఎంస్వనిధి 50 వేల వరకు పెంచడం జరిగిందని, ఆ నాటకాల వ్యాపారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రాజెక్టు డైరెక్టర్ మెప్మా డి పెంచలయ్య మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ సౌజన్యంతో లోక కళ్యాణ పథకం 2029 వరకు పొడిగించడం అయినదని, వ్యాపారులు ఆహార నాణ్యత విధిగా




పాటించాలని, లైసెన్సు కలిగి ఉండాలని సూచించారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ రామయ్య మాట్లాడుతూ... ఆహార పదార్థాల కల్తీ, ఆహార పదార్థాలకు రంగులు వేయటం చేయకూడదన్నారు. మున్సిపల్ కమిషనర్ కె.ఆర్.ఆర్.రాజు మాట్లాడుతూ... వీధి వ్యాపారుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచడానికి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వీధి వ్యాపారులు డిజిటల్ పేమెంట్ లకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

కాకినాడ, సెప్టెంబర్ 26 (నిజం ప్రతినిధి):రాష్ట్ర జనాభాలో 13 శాతం ఉన్న సీనియర్ సిటిజన్స్ కు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయ ఇన్చార్జి మేకా లక్ష్మణమూర్తి పేర్కొన్నారు. స్థానిక సానా సతీష్ బాబు



కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార దిశగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆలోచనల మేరకు ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రతి శుక్రవారం ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. కాకినాడ జిల్లా సీనియర్ సిటిజన్స్ సంఘం ఇచ్చిన వినతి పత్ర అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ,రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు లక్షణమూర్తి తెలిపారు. ఈ విషయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు దృష్టికి తీసుకువెళ్లాలని వినతి పత్రాన్ని అందజేసినట్లు అడబాల తెలిపారు. సంఘ అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణరాజు మాట్లాడుతూ అక్టోబర్ 1న జరుగనున్న ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ను ముఖ్యఅతిథిగా ఆహ్వానిస్తూ లేఖను ఇవ్వడం జరిగిందన్నారు. నిమ్మకాయల వెంకటేశ్వరరావు, గల్లా సుబ్బారావు తదితర సీనియర్ సిటిజెన్స్ పాల్గొన్నారు.

# శ్రీలంక జాఫ్నా జైల్లో 52 రోజులు నిర్బంధం నుండి విడుదల



కాకినాడ, సెప్టెంబర్ 26 (నిజం ప్రతినిధి): శ్రీలంక జాఫ్నా జైలులో 52 రోజులపాటు నిర్బంధంలో ఉన్న కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారుల విడుదల – తిరిగి కాకినాడ చేరుకోనున్ననున్నట్లు తెలిపిన టీడీపీ ఎంపీ సానా సతీష్ బాబు (రాజ్యసభ)శ్రీలంక జాఫ్నా జైలులో 52 రోజులపాటు నిర్బంధంలో కే శ్రీను వెంకటేశ్వర్ఉ, కర్రీ నూకరాజు బుర్రయ్య, చందా నాగేశ్వర్ రావు, పంతది బ్రాహ్మానందం లు నేడు విజయవంతంగా రక్షించబడి స్వదేశానికి చేరుకోనున్నారు. ఈ మత్స్యకారులు నాగపట్నం వెళ్లి ఒక పాత ట్రాలర్ పడవ కొనుగోలు చేసి తిరిగి వస్తుండగా, నావిగేషన్ లోపం కారణంగా తెలియకుండానే శ్రీలంక జలాల్లోకి ప్రవేశించారు. దీనితో శ్రీలంక నేవీ వారు 4 ఆగస్టు 2025న వారిని అదుపులోకి తీసుకొని జాఫ్నా జైలులో ఉంచింది.జాఫ్నాలోని కయిట్స్ సివిల్ కోర్టు సెప్టెంబర్ 12న వారి విడుదలకు ఆదేశాలు జారీ చేసి, పడవను కూడా తిరిగి ఇవ్వాలని ఆ కోర్టు ఆదేశించినా, అనుసంధాన లోపాలు, ప్రక్రియల ఆలస్యం కారణంగా వారి స్వదేశ ప్రవేశం సెప్టెంబర్ 25వ తేదీ వరకు వాయిదా పడింది.తదనంతరం, సానా సతీష్ బాబు ఈ అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ భవన్ కమిషనర్ డా. అర్జా శ్రీకాంత్ గారి దృష్టికి తీసుకెళ్లారు.డా. శ్రీకాంత్ స్వయంగా భారత కోస్ట్ గార్డ్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, ప్రిన్సిపల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ పంకజ్ వర్మ గారికి తక్షణ చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.తక్షణమే చర్యలు ప్రారంభించబడగా, శ్రీలంక కోస్ట్ గార్డ్ కమాండర్ శ్రీ దినేష్ జే తో ప్రత్యేక సమన్వయం జరిపి, కోర్టు నుంచి మళ్లీ స్పష్టమైన అనుమతులు పొందిన అనంతరం, మత్స్యకారులను సెప్టెంబర్ 26న మధ్యాహ్నం 2 గంటలకు విడుదల చెయ్యబోతున్నట్టుగా తెలిపారు. తదుపరి వారిని శ్రీలంక నౌకాదళం అంతర్జాతీయ సముద్ర సరిహద్దు రేఖ ( ఐ ఎం బి ఎల్) వరకు తీసుకువెళ్లి, భారత కోస్ట్ గార్డ్ అధికారులు రామేశ్వరంలోని మండపం బేస్ సమీపంలో సాయంత్రం 6 గంటలకు అధికారికంగా అప్పగించనున్నారు.దీని ద్వారా భారత మత్స్యకారుల భద్రత పట్ల భారత ప్రభుత్వ అంకితభావాన్ని, రెండు దేశాల కోస్ట్ గార్డుల సమన్వయాన్ని, మరియు దౌత్యస్థాయి సంబంధాలను రుజువు చేసింది.

# మరిడమ్మ అమ్మవారికి కాత్యాయనీ అలంకారం



కాకినాడ, సెప్టెంబర్ 26 (నిజం ప్రతినిధి): పెద్దాపురం గ్రామదేవత అయిన శ్రీ మరిడమ్మ అమ్మవారు శ్రీ కాత్యాయనీ అవతారంలో భక్తులకు ధర్శనమిచ్చారు. శతన్నవరాత్రి పూజల్లో భాగంగా నాల్గవ రోజు ఆలయంలో ఆలయ కార్యనిర్వాహణాధికారిణి, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె విజయలక్ష్మి ఆధ్వర్యంలోమరిడమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉదయం అమ్మవారికి పంచామృతాభి షేకాలు నిర్వహించి కాత్యాయనీ దేవిగా ప్రత్యేక రీతిలో అలంకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజల్లో పెద్దాపురం వాస్తవ్యులు తమ్మన సురేష్, కృష్ణవేణి దంపతులు భక్తులకు పులిహోర ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు అమ్మవారి చిత్రపటాన్ని ఆలయ అధికారిణి విజయలక్ష్మి అందించి గౌరవించారు. ఇంకా ఉత్సవాల సందర్భంగా ఆలయంలో చంద్రేడు గ్రామానికి చెందిన శ్రీ సీతారామ ఆంజనేయ బాలభక్త మహిళా భజన సమాజం చేపట్టిన ప్రత్యేక భజనా కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. కాగా అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. పూజల్లో ఆలయ పండితులు, సిబ్బంది పాల్గొని సేవలనందించారు.

## భూమిని కాపాడుకుంటే, భూమాత మనల్ని కాపాడుతుంది- డా.అడ్డాల



కాకినాడ, సెప్టెంబర్ (26 ప్రతినిధి): స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో కాకినాడ ఐడిఎ మరియు ఆదిత్య కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 26 న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం ను జరుపుకుంటారని,దీని ముఖ్య ఉద్దేశంమానవ ఆరోగ్యంపై పర్యావరణం యొక్క ప్రభావాన్ని గురించి ప్రజలకు అవగాహన కల్పించడం అని,ఈ దినోత్సవాన్ని ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ 2011 లో గుర్తించిందని, మన ఆరోగ్యం మరియు పర్యావరణ ఆరోగ్యం ఒకదానితో ఒకటి చాలా లోతుగా ముడిపడి ఉంటాయని,గాలి కాలుష్యం, నీటి కాలుష్యం, రసాయనాలకు గురికావడం మరియు వాతావరణ మార్పులు వంటి పర్యావరణ కారకాలు అనేక రకాల ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయని, పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన పరిసరాలు ఉన్నప్పుడే మనుషులు ఆరోగ్యంగా జీవించగలుగుతారని అన్నారు. ఈ సంవత్సరం థీమ్ (నేపథ్యం) పర్యావరణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు మానవ ఆరోగ్యాన్ని రక్షించడానికి కృషి చేయాలని ఈ రోజు మనకు గుర్తు చేస్తుందని, మొక్కలు నాటడం, కాలుష్యాన్ని తగ్గించడం, నీటిని సంరక్షించడం వంటి చర్యల ద్వారా మనం పర్యావరణ ఆరోగ్యానికి దోహదపడవచ్చని అన్నారు.

ఆదిత్య కళాశాల అకడెమిక్ డైరెక్టర్ డా.బి ఇ ఎల్ ఎన్ నాయుడు మాట్లాడుతూ "మన చుట్టూ ఉన్న పర్యావరణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని అప్పుడే మనం రోగాల బారిన పడకుండా ఉండగలమని,పర్యావరణ ఆరోగ్య పరిరక్షణ ద్వారా భవిష్యత్తు తరాలకు సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ తేజేశ్వరరావు కాకినాడ ఐడిఏ సభ్యులు ఆదిత్య కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వినియోగదారుల శ్రేయస్సే సూపర్ బజార్ లక్ష్యం

**- 28 లక్షలకు పైగా నికర లాభం**
**- చైర్మన్ ఆదినారాయణ వెల్లడి**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) సెప్టెంబర్ 26:-ది కాకినాడ కన్స్యూమర్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ లిమిటెడ్ (సూపర్ బజార్) వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తోందని అందులో భాగంగా ఈ ఏడాది మార్చి నాటికి 28 లక్షల 35వేల 191 రూపాయలు లాభం వచ్చిందని సూపర్ బజార్ చైర్మన్ ప్రెసింగి ఆదినారాయణ తెలిపారు. శుక్రవారం 62వ మహాజన సభ సూపర్ బజార్ సంస్థ ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ ప్రెసింగి ఆదినారాయణ మాట్లాడుతూ సూపర్ బజార్ సిబ్బంది ఎంతో కష్టించడం వల్లే లాభాలను సాధించిందన్నారు. అలాగే గత ఏడాది దీపావళి సందర్భంగా సూపర్ బజార్ ఏర్పాటు చేసిన రెండు స్టాల్స్ ద్వారా 9 లక్షల 17 వేల 240 రూపాయల బాణాసంచాను అమ్మకం చేసామన్నారు. ఈ ఏడాది కూడా సిబ్బంది 20 శాతం బోనస్ ప్రకటించి ప్రభుత్వం చెల్లించు టాక్సో రిబేటు పొందుటకు అవకాశం ఏర్పడిందన్నారు. కార్పొరేట్ సంస్థలకు దీటుగా సూపర్ బజార్లో విక్రయిస్తున్న వస్తువులకు ప్రత్యేక ఆఫర్లు, నాణ్యత కల్పించి, తగ్గింపు ధరలు ఇచ్చి ఖాతాదారుల మన్ననలను పొందుతున్నామని చైర్మన్ ప్రెసింగి చెప్పారు. సంస్థ సీఈఓ వి శివాజీ గణేష్ మాట్లాడుతూ 1413 మంది సభ్యులతో నాలుగు బ్రాంచ్లో నిత్యవసర వస్తువులు కొనుగోలు చేసి సంస్థ ఆర్థిక పరిపుష్టికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు మన్నే నాగేశ్వరరావు, యాళ్ళ పట్టా రామయ్య, బత్తిన పైడిరాజు, ముమ్మిడి పవన్ కుమార్, డివివి ప్రసాద్, బి బాలకృష్ణ, డివి ఆదినారాయణ అలాగే నూతనంగా ఏబీవీటి నమశ్శివాయ, జి సుబ్రహ్మణ్యం చౌదరి, ఎం శివరాం ప్రసాదులు ఎన్నికవగా ఎన్నికల అధికారిగా ఆర్ఎస్ సుధాకర్ రావు వ్యవహరించారు. సంస్థ అభివృద్ధికి సహకరిస్తున్న ఎస్ఆర్ఎంటి సంస్థకు, ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)లకు పాలకవర్గం కృతజ్ఞతలు తెలియజేసింది.

# 15 ఆర్థిక సంఘం నిధులతో ఇంటింటి కుళాయిలు. ప్రారంభించిన స్థానిక సర్పంచ్ సిరిబలా బుజ్జి బాబు




అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దేవరపల్లి పంచాయతీ దేవరపల్లి చెలికవీధి కాలనీలో గురువారం 15 వాఆర్థిక సంఘం నిధుల నుంచి ఇంటింటి కుళాయిలను గ్రామ సర్పంచ్ సిరబల బుజ్జిబాబు ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసిన మోటర్ ద్వారా ఈ ప్రాంతంలోని సుమారు 30 కుటుంబాలకు త్రాగునీరు అందిస్తున్నాం ఇది గ్రామస్తుల తాగునీటి అవసరాలను తీర్చడంలో ఎంతో మేలు చేస్తుంది అని తెలిపారు అదే విధంగా గ్రామపంచాయతీ అభివృద్ధిపై తాను దిష్టి చరిస్తున్నట్లు పేర్కొన్నారు గ్రామాలలో రోడ్లు డ్రైనేజీలు వీధిలైట్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధేనేత ఇస్తున్నాం ప్రతి ఒక్కరి సహకారంతోనే సమగ్రం అభివృద్ధి సాధ్యమవుతుంది అని ఆయన అన్నారు గ్రామస్తులు ఈ కార్యక్రమానికి హర్షతిరేకాలతో స్పందించి గ్రామ అభివృద్ధి పట్ల సర్పంచ్ తీసుకుంటున్న చోరవను అభినందించారు అలాగే తాగునీటి సమస్యపై గతంలో ఎదుర్కొన్న ఇబ్బందులు గుర్తుచేస్తూ ఈ ప్రాజెక్టు ద్వారా ఎన్నో కుటుంబాలకు ఉపసమనంలభిస్తున్నట్లు వారు పేర్కొన్నారు ఇవేగాక గ్రామ అభివృద్ధికి సంబంధించిన మరన్ని ప్రాజెక్టులను చేపట్టాలనీ సర్పంచ్ వెల్లడించారు ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు వైస్ సర్పంచ్ గుమ్మడి రాజబాబు శెట్టి రామరాజు మచ్చల నాగమణి భారత ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎక్స్ ఎంపిటిసి మొట్టడం రాజాబాబు కూటమి నాయకులు లాకే రామరావు ఎం వి విప్రసాద్ నూకరాజు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సాక్షి విలేకరి ని పరామర్శించిన జీకే వీధి వైసీపీ మండల బృందం.




నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా సెప్టెంబర్ 26 ఈరోజు జీకే వీధి సాక్షి విలేకరి పసుపు లేటి రామ్ మోహన్ గారి అమ్మ గారు పసుపు లేటి నూకాలమ్మ మరణ వార్త తెలుసు కుని, విలేకరి స్వగృహం కి వెళ్లి పార్థివదేహానికి నివాళులు అర్పించడం జరిగింది. నూకాలమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలి అని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తున్నాము. ఈ కార్యక్రమం లో జీకే వీధి వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి, జీకే వీధి మండల వైసీపీ వైస్ ప్రెసిడెంట్ వంతల అరుణ్ కుమార్, యూత్ అధ్యక్షులు కొర్ర బాబి, మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, మండల %ూ% సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ, మండల కార్యదర్శి పాతూను లక్ష్మణ్, జీకే వీధి సూపర్ ఎంపీపీ బోయిన వెంకట్,జీకే వీధి పంచాయితీ వైస్ సర్పంచ్ కొర్ర రాంబాబు, సూపర్ సర్పంచ్ కొర్ర కృపా, జీకే వీధి పంచాయితీ పార్టీ అధ్యక్షులు కొర్ర నూకరాజు సీనియర్ నాయకులు కొర్ర పవన్, గిరి,తదితరులు పాల్గొన్నారు.

# రజక సమస్యలు పరిష్కరించాలి



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) సెప్టెంబర్ 26: –రాష్ట్రంలో రజకులు అనేక సమస్యలు ఎదుర్కొంటారని వాటిని ప్రభుత్వం పరిష్కరించాలని రాష్ట్ర రజక దారుల సంఘం తూర్పుగోదావరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం కాకినాడలోని సుందరయ్య భవన్లో వృత్తిదారుల సంఘం సమావేశం జిల్లా అధ్యక్షుడు కోనేటి రాజు అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా కోనేటి రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో రజకుల పైన రజక మహిళల పైన అనేక రకాల దారులు జరుగుతున్నాయి వాటిని అరికట్టేందుకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రజకుల ఆస్తులు, ఖాళీ స్థలాలపై కబ్జాదారుల కన్ను పడిందని వాటికి రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రజక వృత్తిదారులకు దోబీ ఘాట్లు నిర్మించి ఉచితంగా విద్యుత్ని ఇవ్వాలన్నారు. రజక వృత్తిదారులకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తానన్న ప్రభుత్వ హామీని నిలుపుకోవాలని కోనేటి రాజు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు వానపల్లి గంగాధరం, పేట అప్పారావు, పోలిపల్లి శీను, మద్ది కనకరాజు, బాబురావు, శోభన్ బాబు, నాగేష్, నాగేశ్వరరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరి కొడుకులను చంపిన తల్లి అరెస్ట్



మహబూబాబాద్ ,క్రైమ్ రిపోర్టర్, సెప్టెంబర్ ,26 (నిజ%శీ% న్యూస్) నారాయణపురం గ్రామం కేసముద్రం మండలనికి చెందిన పందుల శిరీష భర్త : ఉపేందర్, వ : 25 సం నారాయణపురం గ్రామం కేసముద్రం మండలం అను ఆమె తన భర్త తనని పట్టించుకోవడంలేదని ,ఇతరులతో అక్రమ సంబంధం కలిగి ఉన్నాదని అనుమానిస్తూ ,తన యొక్క ముగ్గురు పిల్లలను తన దగ్గరకి రాకుండా తన అత్త మామ ల వద్దనే ఉంచ్చుతున్నాడని బావించి తను ఆత్మహత్య చేస్కోవాలని నిర్ణెంచుకొని, తను చనిపోతే తన పిల్లలు ఆగం అవుతారని తన పిల్లలను చంపి ,తర్వాత తను చనిపోదామని నిర్ధారించుకొని అందులో బాగంగా ముడవ సంతానంగా జన్మించిన కొడుకు నిహాల్, 2 సం.లు, ను తేది 15.01.2025 రోజున నీటి సంపు లో పడేసి చంపినానని, తర్వాత తేది 24.09.2025 రోజున ఇంట్లో ఎవరు లేనిది చూసి తన పెద్ద కొడుకు మనీష్ కుమార్, 5 సం.లు ను నైలాన్ దారం (నాడ) మనీష్ యొక్క మెడకు చుట్టి అతనికి ఊపిరి ఆడకుండా చేసి చంపినానని, ఇట్టి కేసులో అనుమానాస్పద మృతిగా కేసముద్రం ఎసై జి.మురళీధర్ రాజ్ కేసు నమోదు చేసి, తనను విచారించగా తానూ చేసిన నేరాన్నీ ఒప్పుకోగా ఆమెను రీమండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచడం జరుగుతుంది .

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి



తొర్రూరు సెప్టెంబర్ 26(నిజం చెప్పుతాం)రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని, ప్రతీ ఒక్కరు జీవితంలో ఒక్క సారైనా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి అన్నారు.శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు.డిప్యూటీ డిఎంహెచ్వో శిబిరాన్ని ప్రారంభించారు.రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం మరొకరి జీవితంలో వెలుగు నింపుతుందన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి సమాజానికి ఆదర్శప్రాయంగా నిలువాలని కోరారు.రక్తహీనతతో బాధపడే చిన్నారులు, మహిళలకు దాతలు అందించే రక్తం ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నందన దేవి,వైద్యులు మీరాజ్, ప్రియాంక,మానస, డాక్టర్ కిరణ్ కుమార్,సిహెచ్ఓ విద్యాసాగర్,డిపిఎమ్ఓ వనాకర్ రెడ్డి,హెల్త్ సూపర్వైజర్ జిలుకర రమేష్,సిబ్బంది అరుణ ,ఝాన్సీ, రాణి,హేమలత,పద్మావతి, సుగుణ భాస్కర్,రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు నెలల జీతాలు రాక మిషన్ భగీరథ సిబ్బంది ఆందోళన

ఏటూరు నాగారం సెప్టెంబర్ 26(నిజం న్యూస్) ములుగు జిల్లా ఆధ్వర్యంలో ఈరోజు మిషన్ భగీరథ కార్మికులు గత నాలుగు నెలల నుండి జీతాలు రాక చాలా ఇబ్బందులు పడుతున్న సందర్భంగా ఈరోజు ఏటూరు నాగారం అంబేద్కర్ విగ్రహ ముందు నాలుగు మండలాల మిషన్ భగీరథ కార్మికులు నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది ధర్నాలు చేస్తే గాని జీతాలు పడకపోవడం చాలా బాధాకరమని వారు మాట్లాడారు అలాగే ప్రతి కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని ప్రతి కార్మికుడికి ప్రభుత్వ ఉన్నతాధికారి తోటి ఐడి కార్డులను వెంటనే ఇప్పించాలని ప్రతి కార్మికుడికి పిఎఫ్ ఈఎస్ఐ వెంటనే అమలు చేయాలని ఈరోజు నిరాహార దీక్ష చేపడం జరిగింది.



## అరబిందో ఫార్మాను ఆదివారం తగులబెడతా

**- ఒక్కరోజులో అధికారులు చర్యలు తీసుకోని పక్షంలో అన్నంత పని చేస్తా**
**- అసెంబ్లీలో ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదు**
**- తగులబెడతానని హెచ్చరించినా అరబిందో పట్టించుకోవడం లేదు**
**- రైతులకు అన్యాయం జరుగుతుంటే ఇక చూస్తూ ఊరుకోలేను**
**- అధికారులకు, అరబిందోకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అల్టిమేటం**
**- మీడియాకు ఫోటోలు, వీడియోల విడుదల**



జడ్చెర్ల సెప్టెంబరు 26,(నిజం చెపుతాం )జడ్చర్ల, సెప్టెంబర్ 26: అసెంబ్లీలో ఫిర్యాదు చేసినా, పలుమార్లు హెచ్చరించినా అరబిందో ఫార్మా కంపెనీ ముద్దిరెడ్డిపల్లి చెరువులోకి కలుషిత జలాలను వదలడం ఆపడం లేదని, ఈ వ్యవహారంలో తక్షణం చర్యలు తీసుకోవడానికి కాలుష్య నియంత్రణ మండలికి ఒక్క రోజు టైమ్ ఇస్తున్నానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అల్టిమేటం ఇచ్చారు. ఈ ఒక్క రోజులో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చర్యలు తీసుకోకపోతే ఆదివారం 11 గంటలకు అరబిందో ఫార్మా వద్దకు వెళ్లి ఆ కంపెనీని తగులబెడతానని హెచ్చరించారు. ప్రస్తుతం తన కుటుంబంతో కర్నాటక యాత్రలో ఉన్న అనిరుధ్ రెడ్డి ఈ మేరకు ఒక వీడియోను శుక్రవారం మీడియాకు విడుదల చేసారు. పోలేపల్లి ఫార్మా సెజ్ లోని అరబిందో ఫార్మా కంపెనీ ముద్దిరెడ్డిపల్లి చెరువులోకి కలుషిత జలాలను వదులుతున్న కారణంగా పంటలు పండడం లేదని, చెరువులో ఉన్న చేపలతు కూడా చనిపోతున్నాయని తాను గతంలోనే అసెంబ్లీలో ఫిర్యాదు చేసినా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పట్టించుకోలేదని చెప్పారు. ఈ విషయంలో అధికారులకు అరబిందో ఫార్మాకు మధ్య ఏ లాలూచీ ఉందో తనకు తెలియదన్నారు. మరోసారి కలుసిత జలాలను చెరువులోకి వదిలితే సహించేది లేదని, మరోసారి అలా చేస్తే అరబిందో ఫార్మా కంపెనీని తగుల బెడతానని గతంలోనే తాను హెచ్చరించానని గుర్తు చేసారు. అయినప్పటికీ తన హెచ్చరికలను పెడచెవిన పెట్టి అరబిందో ఫార్మా కంపెనీ మళ్లీ కలుషిత జలాలను చెరువులోకి వదులుతోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫోటోలను కూడా మీడియాకు విడుదల చేసారు. కలుషిత జలాలను చెరువులోకి వదలడం వెంటనే ఆపాలని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ విషయంలో తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. అరబిందో పై చర్యలు తీసుకోవడానికి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కు శనివారం ఒక్క రోజు గడువు ఇస్తున్నానని అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ ఒక్క రోజులో చర్యలు తీసుకోకపోతే ఆదివారం ఉదయం 11 గంటలకు తాను అరబిందో ఫార్మా వద్దకు వెళ్లి దాన్ని తగలబెడతానని హెచ్చరించారు. రైతులు నష్టపోతున్నా చూస్తూ ఊరుకొనే ఓపిక తనకు లేదన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు అరబిందో పై చర్యలు తీసుకుంటారో, లేక దాన్ని తగలబెట్టకతప్పని పరిస్థితి తీసుకొస్తారో వాళ్ల ఇష్టమని పేర్కొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు

గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 26 నిజం చెబుతాం గూడూరు మండలం దామెరవంచ గ్రామపంచాయతీలో ఇటీవలే పగిడి పాల లక్ష్మీనారాయణ గారు అనారోగ్యంతో మృతి చెందారు. దామరవంచ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వారి స్వగ్రాహానికి వెళ్లి వారి కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు. దామరవంచ కాంగ్రెస్ అధ్యక్షుడు గడిల రమేష్ మాట్లాడుతూ వారి కుటుంబానికి ఎల్లప్పుడూ మా సహాయ సహకారాలు ఉంటాయని అధైర్య పడద్దని మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడిల రమేష్ మండల యూత్ ఉపాధ్యక్షుడు సనుప



సుదర్శన్ దారం జానీ మండల్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ యాకుబ్ పాషా ఉకే కృష్ణ బంగారు సుధాకర్ జక్క స్వామి దారం రాంప్రసాద్ రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చాకలి ఐలమ్మ బహుజనుల ఆత్మగౌరవ ప్రతీక.

**-ఐలమ్మ స్ఫూర్తిగాకాంగ్రెస్ పార్టీ ఆరు హామిలపై ప్రశ్నించాలి.**
**-మాజీ ఎమ్మెల్యే హరిప్రియ.**

బయ్యారం:సెప్టెంబర్.26.నిజం చెపుతాం)నాటి తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, చిట్యాల (చాకలి) ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి ఆమె ప్రతీక అని,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలపై ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని పోరాటం చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా గంధంపల్లి గ్రామపంచాయతీలో ఐలమ్మ విగ్రహనికి పూలమాల వేసి నివాళు లర్పించారు.నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని స్మరించుకున్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ



అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితో తెలంగాణ ప్రజల హక్కుల సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ కృషి సాగిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్,బానోత్ మురళి కృష్ణ,గంగుల సత్యనారాయణ,ఏనుగుల ఐలయ్య,ఇర్ప మమత,బానోత్ లక్ష్మణ్,సింగారం శ్రీను,జర్పుల శ్రీను,వంకుడోత్ జగన్,దాసరి రాము,ఇస్లావత్ వీరన్న,దేవోజీ తదితరులు పాల్గొన్నారు.

## పందిపంపుల ఫీడర్ ను ప్రారంభించిన విద్యుత్ శాఖ ఎస్ఇ విజయేందర్ రెడ్డి.

బయ్యారం:సెప్టెంబర్.26.(నిజం చెపుతాం)33/11 కెవి కంబాలపల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కెవి అల్లిగూడెం ఫీడర్ ఓవర్ లోడ్ కారణంగా ఇబ్బందులు పడుతున్న వేళ విద్యుత్ శాఖ నూతన 11 కెవి ఫీడర్ ను పందిపంపుల గ్రామంలో 25 లక్షల వ్యయంతో ఫీడర్ ను ఏర్పాటు చేశారు.ఈ ఫీడర్ ను శుక్రవారం మహబూబాబాద్ జిల్లా ఎస్ఇ విజయేందర్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ఫీడర్ వల్ల 11 కెవి అల్లిగూడెం ఫీడర్ లోడు తగ్గడంతో పాటు ఓల్టేజ్ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.గతంలో 11 కెవి అల్లిగూడెం ఫీడర్ మీద అల్లిగూడెం,రెడ్యా తండా ,జగత్రావుపేట,బీరోనిమడవ,కస్తూరి నగరం ,పంది పంపుల, బోటి తండా ,భీమ్లా తండా గ్రామాలు ఉండేవి. ప్రస్తుతం ఫీడర్ నీ విభజించడం వలన 11 కెవి అల్లిగూడెం ఫీడర్ మీద అల్లిగూడెం,రెడ్యా తండా ,జగత్రావుపేట,కస్తూరి నగర్ గ్రామాలు ఉన్నాయని



అన్నారు.నూతన 11 కెవి పంది పంపుల ఫీడర్ తో భీమ్లా తండా తండా,పంది పంపుల,బోటి తండా, బీరోనీ మడవ గ్రామాలు ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఇ విజయ్, ఏడిఈ రమేష్,లోకనాథ్ రెడ్డి,ఏఇ సుమన్, ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 పరీక్షలో 605 ర్యాంక్ సాధించి ఎంపిడిఓగా ఎన్నికైన నూతనపాటి కళ్యాణ్.



బయ్యారం:సెప్టెంబర్.26.(నిజం చెపుతాం)జీవితంలో కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని రుజువు చేసిన ఓ పల్లెటూరి యువకుడు నూతనపాటి కళ్యాణ్ కష్టపడి చదివి టిజీపిఎస్సి నిర్వహించిన గ్రూప్–1,2,3,4 పరీక్షల్లో ఏకంగా నాలుగు ఉద్యోగాలలో అర్హత సాధించి శభాష్ అనిపించి పలువురికి ఆదర్శంగా నిలిచాడు.వివరాల్లోనికి వెళితే..మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం,గంథంపల్లి గ్రామానికి చెందిన నూతనపాటి శ్రీనివాసరావు సునీత దంపతుల కుమారుడు నూతనపాటి కళ్యాణ్,ఇటీవల టిజీపిఎస్సి నిర్వహించిన గ్రూప్–%×% పరీక్షలో 605 ర్యాంక్ సాధించి ఎంపిడిఓ గా అర్హతసాధించాడు.అంతేకాకుండ గ్రూప్ –2 పరీక్షలో 194వ ర్యాంక్ తో (ఏఎస్ఓ ) అసిస్టెంట్ స్టాటికల్చర్ ఆఫీసర్ గా,(గ్రూప్– 3 పరీక్షలో 384వ ర్యాంక్ సాధించి రెవిన్యూ జూనియర్ అసిస్టెంటుగా అర్హత సాధించి,తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చరిత్రలోనే అన్ని ఫార్మట్లలో ఒకేసారి అర్హత సాధించి రికార్డు సృష్టించాడు.దీనితో కళ్యాణ్ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.కళ్యాణ్ సాధించిన విజయాల పట్ల గ్రామస్తులు,స్నేహితులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకము నకు గడువు పొడగింపు

**- యస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ**



మహబూబాబాద్, సెప్టెంబర్.26, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్) 2024–25 వ, విద్యా సంవత్సరమునకు గాను తెలంగాణ ప్రభుత్వం విదేశీ విద్యాలయములల్లో ఉన్నత విద్యను అభ్య సించేందుకు షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడుచున్న ' అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకము" ద్వారా షెడ్యుల్డ్ కులములకు చెందిన విద్యార్థులకు రూపాయలు 20 లక్షలు స్కాలర్ షిప్ అందించుటకు నిర్ణయించడమైనదని, యు. యస్.ఎ. యు కె, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా న్యూజిలాండ్ విశ్వ విద్యాలయములల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదలగు ప్రొఫెషనల్ కోర్సులల్లో చదువాలనుకుంటున్న యస్సీ విద్యార్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె. శ్రీనివాసరావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు దరఖాస్తుల స్వీకరణకు తేది: 19–11–2025 వ వరకు గడువు పొడగించడం జరిగిందని అన్నారు. ఈ గడువు లోగా ధరఖాస్తు చేసుకోవాలని, మరియు ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల రూపాయలు మంజూరు చేయటం జరుగుతుందని ఆసక్తి గల యస్సీ విద్యార్థులు ఇట్టి సదవకాశమును వినియోగించుకోగలరని తెలిపారు.అభ్యర్థులు:– తెలంగాణకు చెందిన యస్సీ కులమునకు చెందినవారై ఉండాలని, సం. ఆదాయము 5.00 లక్షలకు మించే కుండ ఉండాలని. పి.జి చదవడానికి పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో మొదటి మార్కులు వచ్చి ఉండాలని టోఫెల్/ఐఇఎల్టిఎస్/జిఆర్ఇ/జిమ్యాట్ నందు అర్హత కలిగి ఉండాలని పాస్ పోర్ట్ నందు విసా అర్హత కలిగి ఉండాలని విదేశీ విశ్వ విద్యాలయము నందు అడ్మిషన్ పొంది ఉండాలని ఒక కుటుంబం నుండి ఒక్కరు మాత్రమే ఈ పథకము నకు అర్హులని అన్నారు.కావున జిల్లాలోని అర్హులైన యస్సీ విద్యార్థులు ఈ పాస్ వెబ్ సైట్లో లో నిర్దిష్ట మైన ఫార్మాట్లో అవసరమైన డాక్యుమెంట్లతో విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని ఈ పథకం నకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ పాసు వెబ్ సైట్లో లో అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు.

## దుర్గా మాత దీవెనలు సింగరేణి పై ఉండాలి




రామగుండం సెప్టెంబర్ 26,(నిజం న్యూస్) కార్మికులందరికీ ముందస్తు గా దసరా పండుగ శుభాకాంక్షలు.ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్యశ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా.. శుక్రవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఓసిపి 5 లో జరిగిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అమ్మ వారిని దర్శనం చేసుకున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,ఈ సందర్భంగా అమ్మ వారి దీవెనలు సింగరేణి పై మరియు కార్మిక వర్గం వారి కుటుంబ సభ్యులకు ఉండాలని ఆయన కోరుకోవడం జరిగింది.అదే విధంగా ముందస్తుగా కార్మికుల కు వారి కుటుంబ సభ్యులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఇంకా ఈ కార్యక్రమంలో.. ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్,సహాయ కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు గండి ప్రసాద్,బోగ సతీష్ బాబు,ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్,సోషల్ మీడియా ఇంచార్జ్ చంద తిరుపతి,రాజిరెడ్డి,భక్తి శ్రీనివాస్ తో పాటు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడంలో పోస్ట్ ఆఫీస్ సేవలు ఉపయోగించుకోవాలి..




రామగుండం సెప్టెంబర్ 26, (నిజం న్యూస్) అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ(స్థానిక సంస్థలు)ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడంలో పోస్ట్ ఆఫీస్ సేవలను ఉపయోగించుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఎ సి)జె.అరుణ శ్రీ అన్నారు.లోక కళ్యాణ్ మేళా లో భాగంగా.. శుక్రవారం మెప్మా ఆద్వర్యంలో వీధి వ్యాపారులకు డిజిటల్ లావా దేవీల నిమిత్తం పోస్ట్ ఆఫీస్ క్యూ ఆర్ కోడ్ స్కానర్ లను ప్రదానం చేశారు.ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో..ఆమె మాట్లాడుతూ,పోస్ట్ ఆఫీస్ ఖాతా లావా దేవీలతో క్యాష్ బ్యాక్ ప్రయోజనాలను కూడా వీధి వ్యాపారులు పొందవచ్చని అన్నారు.పి ఎం విశ్వ కర్మ,పి ఎం స్వనిధి,పి ఎం జె బి వై తదితర ప్రభుత్వ పథకాల ద్వారా,లబ్ది పొందడానికి పోస్ట్ ఆఫీస్ ఖాతా ఉపయోగపడుతుందని అన్నారు.పోస్టల్ మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ...పోస్ట్ ఆఫీస్ ఖాతా తో దేశం లోని,ఏ పోస్ట్ ఆఫీస్ కు వెళ్లయినా వేలిముద్ర ఆదారంగా డబ్బులు డ్రా చేసుకోవచ్చని అన్నారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఓ టి పి లు ఇతరులకు షేర్ చేయవద్దని,ఎ పి కె లింక్ ఫైల్స్ తెరవ కూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,మెప్మా టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ మౌనిక,సి ఓ లు శ్వేత,ఊర్మిళ, శమంత,ప్రియ దర్శిని, పోస్టల్ అధికారి భావన,పలువురు వీధి వ్యాపారులు పాల్గొన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా.. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో శుక్రవారం సంజయ్ గాంధీ నగర్ వాటర్ ట్యాంక్ వద్ద పరిశుభ్రం చేశారు.ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి మాట్లాడుతూ...స్వచ్ఛ భారత్ విజన్ తో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే సంస్కృతి,క్రమ శిక్షణ అలవర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో..ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్,వార్డు అధికారి సాయి,ఎకో వారియర్స్ ప్రతినిధులు శివ కృష్ణ,కరుణాకర్, మహేందర్ మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కనీస మద్దతు ధర పై పత్తి కొనుగోలు సిద్దంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

రామగుండం సెప్టెంబర్ 26, (నిజం న్యూస్)ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో వచ్చే పత్తి పంటను కనీసం మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో..కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో పత్తి కొనుగోలు యాక్షన్ ప్లాన్ ను అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,2025-26 ఖరీఫ్ సీజన్లో పెద్దపల్లి జిల్లాలో 48 వేల 215 ఎకరాలలో పత్తి పంట సాగు జరిగిందని,5 లక్షల 78 వేల 580 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అంచనా ఉందని,అక్టోబర్ 15 తర్వాత పత్తి దిగుబడి ప్రారంభమవుతుందని, నవంబర్ డిసెంబర్ నెలలో అధికంగా పంట వస్తుందని అన్నారుమార్కెట్ లో నాణ్యమైన పత్తి పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువగా రేట్ పలికితే వెంటనే సిసిఐ కేంద్రాల ద్వారా,మద్దతు ధర కల్పించాల్సి ఉ ంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లాలో సీసీఐ ద్వారా పత్తి పంట కొనుగోలు చేసేందుకు 5 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పత్తి 8 శాతం తేమ ఉన్నట్టయితే కనీస మద్దతు ధర రూ.8110 ఉన్నదని.పత్తి రైతులు తమ పత్తిని తక్కువ ధరకు దళారులకు కానీ,మధ్యవర్తులకు కానీ,ఇతరులకు కానీ అమ్ముకోకుండా పత్తి ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువగా ఉన్నప్పుడు సీసీఐ వారిచే పెద్దపెల్లి మార్కెట్ యార్డ్,రెండు జిన్నింగ్ మిల్లులు, సుల్తానాబాద్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఒక్క జిన్నింగ్ మిల్లు,కమాన్ పూర్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఒక్క జిన్నింగ్ మిల్లు మొత్తం 5 పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పత్తి రైతులు తమ పత్తిని తీసుకొని వచ్చేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పరిగణలోకి తీసుకోవాలని, నాణ్యమైన పత్తి పంటను వెంటనే కనీస మద్దతు ధర పై,



కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.పత్తి పంట కొనుగోలు నిమిత్తం జిన్నింగ్ మిల్లులో నీరు, టాయిలెట్‌హా అవసరమైన పరికరాలు మొదలగు సౌకర్యాలు సమకూర్చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలకు పత్తి పంట తీసుకొని వచ్చే రైతులు తమ బ్యాంకు ఖాతాలు ఆధార్ కార్డుతో లింక్ చేయాలని,దీనిపై రైతులలో అవసరమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమ యంత్రాలు,వెయింగ్ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో ఉ ంచాలని అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని అన్నారు.పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద అగ్ని ప్రమాద నివారణ చర్యలు పటిష్టంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.అలాగే కప్పాస్ కిసాన్ యాప్ ద్వారా..రిజిస్టర్ చేసుకోవాలని,అలాగే పత్తి అమ్ముకొని కి స్లాట్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో..జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్,జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు,జిల్లా తూనికల కొలతల అధికారి,మార్కెట్ కార్యదర్శులు,సీసీఐ అధికారులు,జిన్నింగ్ మిల్లు ఓనర్లు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ 130వ జయంతి

జడ్చర్ల సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం) మున్సిపల్ ఛైర్పర్సన్ కొనేటి పుష్పలత మరియు కమీషనర్ లక్ష్మారెడ్డి ఐలమ్మ ఫోటోకు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ మాట్లాడతూ నిజం పాలనలో భూస్వాములు, బడుగు బలహీన వర్గాలను వెట్టి చాకిరి చేయించుకున్నారని, అలాంటి సమయం లో చాకలి ఐలమ్మ భూమి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత అని కొని యాడారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు, కుమ్మరి రాజు, చైతన్య చౌహన్, బుక్క మహేష్, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# చెరువులు తెగిపోయాయని అసత్య ప్రచారాలు జరుగుతున్నవి, అలాంటివి ప్రజలు నమ్మకూడదు

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 26: ప్రస్తుతం జిల్లా పరిధిలోని చెరువులు అన్ని పటిష్టమైన స్థితిలో భద్రంగా ఉ న్నాయని, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని స్పష్టం చేశారు. సంబంధిత ప్రాంతాల్లో ఇరిగేషన్ డీఈఈలు, ఏఈఈలు, లష్కర్లు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికారుల నుంచి అందే సమాచారం తప్ప వేరే వదంతులను నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే సామాజిక మాధ్యమాలు లేదా ఇతర




మార్గాల్లో అసత్య ప్రచారాలు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ములుగు గన్పూర్ భీం గన్పూర్ చెరువు తెగినట్లు కొందరు సామాజిక మాధ్యమాల్లో గురువారం ఉ దయం నుండి అసత్య ప్రచారం చేస్తున్నారని అలాంటి వదంతులు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో నమ్మొద్దని స్పష్టం చేశారు.

# మున్సిపల్ కార్మికులకు 01 తేదీన వేతనాలు చెల్లించండి..ఇందిరమ్మ అధ్యక్షురాలు.

జడ్చర్ల సెప్టెంబర్ 26, (నిజం చెపుతాం)శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డికి మరియు చైర్పర్సన్ కోనేటి పుష్పలత నర్సింలుకి సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేసినారు.ఈ సందర్భంగా అధ్యక్ష,కార్యదర్శులు, ఇందిరమ్మ, ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ కార్మికులకు దసరా పండుగ సందర్భంగా 01 తేదీన వేతనాలు ఇవ్వాలని కోరారు.మరియు ప్రభుత్వ జారీచేసిన సర్కులర్ ప్రకారము పండుగ సెలవులు, వారంతా సెలవులు, ఇవ్వాలని, మహిళలకు రోడ్లు ఊడ్చుటకు చీపుర్లు,పనిముట్లు ఇవ్వాలని, మహిళలకు చీరలు, పురుషులకు డ్రెస్సులు, 03జతలు రావాలి అని, 2025 జనవరిలో ఇచ్చిన చీరలు డ్రెస్సులకు కుట్టుకూలీకూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు, దాదాపు 15నెలల సబ్బులు,నూనెలు, ఇవ్వలేదని గ్లౌజులు మాస్కులు సర్కులర్ ప్రకారం ఇవ్వాలని, కోరినారుఅలాగే2012 నుండి 14 వరకు కార్మికుల వేతనాల్లో కటింగ్ చేసి 16లక్షలు రూపాయలు మున్సిపాలిటీ షేర్ 16 లక్షల రూపాయలు కలిపి 32 లక్షలకు గాను. గత రెండు మూడు సంవత్సరాల క్రితమే 40 లక్షలు



చెల్లించిన కూడా ఈపీఎఫ్ రూపాయిలు నేటికీ కార్మికుల వ్యక్తిగత అకౌంట్లు జమ చెయ్యలేదని, చనిపోయిన కార్మికుల కుటుంబాలు 46 మందికి ఈపీఎఫ్ నుండి రావాల్సిన ఎటువంటి బెనిఫిట్ రాలేదని న్యాయం జరగలేదనిఅన్నారు.ఇట్టి విషయాలపై స్పందిస్తూ కమిషనర్ చైర్పర్సన్ లు కార్మికులకు కార్మిక నాయకులకు త్వరలో మీ యొక్క సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపినారు ఈ కార్యక్రమంలో. కోశాధికారివిద్యాసాగర్,ఉపాధ్యక్షులు, అంజమ్మ,, స్వరూప శివమ్మ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై పిఓలు, ఏపీవోలు సమగ్ర అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 26: భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో శుక్రవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై పిఓలు, ఏపీవోలుకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సర్వం సన్నదంగా స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ చాలా ముఖ్యమైనదని ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా న నిర్వహించేందుకు ఎన్నికల ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఆర్ ఓ, ఏఆర్వోలు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మరో విడత రెండో విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించడంతో పాటు నిర్వహించిన శిక్షణపై ఎన్నికల సంగం సూచనలు మేరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బ్యాలెట్ పేపర్ పద్దతిలో ఎన్నికలు ఉంటాయని పోలింగ్ కేంద్రంలో చేయాల్సిన




ఏర్పాట్లు, పోలింగ్ నిర్వహణ తదితర అంశాలను మాస్టర్ ట్రైనర్లు సమగ్రంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తారని, ఏదేని సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఆర్ఓ శ్రీనివాస్, సిపిఓ బాబురావు, భూపాలపల్లి ఎంపీడీవో నాగరాజు, ఆర్వోలు, ఏఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

జయశంకర్ భూపాలపల్లి/శాయంపేట(నిజం చెపుతాం) సెప్టెంబర్ 26: చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం వీరనారి, శ్రామిక పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల హక్కుల కోసం భూస్వాముల అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడి, బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి మార్గం చూపారన్నారు.



ఆమె ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం రజక సంఘం నేతలు ఎమ్మెల్యేకు మిఠాయి తినిపించి వేడుకలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం..

రామగుండం సెప్టెంబర్ 26, (నిజం న్యూస్) జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షవీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా,భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి,ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు.సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి,వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి,వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ



పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి,తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని,మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో..జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి,రజక సంఘ నాయకులు,జిల్లా అధికారులు,కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే బ్లాక్ బెల్ట్- 5డాన్ సాధించిన రాజ్ కుమార్.

తొర్రూరు సెప్టెంబర్ 26(నిజం చెప్పుతాం) నిన్నటి రోజున పాలకుర్తి మండల కేంద్రము లోని బషారత్ గార్డెన్స్ లో గురు షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కరాటే శిక్షణా శిబిరం నిర్వహించారు.ఈశిక్షణా శిబిరం లో తొర్రూరు పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ రాయపురం రాజ కుమార్ పాల్గొని అత్యుత్తమ ప్రతిభను చాటడంతో పాటు కరాటే బ్లాక్ బెల్ట్ -5డాన్ సాధించడం జరిగింది.ఈకార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు సుమన్ ముఖ్య



అతిథిగా హాజరై ప్రతిభావంతులైన వారికి సర్టిఫికేట్లు అందజేశారు.ఈసందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ తనకు సినీ నటుడు, సీనియర్ కరాటే మాస్టర్ సుమన్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ -5 డాన్ అందుకోవడం చాలా సంతోషంగా ఉందని,అదృష్టంగా భావిస్తున్నాను అని, తొర్రూరు పట్టణంలో చాలా మంది కి కరాటే లో శిక్షణ అందిస్తానని తెలిపారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకులు

మహబూబాబాద్, క్రైమ్, రిపోర్టర్, సెప్టెంబర్, 26 (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..చిట్యాల చాకలి ఐలమ్మ జయంతి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని, బానిసత్వాన్ని బద్దలు కొట్టి సమాజానికి చైతన్యాన్ని అందించిన వీరనారి అని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ పి ఎస్.కొనియాడారు ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ విజయప్రతాప్, ఎస్.బి,




డి.సి.ఆర్. బి సీఐ సత్యనారాయణ, ఎస్.ఐ వెంకన్న జితేందర్, ఆర్.ఎస్.ఐ శేఖర్,డిపివో అధికారులు సిబ్బంది, కార్యాలయ సిబ్బంది ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గండ్ర...

జయశంకర్ భూపాలపల్లి(నిజం చెపుతాం)సెప్టెంబర్ 26: భూపాలపల్లి జిల్లా కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతినీ పురస్కరించుకొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో వీరోచ్చితంగా పోరాటం చేసి, నాటి భూస్వాముల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించుకోవడం చాలా ఆనందకరం, ఆమె యొక్క వీరోచ్చిత పోరాటం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పట్టణ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# మారుమూలగిరిజన ప్రాంతంలో బతుకమ్మ ఆట పాటలు.

గార్ల, సెప్టెంబర్ 26, నిజం న్యూస్: - గార్ల మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతమైన, శేరిపురం గ్రామ పంచాయతీ లోని అంగన్వాడీ టీచర్స్ ఆధ్వర్యంలో అందరూ కలిసి దుబ్బతండా అంగన్వాడీ కేంద్రంలో బతుకమ్మ వేడుకలు శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా గోపాలపురం సెక్టార్ సూపర్ వైజర్ సంపూర్ణ పాల్గొని ఆట పాటలతో ప్రజలను ఆకర్షించారు. అలరించారు. అంగన్వాడీ కేంద్రంలోని లబ్దిదారుల తో పాటు కిషోర బాలికలు మరియు స్థానిక గ్రామస్తులతో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్ నాగమణి, స్వరూప, సీత మరియు మీనాబాయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఖని: ఆర్టీసీ డిపోలో ఘనంగా బతుకమ్మ వేడుకలు..

రామగుండం సెప్టెంబర్ 26, (నిజం న్యూస్) ఆర్టీసీ మహిళా ఉద్యోగుల ఆధ్వర్యంలో..గోదావరిఖని ఆర్టీసీ డిపో మహిళా కండక్టర్ల అధ్వర్యంలో..శుక్రవారం రోజున,బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.డిపో ఆవరణలో..బతుకమ్మ ను ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో..మహిళ కండక్టర్లు,మహిళా ఉద్యోగులు,ఎం.ఎఫ్ సంధ్యారాణి,టిఐటూ అమృత,పద్మావతి గౌడ్, కోటరాణి,డిపో అసిస్టెంట్ మేనేజర్ గీత కృష్ణ,కార్మికులు,మెకానిక్ లు,పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డిపో అసిస్టెంట్ మేనేజర్ గీతాకృష్ణ మాట్లాడుతూ..ఈ వేడుకలు గోదావరిఖని డిపోలో ప్రతి ఏటా, ఘనంగా ఆర్టిసి మహిళ ఉద్యోగుల ఆధ్వర్యంలో.. నిర్వహిస్తున్నారు అని అన్నారు.ఉద్యోగినులు తమ బాధ్యతలు నిర్వహిస్తూ..మన పండుగలు, సంప్రదాయాలను, ప్రతిబింబించే విధంగా.. ఆటపాటలతో బతుకమ్మను డిపో ఆవరణలో ఘనంగా




నిర్వహించారు అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు బతుకమ్మ పండుగ ఎంతో.. ప్రాముఖ్యమైందని,ఈ పండుగను మహిళలు ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారని వారందరికీ,ఆ అమ్మవారి ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని అన్నారు.ఆ తరువాత మహిళలందరూ.. కలసి,పసుపు కుంకుమలతో అమ్మవారికి పూజలు చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.

# ఘనంగా ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు

**- ఐలమ్మ విగ్రహా భూమి పూజ**



ఏటూరు నాగారం సెప్టెంబర్ 26 (నిజం న్యూస్)ఏటూరు నాగారం మండల కేంద్రంలో శుక్రవారం రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆరెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ తెలంగాణ వీర వనిత, ధైర్య శాలి చాకలి(చిట్యాల) ఐలమ్మఅనాడు నిరంకుశ నిజాం రజాకార్లను, దేశ్ ముఖులను ఎదుర్కొన్నది.నిజాం పాలన, విస్నూరు దేశ్ ముఖ్ కి వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు ఐలమ్మఐలమ్మ సాగు చేసిన పొలాన్ని తన పేరున రాయించుకొని ఆ పొలం తనదేనని,ఆ పంట కూడా తనదేనని తన మనుషులను పంపించాడు. దేశ్ ముఖ్ గుండాలతో పోరాటం చేసి తన పొలాన్ని తను కాపాడుకుంది తాను చేసిన ఆనాటి ఉద్యమమే, తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది అయింది.ఆ తర్వాత మలి దశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి అయ్యిందిచాకలి ఐలమ్మ ధైర్యం,తెగువ చూపుతూ ఆనాటి దేశ్



ముఖులు,రజాకార్ల గుండెల్లో భయం పుట్టించింది.ఒకవైపు సాయుధ పోరాటం చేస్తూనే మరోవైపు అమ్మ లాగా ఉద్యమకారులకు అన్నం పెట్టి ఆదరించిన మహనీయురాలు,ఐలమ్మ స్ఫూర్తి తోనే మాజీ సీఎం కెసిఆర్ తెలంగాణ సాధించారుపరిపాలనలో ఉద్యమ స్ఫూర్తిని పాటిస్తున్నారు.అందుకే తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా మారిందిఐలమ్మ జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించే విధంగా చర్య చూపిన మాజీ సీఎం కెసిఆర్ కి ధన్యవాదాలు తెలిపారు.భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. అందరం ఏకమై చాకలి ఐలమ్మ ఆశయాలను సాదిద్దామని అనంతరము చాకలి ఐలమ్మ విగ్రహానికి భూమి పూజ చేశారు.అనంతరం రజక సంఘం సభ్యులు, మహిళలు మిఠాయిలు తింటూ వేడుకలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం రజక సంఘం అధ్యక్షులు పర్వతాల ఎల్లయ్య, ఉపాధ్యక్షులు కుదురుపాక రాజేష్,రజక సంఘం సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి జువెలరీ షాప్ ను ప్రారంభించిన మాజీమంత్రి

జడ్చర్ల సెప్టెంబర్ 26, (నిజం చెపుతాం) పట్టణంలో మహాలక్ష్మి జ్యువెలరీ షాప్ ను ప్రారంభించిన మాజీ మంత్రి వర్యులు డా.సి.లక్ష్మారెడ్డి ....నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో షాప్ యజమానులు చిత్తనూరి ఈశ్వర్ రామకృష్ణ జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య ఏఎంసి మాజీ చైర్మన్ పిట్టల మురళి కౌసర్ ఉమాశంకర్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు మరికంటి సురేందర్ తదితరులు పాల్గొన్నారు



# ఆవంచ గ్రామంలో మాజీ మంత్రివర్యులు డా.సి.లక్ష్మారెడ్డి సతీమణి కీ.శే.శ్వేత జయంతి కార్యక్రమం

జడ్చర్ల సెప్టెంబర్ 26, (నిజం చెపుతాం) కీ.శే.చర్లకొల శ్వేత జయంతి సందర్భంగా స్వగ్రామం తిమ్మాజీపేట మండలం ఆవంచ గ్రామంలో వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రివర్యులు డా.సి.లక్ష్మారెడ్డి,కుమారుడు స్వరణ్ రెడ్డి , కుమార్తె స్ఫూర్తి గారు,మనవరాళ్లు... అనంతరం వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై పిఓలు, ఏపీవోలు సమగ్ర అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) సెప్టెంబర్ 26: భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో శుక్రవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై పిఓలు, ఏపీవోలుకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సర్వం సన్నదంగా స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ చాలా ముఖ్యమైనదని ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా న నిర్వహించేందుకు ఎన్నికల ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఆర్ ఓ, ఏఆర్వోలు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మరో విడత రెండో విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించడంతో పాటు నిర్వహించిన శిక్షణపై ఎన్నికల సంగం సూచనలు మేరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బ్యాలెట్ పేపర్ పద్దతిలో ఎన్నికలు ఉంటాయని పోలింగ్ కేంద్రంలో చేయాల్సిన ఏర్పాట్లు, పోలింగ్ నిర్వహణ తదితర అంశాలను మాస్టర్ ట్రైనర్లు సమగ్రంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తారని, ఏదేని సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఆర్ఓ శ్రీనివాస్, సిపిఓ బాబురావు, భూపాలపల్లి ఎంపీడీవో నాగరాజు, ఆర్వోలు, ఏఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి రైతు పంట సాగు వివరాలను నమోదు చేసుకోవాలి..జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్

రామగుండం సెప్టెంబర్ 26, (నిజం న్యూస్) జిల్లాలోని ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్ర విస్తీర్ణంలో సాగు చేస్తున్న పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పెద్దపెల్లి జిల్లాలోని ప్రతి రైతు వారి క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి,ప్రస్తుత వానాకాలం సీజన్ లో సాగు చేస్తున్న పంటల వివరాలను ఎటువంటి పొరపాట్లు లేకుండా తప్పక నమోదు చేసుకోవాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ పంటల సాగు వివరాలు క్లబ్ బుకింగ్ చేసుకుంటున్నారని,ప్రతి ఒక్క రైతు వ్యవసాయ విస్తరణ అధికారులకు సహకరిస్తూ,వారిని కలిసి సాగు చేస్తున్న పంట వివరాలు చెక్ చేసుకోవాలని లేకపోతే పంట అమ్మే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటారని,ఈ అంశాన్ని రైతులు గమనించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కరాటే బ్లాక్ బెల్ట్- 5డాన్ సాధించిన రాజ్ కుమార్.

తొర్రూరు సెప్టెంబర్ 26(నిజం చెప్పుతాం) నిన్నటి రోజున పాలకుర్తి మండల కేంద్రము లోని బషారత్ గార్డెన్స్ లో గురు షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కరాటే శిక్షణా శిబిరం నిర్వహించారు.ఈశిక్షణా శిబిరం లో తొర్రూరు పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ రాయపురం రాజ కుమార్ పాల్గొని అత్యుత్తమ ప్రతిభను చాటడంతో పాటు కరాటే బ్లాక్ బెల్ట్ -5డాన్ సాధించడం జరిగింది.ఈకార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు సుమన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రతిభావంతులైన వారికి సర్టిఫికేట్లు అందజేశారు.ఈసందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ తనకు సినీ నటుడు, సీనియర్ కరాటే మాస్టర్ సుమన్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ -5 డాన్ అందుకోవడం చాలా సంతోషంగా ఉ



ందని,అదృష్టంగా భావిస్తున్నాను అని, తొర్రూరు పట్టణంలో చాలా మంది కి కరాటే లో శిక్షణ అందిస్తానని తెలిపారు.

# శ్రీ దీన్ దయలు ఉపాధ్యాయులు జయంతి ఘన నివాళులు

తొర్రూరు టౌన్ సెప్టెంబర్ 26(నిజం చెప్పుతాం) తొర్రూర్ అర్బన్ మండల శాఖ ఆధ్వర్యంలో తోరూర్ స్థానిక బస్టాండ్ సెంటర్లో తొర్రూర్ అర్బన్ అధ్యక్షుడు ఫైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని ఘన నివాళు లర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ రచ్చ కుమార్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ తొర్రూర్ రూరల్ అధ్యక్షుడు గట్టు రాంబాబు ప్రధాన కార్యదర్శి నడిగడ్డ సందీప్ మంగళపల్లి యాకన్న గడ్డల శేఖర్ శ్రీనివాస చారి గట్ల భరత్ పప్పిశెట్టి సంతోష్ గంధం రాజు జలగం రవి ధరావత్ తేజస్ నాయక్ నూకల నవీన్ శీలం శ్రీనాథ్ చలపతి రాజ్



రామ్మూర్తి సిహెచ్ శ్రీనివాస్ కే శ్రీకాంత్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

జయశంకర్ భూపాలపల్లి/శాయంపేట(నిజం చెపుతాం) సెప్టెంబర్ 26:

చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం వీరనారి, శ్రామిక పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల హక్కుల కోసం భూస్వాముల అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడి, బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి మార్గం చూపారన్నారు. ఆమె ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం రజక సంఘం నేతలు ఎమ్మెల్యేకు మిఠాయి తినిపించి వేడుకలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.



# రాష్ట్రీయ స్వయంసేవక్ సాంగ్ శతాబ్ది ఉత్సవాలు

తొర్రూర్ టౌన్ సెప్టెంబర్ 26(నిజం చెపుతాం) స్వయంసేవక్ సాంఘూ శతాబ్ది సంవత్సర సందర్భంగా ఈ రోజు కిరాణా వర్తక సంఘ తొర్రూరు భవనంలో దసరా ఉత్సవాలు జరుపబడినవి ఈ సంవత్సరం ఓత్సవ సందర్భంలో మహబూబాబాద్ జిల్లా సేవా ప్రముఖ్ తమ సందేశాన్ని ఇచ్చారు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం1925 విజయదశమి రోజున స్థాపించబడినది ఈ దసరా సందర్భంగా 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్నది రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం ముఖ్య ఉద్దేశం వ్యక్తి నిర్మాణంను వ్యక్తి వ్యక్తిలో తన దేశం పట్ల దేశభక్తి క్రమశిక్షణ బాధ్యత కలిగి ఉండాలని చెప్పుతున్నది హిందూ సమాజ సంఘటనకు కట్టుబడి ఉన్నదని తెలిపారు రాష్ట్రీయ స్వయం సేవ సంఘం 6 ఉత్సవాలను జరుపుకుంటుంది అందులో ముఖ్యమైనది దసరా ఉత్సవము అనగా శక్తి ఆరాధన ఈ సమాజము శక్తివంతంగా ఉంటేనే ఈ పోటీ ప్రపంచంలో మనుగడ సాగించగలరని చెప్పారు

ఇట్టి సమావేశమునకు. శ్రీ శివ కుమార్, వెంకన్న, సురేందర్



,రఘుపతి ,మోహన్ రెడ్డి , సోమ రాజన్న,మొదలగున వారు 50 మంది పాల్గొన్నారు. వ్యక్తి నిర్మాణం లేకున్నట్లయితే ప్రతి చిన్న విషయంలో దేశంలో అలజడలు జరగ గలవు ప్రక్కన ఉన్న దేశాలలో వ్యక్తిత్వ నిర్మాణము లేకపోవడం వలన ప్రభుత్వాలు పడిపోతున్నాయని చెప్పినారు.


# ఘనంగా హఫీజ్ పేట్‌లో నరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 26 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) :- శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ హఫీజ్ పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కనకమామిడి నరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా హఫీజ్ పేట్ గ్రామం లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జగదీశ్వర్ గౌడ్, యాదగిరి గౌడ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, సంజీవరెడ్డి, స్నేహితులు బంధుమిత్రులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై పేద ప్రజల కోసం ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి స్పందించే వ్యక్తి నిరుపేదలకు చేయూతనందించే నరేందర్ గౌడ్ రాజకీయంగా ఎదగాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినోత్సవం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానికంగా ఉన్న వివేకానంద వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి జన్మదినోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో పార్టీ నేతలు స్థానిక ప్రముఖులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కనకమామిడి నరేందర్ గౌడ్ అందరి ప్రేమబీమానాలకు కృతజ్ఞతలు తెలిపారు.





# మా నమ్మకాన్ని నిజం చేసిన చిత్రమిది



పవన్‌కళ్యాణ్ నటించిన చిత్రం 'ఓజీ'. సుజీత్ దర్శకత్వంలో డీవీవీ ఎంటర్‌టైన్‌మెం ట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మించిన ఈ సినిమా సెప్టెంబర్ 24 రాత్రి నుంచి ప్రత్యేక షోలతో థియేటర్లలో అడుగుపెట్టింది. దీంతో చిత్రబృందం గురువారం ప్రెస్‌మీట్ నిర్వహించింది. కథానాయిక ప్రియాంక మోహన్ మాట్లాడుతూ.. "'ఓజీ' కోసం అం దరూ ఎంతగానో ఎదురుచూశారు.ఇప్పుడు అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఇంతకు మించి ప్రేక్షకుల నుంచి మేము ఏం కోరుకుం టాం. డీవీవీ బ్యానర్‌లో నాకిది రెండో సిని మా. వరుసగా రెండో విజయం దక్కడం సంతోషంగా ఉంది" అన్నారు. దర్శకుడు సుజీత్ మాట్లాడుతూ.. "దాదాపు మూడేళ్ల ప్రయాణం. ఓజీ కథకు ఇంతటి భారీతనం రావడానికి కారణం పవన్ కళ్యాణ్. నేను ఆయనకు వీరాభిమాని ని. జానీ సినిమా సమయం నుంచి పవన్‌ను కలిస్తే చాలు అనుకునేది.అలాంటిదిప్పుడు ఆయనతో సినిమా చేయడం, దానికి బ్లాక్‌బస్టర్ టాక్ రావడం చాలా ఆనందంగా ఉంది" అని చెప్పారు. నిర్మాత దానయ్య మాట్లాడు తూ.. "పవన్‌కళ్యాణ్‌తో సినిమా అనుకున్నప్పుడు సుజీత్ పేరు త్రివిక్రమ్ సూచించారు. పవన్ అభిమానులకు నచ్చే సినిమా అందించాలనే ఉద్దేశం తో ఎంతో శ్రద్ధతో ఈ సినిమా చేశాం. సుజీ త్, తమన్, నవీన్ నూలి, రవి చంద్రన్ పగలు, రాత్రి అనే తేడా లేకుండా సినిమా కోసం కష్టపడ్డారు.నిజానికి ఈ టైటిల్‌ను నాగవంశీ రిజిస్టర్ చేసుకున్నారు. కానీ, మా కోసం ఇచ్చేశారు. అభిమానుల స్పందన చూస్తుంటే సం తోషంగా ఉంది" అని తెలిపారు. సంగీత దర్శకుడు తమన్ మాట్లాడుతూ.. "విడుదలకు ముందు సినిమా పట్ల చాలా నమ్మకంగా ఉన్నాం.మా నమ్మకం నిజమై.. విజయం సాధించిన తర్వాత భయం, బాధ్యత పెరిగాయి. ఈ విజయంతో భవిష్యత్‌లో మరింత బాధ్యతగా పనిచేస్తాం" అన్నా రు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత నాగవంశీ, చిత్ర నిర్మాత కళ్యాణ్ దాసరి, ఎడిటర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎవరైనా లొంగిపోవాల్సిందే!

రుక్మిణీ వసంత్ వరుసగా పాన్ ఇండియా సినిమాలకు కమిట్ అవ్వడంతో నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల 'మదరాసీ'లో శివకార్తికేయన్‌తో ప్రేక్షకులను పలుకరించిన ఈ భామ ఇప్పుడు 'కాంతార: చాప్టర్ 1'తో రానుంది. ఇటీవలే ట్రైలర్‌తో ఒక్కసారిగా ఈ సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఈ ట్రైలర్‌లో యువరాణి కనకావతి పాత్రలో రుక్మిణీ ఆహార్యం ఆకర్షిస్తోంది.రిషబ్‌శెట్టి కథానాయకుడిగా స్వీయ దర్శకత్వంలో రూపొందించిన ఈ సినిమా అక్టోబర్ 2న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందంతో కలిసి వరుస ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటోంది రుక్మిణీ వసంత్. 'కనకా వతి'ని ప్రేక్షకులకు మరింత దగ్గర చేసేందుకు మరికొన్ని వివరాలను రివీల్ చేసింది. కనకావతి తన కెరీర్‌లోనే ప్రత్యేకంగా నిలస్తుందని ధీమా వ్యక్తం చేసింది. "మన జానపద కళలను ముందుకు తీసుకెళ్లే అద్భుత చిత్రం ఇది.కనకావతి రాజవంశానికి చెందిన అమ్మాయి. ఆమెలో గర్వం ఇసుమంతైనా కనిపించదు. ఎంతో సున్నితమైన పాత్ర. కనకావతి చూపించే దయ,



## మాస్‌ను మెప్పించే ఓజీ

విడుదలకు ముందే బాగా క్రేజ్‌ను సంపాదించుకున్న సినిమా 'ఓజీ'. ఈ సినిమా కోసం అభిమానులంతా ఆసక్తిగా ఎదురుచూశారు. ఒకరోజు ముందుగానే ప్రీమియర్ షోలు వేశారు. అలా ప్రీమియర్స్‌తోనే వందకోట్ల వసూళ్లను రాబట్టింది. గురువారం నుంచి అసలు షోలు ప్రారంభయ్యాయి. ఈ సినిమాను సమీక్షిస్తే.. కథ 1990ల్లో ముంబైలో జరుగుతుంది. సత్యదాదా (ప్రకాశ్‌రాజ్) ముంబైలోని ఓ షిప్ యార్డ్‌కు అధినేత. సమాజ శ్రేయస్సు కోసం ఆలోచించే వ్యక్తి. తన షిప్ యార్డ్‌లో వచ్చిన ఆగిన ఓ కంటైనర్ నిండా ప్రమాదకరమైన ఆర్డీఎక్స్ ఉన్న విషయాన్ని తెలుసు కుంటాడు సత్యదాదా. అది విద్రోహుల చేతి కి చిక్కితే దేశానికే ప్రమాదమని భావిస్తాడు. రహస్యంగా దాచేస్తాడు. తన కంటైనర్ సత్యదాదా పోర్ట్‌లో చిక్కుకుపోయిన విషయం తెలిసి ముంబయి చేరుకుంటాడు గ్యాంగ్‌స్టర్ ఓమీ (ఇమ్రాన్ హష్మీ).దాదా మనుషుల్ని వేటాడుతూ హింసిస్తుంటాడు.ఎన్నో కుటుంబాలకు జీవనాధార మవుతుందన్న సదు ద్దేశంతో తాను స్థాపించిన పోర్ట్ ఓమీ కారణంగా నాశనమయ్యేలా పరిస్థితి వచ్చిందని సత్యదాదాకు అర్థమవుతుంది. ఓమీ నుంచి రక్షించేది ఓజీ (పవన్ కల్యాణ్) ఒక్కడేనని భావిస్తాడు. కానీ, ఓజీ 15 ఏళ్ల క్రితమే ముంబయికి దూరంగా ఉంటున్నాడు. అతను ముంబయికి ఎందు కు వీడాల్సి వచ్చింది? అసలు ఓజీ నేపథ్యం ఏంటి? అన్నదే మిగతా కథ. ఇక ఎలా ఉందంటే.. ఇది పూర్తిగా దర్శకుడి సినిమానే. పవన్‌కల్యాణ్ అభిమాని అయిన సుజిత్‌కు ఆయన్ను డైరెక్ట్ చేసే అవకాశం వచ్చింది. తన అభిమాన హీరోను తెరపై తన కళ్లతో ఎలా చూడాలనుకున్నాడో అలా చూపెట్టాడు. పవన్ వన్ మేన్ షో అభిమానులను ఆకట్టుకుంటుంది. ఫస్ట్‌హాఫ్ పర్వాలేదనిపిస్తుంది. సెకండాఫ్ గాడి తప్పిం ది. సామాన్య ప్రేక్షకులను కథ గందరగోళానికి గురిచేస్తుంది. పవన్ ఎలివేషన్స్ అతిగా అనిపిస్తాయి. సింహభాగం సన్నివేశాలు హింసాత్మకంగా ఉన్నాయి. యాక్షన్ సన్నివేశాల్లో ఆయుధాలతో బంతాటాడుకునే పవన్‌కల్యాణ్.. ఓజాస్ గంభీరగా మరింత రెచ్చిపోయారు. కణ్మ ని పాత్రలో ప్రియాంక అరుళ్ మోహన్ కనిపించింది కొద్దిసేపే అయినా ఒదిగిపోయింది. ప్రకాశ్‌రాజ్‌ది రెగ్యులర్ పాత్రే. ప్రతినాయకుడిగా ఇమ్రాన్ హష్మీ ఆకట్టుకున్నారు. మిగతా నటీ నటులు తమ పరిధి మేరకు నటించారు. సాంకేతిక అంశాల విషయానికొస్తే.. ఈ సినిమాకు అసలు హీరోలు సుజిత్, తమన్. ఇది రొటీన్ కథే అయినా, తనదైన శైలిలో కొత్తగా మాలిశాడు దర్శకుడు సుజిత్. తమన్ ఆర్ఆర్ దద్దరిల్లిపోయంది. కెమెరా, ఎడిటింగ్ చాలా బాగుంది. ఒక్క మాటలో చెప్పాలంటే, కథలో గందరగోళం.. ఎలివేషన్స్‌లో గాంభీర్యం కనిపిస్తుంది. మాస్‌ను మెచ్చేవాళ్లు ఇష్టపడే

# సీఎంతోనైనా, సామాన్యుడితోనైనా సహజ ధోరణిలోనే మాట్లాడతా

ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, నందమూరి బాలకృష్ణ తన పేరు ప్రస్తావించటంపై అగ్ర నటుడు చిరంజీవి స్పందించారు. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కామినేని మాట్లాడుతూ.. 'ఇండస్ట్రీ మొత్తం సీఎం జగన్‌ను కలవడానికి వెళ్తే మొదట ఆయన అందుబాటులోకి రాలేదు. సినిమాటోగ్రఫీ మంత్రిని కలవమని చెప్పా రు. చిరంజీవి గట్టిగా అడిగితే అప్పుడు జగన్ వచ్చారు' అని చెప్పారు.అదే సభలో ఉన్న బాలకృష్ణ స్పందిస్తూ 'చిరంజీవి గట్టిగా అడిగాక జగన్ దిగి వచ్చారన్నది అబద్ధం. అవమానం జరిగింది మాత్రం నిజం' అన్నారు. ఇద్దరు ఎమ్మెల్యేల మాటలపై మెగాస్టార్ స్పందిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. జగన్మోహన్‌రెడ్డి హయాంలో జరిగిన పరిస్థితు లను వివరించారు. "చిరంజీవి గట్టిగా అడిగితే ఆయన వచ్చాడన్నది అబద్ధం. గట్టిగా ఎవడూ అడగలేదక్కడ" అంటూ బాలకృష్ణ ఒకింత వ్యంగ్యంగా చెప్పడాన్ని నేను టీవీ ఛానల్ లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూశాను. అప్పుడు కొందరు నిర్మాతలు, దర్శకులు, ఫిలిం ఛాంబర్ ప్రతినిధులు..సినిమా టికెట్ల ధరల పెంపు విషయమై ప్రభుత్వంతో మాట్లాడేందుకు చొరవ తీసుకోవాలని నన్ను కోరారు. నేను అప్పటి సినీమాటోగ్రఫీ మంత్రి పేర్ని నానితో ఫోన్‌లో మాట్లాడాను. ఆ తర్వాత ఓ రోజు ఆయన నాకు ఫోన్ చేసి 'సీఎం లంచ్‌కి రమ్మన్నారు' అని డేట్ ఇచ్చారు. అప్పుడు భోజనం చేస్తూనే సినీ పరిశ్రమ ఇబ్బందుల్ని వివరించాను. ఇండస్ట్రీకి, మీకు మధ్య గ్యాప్ ఉందని అందరూ అనుకుం టున్నారని, సమయం ఇస్తే అందరం కలిసి వస్తామని కూడా చెప్పాను. కొన్నిరోజులకు మంత్రి నాని ఫోన్ చేసి



కొవిడ్ ఉన్నందున ఐదుగురే రావాలని చెప్పారు.నేను ఓ పది మంది వస్తామని చెప్తే ఒప్పుకున్నారు. డేట్ ఫిక్స్ అయిన తర్వాత నేను బాలకృష్ణకు ఫోన్ చేస్తే అందుబాటులోకి రాలేదు. జెమిని కిరణ్ మూడుసార్లు ప్రయత్నించినా బాలకృష్ణను కలవలేకపోయారు. దాంతో మరికొంతమందిమి సీఎంను కలిశాం. పరిశ్రమకు సహకారం అందించాలని కోరాను. నేను చొరవ తీసుకోవడం వల్లే అప్పుడు ఎంతో కొంత మేలు జరిగింది. మీ 'వీరసింహారెడ్డి', 'నా వాల్తేరు వీరయ్య' సినిమాలకు టికెట్ రేట్స్ పెంచుకునే వీలు కలిగింది. నేను ముఖ్యమంత్రితోనైనా, సామాన్యుడితోనైనా నా సహజ ధోరణిలోనే మాట్లాడతాను" అని పేర్కొన్నారు.